ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-9-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 227, పేజీలు : 12 వెల : 6.50

వైజాగ్‌లో శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తా: సింధు 3లో

ప్రజాశాంతి పార్టీ రద్దుకాలేదు: కెఎ పాల్ 9లో

# పాలన వికేంద్రీకరణ తథ్యం

- అభివృద్ధి అన్నివైపులకు విస్తరించాలన్నదే లక్ష్యం
- పెత్తందారుల బినామీల ప్రయోజనం కోసమే మహా పాదయాత్ర
- విజయవాడ, విశాఖలను అభివృద్ధిచేయని టిడిపి
- అమరావతి రాజధానిగా ఉంటుంది.. విశాఖ, కర్నూలుకూడా రాజధానులవుతాయి: అసెంబ్లీలో సిఎం జగన్



**విజయవాడ, సెప్టెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమాంతరంగా చేయాలనే లక్ష్యంతోనే పరిపాలన వికేంద్రీ కరణ జరగాలంటున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. తనకు ఏ ప్రాంతంపైన ప్రత్యేకంగా కోపం లేదన్నారు. అభివృద్ధిని ఒకచోటే కేంద్రీకరింప చేయకుండా అన్ని వైపులకు విస్తరింపచేయాలన్నారు. అభివృద్ధి చేయని. చేయలేని ప్రాంతం గురించి ఉద్యమం పేరుతో డ్రామాలు, ధర్నాలు చేస్తున్నారన్నారు. కట్టని రాజధాని గురించి, కట్టలేని గ్రాఫిక్స్ గురించి ఉద్యమాలా అని ప్రశ్నించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.అయిదులక్షల కోట్లు అవుతుందని చంద్రబాబు అన్నారన్నారు. మౌలిక వసతులకు రూ.1.10 లక్షల కోట్లు అవుతుందని చెప్పారన్నారు. ఎందుకు పెత్తందారులకు ఇంతగా పెట్టుబడి పెట్టాలనుకున్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి అడ్డుపడుతున్నారో చెప్పాలన్నారు. అమరావతిలో పెట్టాలంటున్న ఖర్చులో 10శాతం పెడితే విశాఖ నగరంతో పాటు పలు ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

అసెంబ్లీలో గురువారం వర్షాకాల సమావేశాలు ఆరంభమయ్యాయి. సమావేశాల్లో పరిపాలనా వికేంద్రీకరణపై జరిగిన స్వల్పకాలిక చర్చలో సిఎం జగన్ కీలకంగా మాట్లాడుతూ 1956 నుంచి-2014 వరకు 58 ఏళ్లలో చంద్రబాబు ఏ ఉద్యమం చేయలేదన్నారు. 1000 రోజులుగా తన అనుచరణ గణంతో కృతిమ, రియల్ ఎస్టేట్ ఉద్యమం నడిపిస్తున్నారన్నారు. ఎవరి అభివృద్ధికోసం ఈ ఉద్యమాలని ప్రశ్నించారు. అమరావతి రాజధాని బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల కోసం కాదన్నరు. కేవలం పెత్తందారుల సొంత అభివృద్ధి కోసమేనన్నారు. ప్రతి ప్రాంతం బాగుండాలన్నారు. అమరావతిపై తనకేం కోపం లేదన్నారు. చంద్రబాబు హయంలో దోచుకో, పంచుకో, తీసుకో అనే డీపీటీ పథక అమలైందన్నారు. ఒకటేరాజధానిగా అమరావతి సాధ్యమయ్యేపనేనా! అన్నారు. అమరావతి ప్రాంతంలో ఎవ్వరు భూమి కొంటారంటున్నారు. ఎకరాకు రూ.10కోట్లు ఇచ్చి ఎవరు కొంటారని మీరే అడుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సెల్ఫ్ ఫైనాన్స్ రాజధానిగా అమరావతి ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. తాను అభివృద్ధి చేయని, చేయ లేని ప్రాంతంలో చంద్రబాబు ఉద్యమాలు చేయిస్తున్నాడ ≫2

# సభనుంచి టిడిపి సభ్యుల సస్పెన్షన్

## తొలిరోజే వాడి, వేడిగా సాగిన సమావేశాలు

## ప్రశ్నోత్తరాల సమయాన్ని అడ్డుకొనేందుకు యత్నించిన టిడిపి

## 10 నిముషాలు సభ వాయిదా

**విజయవాడ, సెప్టెంబరు15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. శాసనసభలో తొలిరోజే వాడి,వేడి వాతావరణం నెలకుంది. ఉదయం 9గంటల ప్రారంభమయ్యాయి. సభలో జాతీయ గీతం ఆలాపన పూర్తయిన వెంటనే ప్రశ్నోత్తరాలంశం ప్రారంబమవుతుండగానే టిడిపి సభ్యులు ఉద్యోగాలకల్పనంశంపై వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటూ స్పీకరు పోడియంను చుట్టుముట్టి, ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఆరంభించారు. వారికి సర్ది చెప్పేందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రయత్నించినప్పటికి టిడిపి ఆందోళన కొనసాగించింది. ప్రశ్నోత్తరాల తరువాత వారికి చర్చకు అవకాశం ఇస్తానన్నారు. ఈ పరిణామాల నడుమ వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి సభ్యులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనం నుంచి పెట్టుబడి వరకు, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కలిస్తోందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, నాయకులు, రాష్ట్రానికి వచ్చి రైతు భరోసా కేంద్రాల పరిశోధించి వెళ్లారు. ఈ వ్యవహారంపై శాసనసభా స్పీకరు బుగ్గన రాజేంద్రనాథ్ స్పందించారు. ప్రశ్నోత్తరాలు జరగకుంబడా టిడిపి అడ్డుకుంటుందన్నారు.

ప్రభుత్వ చీప్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రెండు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. సభా సమయం వృధా చేయడానికి ఈ నాటకం ఆడుతున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని టిడిపి నేతలు సవాల్ చేసారన్నారు, తీరా పెడితే పార్టీ నాయకుడు చంద్రబాబు పరారయ్యాడన్నారు. సభ్యులేమో ఇప్పుడె అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. శాసనసభ్యుడు సుధాకర్ బాబు మాట్లాడుతూ టిడిపి సభ్యుల వైఖరిని తప్పుపట్టారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ టిడిపి నేతలు రాజకీయ నిరుద్యోగులుగా ≫2



## రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై హత్యాయత్నం

**మాస్కో ,సెప్టెంబరు 15:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌పై మరోసారి హత్యాయత్నం జరిగిందన్న వార్తలు భగ్గుమన్నాయి. పుతిన్ ప్రయాణిస్తున్న వాహనంపై బాంబుదాడిజరిగినట్లు చెపుతున్నారు. అయితే ఈప్రమాదంనుంచి ఆయన సురక్షితంగా బయటపడినట్లు యూరోవీక్లీన్యూస్ అనే మీడియా సంస్థ ప్రకటించింది. జనరల్ జివిఆర్ టెలిగ్రామ్ ఛానల్ ఈ అంశాన్ని ప్రకటించినట్లు మీడియాసంస్థ ఉటంకించింది. పుతిన్ తన నివాసానికి తిరిగొస్తుండగా ఆయన ప్రయాణిస్తున్న కారు ముందువైపు ఎడమచక్రం భారీ శబ్దంతో పేలిందని వెల్లడించింది వాహనం నుంచి పొగలు వస్తున్నప్పటికీ భద్రతా సిబ్బంది ఆయన వాహనాన్ని అక్కడినుంచి సురక్షితంగా తరలించిందని తెలిపింది.

మరో బ్యాకప్ కాన్వాయ్‌లో ఆయనను అధ్యక్ష భవనానికి తరలించారని వివరించారు. ఈ ఘటన తర్వాత పెద్ద ఎత్తున అరెస్టులు జరిగాయని తేలింది. మరోవైపు కొన్ని నెలలక్రితం కూడా పుతిన్‌పై హత్యాయత్నం జరిగిందని ఉక్రెయిన్ తెలిపింది. ఈ విషయాన్ని రష్యా రహస్యంగా ఉంచిందని ప్రస్తావించింది. 2017లో పుతిన్ మాట్లాడుతూ తనపై ఇప్పటివకూ ఐదుసార్లు హత్యాయత్నాలు జరిగాయని అయినా తాను ఆందోళన చెందబోనని పుతిన్‌ప్రకటించారు.

## అసెంబ్లీ ఎక్కడుంటే అదే రాజధాని

### - కేంద్రమంత్రి నారాయణస్వామి

**అమరావతి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ఎక్కడఉంటుందో అదే రాజధాని అని కేంద్రమంత్రి నారాయణస్వామి వ్యాఖ్యానించారు.. ఎపి రాజధాని విషయంపై ఆయన తాజాగా మాట్లా డారు.. కేంద్రనుంచి అన్ని పనులకు అనుమతి పొందటమే కాకుండా 40 శాతం పనులు పూర్తయ్యాక కాదనటానికి వీల్లేదని అన్నారు. కాగా నూతనంగా ఏర్పాటైన పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల మధ్య అమరావతి నేడు అభివృద్ధిచెందిందని పేర్కొన్నారు. రాజకీయపార్టీలు రాష్ట్రరాజధానిని నిర్ణయించలేవనిఅన్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడిగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయి ఎనిమిది సంవత్సరాలు దాటిందని, విభజన చట్టంప్రకారం అన్నీ సవ్యంగాజరిగి ఉంటే, హైదరాబాద్‌ను కోల్పోయి, రాజధాని లేకుండా మిగిలిపోయిన ఎపి ఈపాటికే నూతన రాజధాని ఏర్పాటు చేసుకుని అభివృద్ధివైపు దూసుకెళ్లేదని అన్నారు..కానీ జగన్ అధికారంలోకి రాగానే రాజధాని అంశం తీవ్రమైన సంక్షోభంలో, వివాదాల్లో చిక్కుకుపోయిందన్నారు. నిత్యం మాటతప్పను.. మడమ తిప్పను.. అని గొప్పలు చెప్పుకునే జగన్.. నాడు నిండు సభలో అమరా వతికి మద్దతు ఇచ్చిన హామీని వమ్ముచేశారన్నారు. అధికారంలోకివచ్చాక తెరపైకి మూడు రాజధానులు ..అంటూ కొత్త వాదనను తీసుకొచ్చారన్నారు. కాగామూడు రాజధానుల అంశంపై వివాదాస్పదన చట్టాలు చేయటం, హైకోర్టులో వ్యాజ్యాలతో విలువైన కాలం గడిచిపోయిందన్నారు.. తదుపరి హైకోర్టు వాటిని కొట్టివేస్తుందన్న భయంతో చివరి నిముషంలో ఈఅంశాన్ని ఉపసంహా రించుకున్నారన్నారు.

న్యాయస్థానం వేలాది ఎకరాలు అందించిన రైతుల పక్షాన నిలిచి రాజధానిగా అమరావతినే కొనసాగించాలని స్పష్టమైన తీర్పు చెప్పి ఇప్పటికీ 6 నెలలు అయ్యిందని గుర్తుచేశారు.. కాగా కోర్టు తీర్పును ఒకవైపు గౌరవిస్తున్నట్టుగా నటిస్తూ, మరోవైపు మూడుముక్కలాటలో మార్పులేదని చెబుతూ ఎపి ప్రజలకు జగన్ ప్రభుత్వం ద్రోహం చేస్తోందని అయన వ్యాఖ్యానించారు.

డిప్యూటీ స్పీకరు కోన రఘుపతి రాజీనామా 2లో

## సభపై టిడిపికి గౌరవం ఉందా?

### ఉద్దేశపూర్వకంగా శాసనసభలో టిడిపి సభ్యుల గందరగోళంపై బుగ్గన

### సభ్యులపై స్పీకరు చర్యలు తీసుకోవాలి

### అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగింది



**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభా పట్ల తెలుగుదేశం పార్టీకి ఏ మాత్రం గౌరవ మర్యాదలు లేవని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ, శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నాత్తరాల సమయలో టిడిపి సభ్యులు వేసిన ప్రశ్నలకు బదులిస్తుంటే, వాళ్లే అడ్డుపడటం దుర్మార్గమన్నారు. తమ మీద తమకే గౌరవం లేని పరిస్థితుల్లో వారున్నారన్నారు. గురువారం ఉదయం శాసనసభా సమావేశాలు ప్రారంభమయ్యాయి, జాతీయ గీతాలాపన అయిన వెంటనే తెలుగుదేశం సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వచ్చారు. ప్రశ్నోత్తరాలను నిలిపివేసి, వాయిదా తీర్మానాలపై చర్చ జరగాలని పట్టుబట్టారు. ప్రశ్నోత్తారాల తరువాత చర్చిద్దామని స్పీకరు తమ్మినేని హామీ ఇచ్చారు. అయినప్పటి సభలో స్పీకరు పోడియం వద్ద గందరగోళం కొనసాగించారు. ఈ దశలో శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ టిడిపి సభ్యులకు సభను సజావుగా నడపనిచ్చే ఉద్దేశం లేదన్నారు. అందుకే తమ అడిగిన ప్రశ్నలకు సంబంధిత మంత్రులు బదలిస్తున్నా, ఆందోళన చేస్తున్నారన్నారు. వాళ్లను ప్లకార్డులతో సభలోకి ఎలా రానిచ్చారన్నరు. సభను అడ్డుకోవడానికే వాళ్లు వచ్చినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. వారిని ఇలా కొనసాగిస్తే సభను కొనసాగనివ్వరన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక పథకం ప్రకారం టిడిపి సభలో వ్యవహరిస్తుందన్నారు. వ్యూహాత్మకంగా ఈ చర్యకు పాల్పడిందన్నారు, అందుకే సభ ప్రారంభమైన వెంటనే వారు యాగీ చేస్తున్నారన్నారు, స్పీకరు పోడియం వద్ద రెడ్‌లైనింగ్ దాటకూడదని రూలింగ్ ఉన్నా, టిడిపి సభ్యులు పట్టించుకోవడం లేదన్నారు. టిడిపి ఎంఎల్‌ఏలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వినే పరిస్థితి లేకుండా వారే చేసుకుంటున్నారన్నారు. వాళ్లు సభను సజావుగా జరిగేందుకు అవకాశం లేకుండా గొడవ చేయాలనే దుర్మార్గపు ఆలోచనతో వచ్చారన్నారు. వారిని ఎట్టి పరిస్థితులో సభలో ఉంచవద్దని బుగ్గన పలు మార్లు డిమాండ్ చేసారు. సభా నిర్వాహణకు సంబంధించి బీఏసీ జరుగకుండానే సభలో టిడిపి ఆందోళన ఏమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలను 10 నిమిషాలపాటు తమ్మినేని సీతారామ్ వాయిదా వేసారు. సమావేశంలో పరిపాలనా వికేంద్రీకరణపై సభలో జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిం దన్నారు. అక్కడ టిడిపి నేతలు భూములుకొన్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కొందరి చేతుల్లోనే అమరావతి భూములున్నాయన్నారు. పరిటాల, పయ్యావుల, దూళిపాళ్ళ, కంభంపాటి తదితరులు భూములు కొనుగోలు చేసారన్నారు. హేరిటేజ్ పుడ్స్‌సంస్థ 14 ఎకరాల భూమి కొనుగోలు చేసిందన్నారు. విశాఖలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులకు ముందుకువస్తే అప్పటి ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. కొందరు ఆస్తివిలువ పెంచడానికి ప్రభుత్వం పన్ను కట్టాలాఅని ప్రశ్నించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు రాజధానులు అవసరమన్నారు.

## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 61.56 కోట్లు |
| మరణాలు-65.23 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 6402 |
| మరణాలు - 14 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 114 |
| మృతులు -0 |



## ఎయిర్ ఇండియా ఇక 'విహాన్'

### పేరు మార్చిన టాటాగ్రూప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** భారత ప్రభుత్వరంగ ఆధ్వర్యంలో ఇప్పటివరకూనడిచిన విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాను టాటాగ్రూప్‌కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఎయిర్ ఇండియా సేవలను మరింతగా విస్తరించేదిశగా ప్రణాళికలు సిద్ధంచేస్తున్న టాటాలు గురువారం ఎయిర్ ఇండియా పేరును మార్చేశారు. ఎయిర్ ఇండియా పేరును 'విహాన్'గా మారుస్తున్నట్లు సంస్థ కీలక నిర్ణయంతీసుకుంది.

విహాన్ అనే కొత్తపేరుతో ఇక ఎయిర్‌ఇండియా ప్రయాణీకులముందుకువస్తుందని టాటాగ్రూప్ తెలిపింది. భారతీయ మూలాలతో ప్రపంచస్థాయి గ్లోబల్ విమానయాన సంస్థగా మరోసారి సత్తా చాటేందుకు అంతర్జాతీయ విపణిలో స్థిరపడేందుకు సమగ్రమైన పారదృక ప్రణాళికను ఆవిష్కరించినట్లు ఈ పరివర్తన ప్రణాళికతో మరింత ముందుకు వెళతామని టాటాగ్రూప్ ప్రకటించింది.

# ఏ అంశమైనా.. సభలో చర్చకు రెడీ

## బిఎసి సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** మూడు రాజధానులపైనే కాదు, ఈఎస్‌ఐ స్కామ్‌తో సహా ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్దంగా ఉన్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించడానికి బదులు గందరగోళం సృష్టించేందుకు తెలుగుదేశం ప్రయత్నిస్తుందన్నారు. సభలో ఎటువంటి విషయంపైన చర్చించడానికి ప్రభుత్వం వెనుకంజవేయడదన్నారు. ఈ చర్చలకు విపక్షనేత చంద్రబాబు రావొచ్చునన్నారు. ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా తొలిరోజు సమావేశంలో ప్రశ్నాత్త రాల అనంతరం శాసనసభా వ్యవహారాల సలహాకమిటీ(బిఎసీ)సమావేశం నిర్వహించారు. స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగిన ఈ బిఏసీ సమావేశంలో సీఎం జగన్ చాలా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. తెలుగుదేశం పార్టీతో పాటు, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి



బిఎసి సమావేశంలో సిఎం జగన్

జగన్మోహనరెడ్డి పలు వ్యాఖ్యలు చేసారు. సమావేశానికి హజరైన టిడిపిఉపసభాపతి అచ్చెన్నాయుడితో ఆయన సూటిగా మాట్లాడారు. ప్రజా సంక్షేమంశాలపైనే కాకుండా. విధాన నిర్ణయాలపై సమావేశాల్లో చర్చించిద్దామన్నారు. మీరు మీ నాయకుడుకుడా సమావేశాలకు రండీ, ఏ చర్చకైనా, దేనికైనా రేడీగా ఉన్నామన్నారు. ప్రజా సమస్యలప చర్చించడానికి తాము ఎప్పుడు సిద్దమేనని సీఎం జగన్ స్పష్టం చేసారు. మీరు ఒకటి అంటే మా వాళ్లు పదిమాటలు అనగలరన్నారు. సభ సజావుగా జరిగేలా ప్రతిపక్ష సభ్యులు సహకరించాలన్నారు. సభకు వచ్చి గౌరవంగా ఉండాల ≫2



## సాక్షులను బెదిరిస్తున్నారు.. బెయిల్ రద్దుచేయండి

### గాలి జనార్ధన్ రెడ్డి కేసులో సిబిఐ పిటిషన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** గనుల తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడ్డారంటూ కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డిపై నమోదుచేసిన కేసులో గురువారం కీలకపరిణామాలుచోటుచేసుకున్నాయి. కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ నమోదుచేసిన ఈ కేసులో చాలాకాలంపాటు జైల్లోనే ఉన్న జనార్ధన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించి షరతులతోకూడిన బెయిల్‌తీసుకుని విడుదలయ్యారు. ప్రస్తుతం తన సొంత ఊరు బళ్లారిలోనే ఉంటున్న ఆయన బెయిల్‌పైనే ఉన్నారు. ఈక్రమంలోనే గురువారం జనార్ధన్‌రెడ్డి బెయిల్‌ను రద్దుచేయాలని కోరుతూ సిబిఐ గురువారం సుప్రీం ≫2

# కదం తొక్కిన గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులు




## జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలో నిరసనలు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులు జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతుల పోరాట కమిటి ఆధ్వర్యంలో కదం తొక్కారు. మా భూమి - మా తల్లి అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామివారి దేవాలయం సమీపంలో మానవత కళ్యాణ మండపం ఎదురుగా జంగారెడ్డిగూడెం-ఏలూరు రోడ్డుపై వంటా- వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులకు తెలంగాణా కంటే తక్కువ పరిహారం ఇచ్చిన తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఆర్బిటేషన్ల విచారణ పూర్తిచేసి పరిహారం పెంచి ఇస్తామని జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ అమలు ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయకుండా మరో వైపు రైతులను భయపెట్టి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు చేపట్టడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆర్బిట్రేషన్ల విచారణ పూర్తి చేసి ఎకరాకు రూ.50లక్షలు పరిహారం పెంచుతూ జడ్జిమెంట్ ఇచ్చిన భూనిర్వాసిత రైతులను ఆదుకోవాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో సర్వీస్ రోడ్లు నిర్మాణం చేస్తామని మట్టి రోడ్లు వేస్తామని రైతులకు చెప్పి ప్రాజెక్టు డైరెక్టర్ సురేంద్ర హైకోర్టుకు సర్వీస్ రోడ్లు లేవని తెలియజేయడం దుర్మార్గమన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులతో గతంలో జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో సర్వీస్ రోడ్లు బీటీ రోడ్లుగా వేయాలని రైతులు కోరితే కార్లు వేసుకుని తిరుగుతారా మట్టి రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారని, ప్రస్తుతం ఆ మట్టి రోడ్లు కూడా గ్రీన్ ఫీల్డ్ నిర్మాణంలో లేకపోవడం అన్యాయమని దుయ్యబట్టారు. సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసం పునర్నిర్మాణంకల్పించాలన్నారు. సర్వంకోల్పోతున్న రైతుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. భూనిర్వాసిత రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింతఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు, జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, రైతుల పోరాట కమిటి నాయకులు కొట్టు కనక నరసింహారావు, పుసులూరి శ్రీహరి, జమ్ముల ఉదయభాస్కర్, ముళ్ళపూడి అశోక్, రవిప్రసాద్ తదితరుల రైతులు మాట్లాడుతూ భూనిర్వాసిత రైతులకు పూర్తి న్యాయం చేయాలని కోరారు. తగిన వెడల్పు ఎత్తులో అండర్ పాస్‌లు నిర్మాణం చేయాలన్నారు. చెట్లు, షెడ్లు, బోర్లు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం అందించాలన్నారు. బోర్లు కోల్పోయిన రైతులకు ఉచితంగా బోర్లు వేయించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఆచంట గోపాలకృష్ణ, కొడవటి రామకృష్ణ,మార్ని శ్రీనివాసరావు, వందనపు సాయిబాబా, గోలి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల్లో 88 కళాబృందాలు

**తిరుమల, సెప్టెంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలక్షేత్రంలో ఈనెల 27నుంచి మొదలవుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు వాహనసేవల ముందు భక్తులను ఆకట్టుకునేలా కళారూపాల ప్రదర్శనకు కళాకారులు సిద్ధమయ్యారు. ఈ ఏడాది విభిన్నంగా, వినూత్నంగా కళారూపాల ప్రదర్శనకు ఉత్తరాదితోబాటు దక్షిణాదికి చెందిన 7 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం నుంచి కళాకారులు వాహనసేవల్లో పాల్గొంటారు. మొత్తం 88కళా బృందాలు పాల్గొని వాహనసేవల సమయంలో విశిష్టతను తెలియజేస్తూ ప్రముఖ పండితులు వ్యాఖ్యానం చేస్తారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్యప్రాజెక్టు, ఆళ్వార్‌దివ్య ప్రబంధ ప్రాజెక్టు, శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక, సంగీత, భక్తి కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దక్షిణాదిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ, పాండిచ్చేరితో బాటు ఉత్తరాదికి చెందిన మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి వివిధ కళారూపాలు ప్రదర్శించేందుకు కళాకారులు విచ్చేయనున్నారు. అన్ని రాష్ట్రాల కళాకారులు స్థానిక జానపద కళారూపాలను ప్రదర్శిస్తారు.




# టిటిడికి ఐదు బ్యాటరీ వాహనాలు విరాళం

**తిరుమల,సెప్టెంబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** కరూర్ వైశ్యా బ్యాంకు తనకార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సిఎస్ఆర్)భాగంగా 30లక్షలు రూపాయలు విలువైన ఐదు బ్యాటరీ వాహనాలను భక్తుల సౌకర్యార్థం టిటిడికి విరాళంగా అందించారు. గురువారం ఉదయం ఆలయం ముందు ఈ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కెవిబి ఎండి బి.రమేష్‌బాబు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి బ్యాటరీ వాహనాలను అందజేశారు. బ్రహ్మోత్సవాలకు ముందుగానే భక్తులకు సేవలందించేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిబి డైరెక్టర్లు, విజిఓ బాలిరెడ్డి, డిఐ జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో గిరిజనులు మృతి చెందటం బాధాకరం

## ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రవిబాబు



మెడికల్ క్యాంప్‌ను సందర్శించి కిడ్నీ బాధితుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఛైర్మన్

నూతన ఎస్టీ మహిళ గ్రామ పంచాయతీలో కిడ్నీ బాధితులను పరామర్శించిన అనంతరం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ ఈ గిరిజన మండలంలో ఈ మూత్ర పిండాల వ్యాధిసోకి అనేకమంది గిరిజనులు, మృతి చెందడం బాధాకరమని, ఈ వ్యాధి ప్రబలడానికి మూలాలను కనిపెట్టి భవిష్యత్ తరాలకు ఈ మహ్మామారి వ్యాధి సోకకుండా ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని, అలాగే ఈ ప్రాంతానికి కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్నట్లు, అలాగే ఈ ప్రాంతాల్లోని డయాలసిస్ బాధితులకు ఒక్కోరికి నెలకు రూ.10వేలుపింఛనుఅందచేస్తున్నట్లు అలాగే ఉచితంగా మందులు, పౌష్టికాహారం అందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో కమిటీలను ఏర్పాటు, ఆ కమిటీల సర్వే రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని, డాక్టర్ రవిబాబు తెలిపారు. మండలంలోని పెద్ద తండా, కృష్ణారావుపాలెం మాన్‌సింగ్ తండా, నూతన ఎస్టీ గ్రామపంచాయతీ (మహిళ), కేశా తండా, గ్యామా తండా, ఎ కొండూరు మత్రియా నూతన ఎస్టీ (మహిళ) తండా, ఎ కొండూరు తండా గ్రామాల్లో పర్యటించి కిడ్నీ బాధితుల సమస్యలను అడిగి తెలుసుకొని ఈ కిడ్నీ మహమ్మారి వ్యాధికి శాశ్వత నివారణకు చర్యలు తీసుకొని రోగులను ఆదుకుంటామని, ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళ్లి శాశ్వత నివారణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రవిబాబు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో వైవి ప్రసన్నలక్ష్మి, మండల తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంపిడివో, పివిఎస్ నాగేశ్వరరావు సర్పంచ్‌లు ధారావతు లక్ష్మి, రంగా, భూక్యా సావిత్రి శ్రీను, పర్వతనేని నాగమల్లేశ్వరి, చంద్ర మోహన్ రావు, భూక్యా జాన్సీ, నాగరాజు, జరబల జమలమ్మ, పెద్దబాబు, గిరిజన సంఘం నాయకులు బి.గోపిరాజు, పీక్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద తండా గ్రామంలో సర్పంచ్ లక్ష్మి రంగాలు కిడ్నీ వ్యాధిగ్రస్తులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, గిరిజనుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా నివారణ చర్యలు ఏ మాత్రం చేపట్టడం లేదని ఛైర్మన్ డాక్టర్ రవిబాబు వద్ద, ఆందోళన చెందారు. పెద్ద తండా గ్రామంలో ఏర్పాటు చెందిన వైద్యరంగంలో విజయవాడ అరుణ్ కిడ్నీ సెంటర్‌కు చెందిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అమ్మన్న, ఎన్‌టిఆర్ జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సుహాసిని, ఎ కొండూరు మండల పిహెచ్‌సి వైద్యాధికారిణి ఆర్ దివిజ, మండల హెల్త్ సూపర్‌వైజర్ ఎం.బాలమురళీకృష్ణ, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొని కిడ్నీ రోగులను పరీక్షించి రక్త నమూనాలను సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



# భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు

## బ్రహ్మోత్సవాల్లో సాఫీగా వాహనసేవల వీక్షణం

**తిరుమల, సెప్టెంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** గడచిన రెండు సంవత్సరాలు కోవిడ్ మహమ్మారి కారణంగా ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆలయం లోపల ఏకాంతంగా నిర్వహించిన టిటిడి, ఈ ఏడాది భక్తుల మధ్య స్వామివారి ఉత్సవాలు జరిపిస్తున్నా అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు వాహనసేవలవీక్షణతోబాటు మూల విరాట్టు దర్శనం సాఫీగా చేసుకునేలాఅన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న పాటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు టిటిడి విజిలెన్స్, జిల్లా కలెక్టర్, పోలీసులు ఇప్పటికే అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీలను రెండు సార్లు తనిఖీ చేశార న్నారు. 27వతేదీ నుంచి అక్టోబర్ 5వరకు అంగరంగవైభవంగా జరిగే శ్రీనివాసుడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పన, ఏర్పాట్లుపై గురువారం ఉదయం టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వర రావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, విజిఓలు మనోహర్, బాలిరెడ్డి, సిఐలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, టిటిడి సివిఎస్ఓలు అల్లం సురేంద్ర, సాయిగిరిధర్,ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఆలయం ముందుభాగం, మాఢవీధులు పరిసరాలను నిశితంగా పరిశీలించారు. మాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పాటు, గ్యాలరీలను సూచిస్తూ ప్రవేశ,,నిష్క్రమణ మార్గాలు, సౌకర్యాలు తదితరాలను ఇఓ ధర్మారెడ్డి పరిశీలించారు. వాహనసేవల్లో ముఖ్యంగా తొలిరోజురాత్రి పెద్దశేషవాహనసేవ, అదేరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించేందుకు తిరుమలకు వస్తుండంతో భద్రత పరంగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. గరుడసేవ అక్టోబర్ 1న జరగనుందని, ఆ రోజు అశేషసంఖ్యలో భక్తులు వచ్చినా, తూర్పుమాఢవీధిలో గరుడవాహనాన్ని వీక్షించిన భక్తులను బయటకు పంపడం, ఆ గ్యాలరీల్లోకి భక్తులను అనుమతించడం విషయాన్ని గమనించారు. దీనిపై సాధ్యాసాధ్యాలను రాగిమాను ప్రాంతంలో పరిశీలించాలని సివిఎస్ఓ నరసింహకిశోర్, అదనపు ఎస్పీ మునిరామయ్యకు సూచించారు. ఈ సంవత్సరం భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం వుందని, భక్తులు ఓపికతో, సంయమనంతో వేచిఉండి స్వామివారిని దర్శనం చేసుకోవాలని ఇఓ ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## త్వరలో ఎన్‌డిఎంఎ కమిటీ

# అవగాహన సదస్సు

## వరదలు, పిడుగులు, ప్రకృతి సవాళ్లు ఎదుర్కొనేలా ప్రణాళికలు

**తిరుమల,సెప్టెంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలక్షేత్రంలో విపత్తులు నివారణకు, ప్రకృతి పరంగా ఎదురయ్యే సవాళ్ళనుఎదుర్కొనేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై డిజాస్టర్ మేనేజ్ మెంట్ సంయుక్తకార్యదర్శి కునాల్‌సత్యర్థి వర్చ్యువల్‌గా , టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య తదితరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమలలో విపత్తుల నివారణకు ఒక ప్రత్యేక కార్యా చరణ ప్రణాళిక రూపొందించాలని జాతీయ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులనుకోరారు. అన్నమయ్య భవనంనుంచి ఢిల్లీలోనిఆవిభాగం అధికారులతో వర్చువల్‌గా మాట్లాడుతూ పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలకు ప్రతిరోజూ 80వేల మంది,ప్రత్యేక పర్వదినాల్లో లక్షలమంది భక్తులు వస్తుంటారని, యాత్రికుల రద్దీని క్రమబద్ధీకరించ దానికి పటిష్టమైన భద్రతా వ్యవస్థను కలిగి వున్నామన్నారు. కానీ తొక్కిసలాట, రోడ్డుప్రమాదాలు జరిగినపుడు అధికనష్టాన్ని నివారించడానికి, ప్రకృతి నుంచి ఎదురయ్యే సవాళ్లను సాధ్యమైనంత వరకు ఎదుర్కోవడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు.

# వైజాగ్‌లో శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తా: పివి సింధు




**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** 'దేశం లోనే కాకుండా ప్రపంచ దేశాల్లో తెలుగుకీర్తిని చాటాలన్నది తన అభిమతమని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిని పివి సింధూ అన్నారు. గురువారం ఆమె తిరుపతి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమెను కలసిన విలేకరులతో మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాల్లో క్రీడాకారులకు ఎంతో గుర్తింపు ఉందన్నారు. అయితే భారత దేశ నలుమూలల్లో ఉన్న యువ క్రీడాకారులను ప్రోత్సహించుటకు 'వైజాగ్‌లో' శిక్షణాశిబిరాలను ఏర్పాటుచేసి ప్రోత్సహిస్తామని సింధూ అన్నారు. నేడు ఎందరో ప్రతిభావంతులైన యువకులు ఉన్నారు.వారికి తగిన ప్రోత్సాహం లేదు.అలాంటి వారిని గుర్తించి శిక్షణ ఇచ్చి సుశిక్షితులుగా తయారు చేసి జాతీయ అంతర్జాతీయస్థాయిల్లో రాణించే విధంగా తీర్చి దిద్దాలన్నది అభిమతమన్నారు. ఇటీవల కొందరు తాను శ్రద్ధచూపటంలేదని తనకు శ్రద్ధ తగ్గిందని ఆరోపిస్తున్నారు. కానీ అలాంటిదేమి లేదని తాను అంతర్జాతీయ స్థాయిలో రాణించటానికి ఎలా కృషి చేసానో ప్రస్తుతంకూడా అలాగే ఉన్నానని ఆరోపణలను ఖండించారు. క్రీడాకారిణిగా ప్రతిటోర్నమెంట్ గెలవాలనే ప్రయత్నిస్తాము.కానీ అక్కడ వాతావరణం, పరిస్థితులు అనుకూలించాలి కదా? అని పివి సింధూ ప్రశ్నించారు.

**వైజాగ్‌లో ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేస్తాను:**

ఆంధ్ర రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను దేశ నలుమూలల్లోనే కాకుండా ప్రపంచదేశాలకు చాటి చెప్పె విధంగా వైజాగ్‌లో ప్రత్యేక క్రీడా పాఠశాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వటానికి కృషి చేస్తామన్నారు.ఏ క్రీడాకారునికి అయినా తల్లిదండ్రుల అండ, ప్రోత్సాహం ఎంతో అవసరం అన్నారు.చదువులతో పాటు క్రీడల్లో కూడా వారికి శిక్షణ ఇవ్వటానికి ప్రోత్సహించాలని ఆమె అభిప్రాయపడ్డారు.

# టిడిపి నేతలు రాజకీయ నిరుద్యోగులుగా మారారు: మంత్రి జోగి రమేష్

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టీడీపీకి కాలం చెల్లిపోయిందని ఏపీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు.ఆ పార్టీ నేతలు రాజకీయ నిరుద్యోగాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. విపక్షనేత చంద్రబాబు ఇంకెప్పటికి ముఖ్యమంత్రి కాలేరన్నారు.అధికారంలో ఉండగా టీడీపీ యువకులకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు.ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన టీడీపీ సభ్యులపై విరుచుకుని పడ్డారు.అధికారంలోకి రాగానే సుమారు 1.50లక్షల మందికి గ్రామ సచివాలయాల ఉద్యోగాలను సీఎం జగన్ ఇచ్చారన్నారు.వారందరిని ఇటీవలే క్రమబద్ధీకరించారన్నారు.రెండు లక్షల మందికి గ్రామవాలంటీరుల ఉద్యోగాలు ఇచ్చారు.వైద్య ఆరోగ్యరంగంలో ఇతర రంగాల్లోను భారీగా ఉద్యోగాల భర్తీ జరుగుతుందన్నారు.అధికారంలో ఉన్నప్పుడు యువతను ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి టిడిని మోసగించిందన్నారు.ఇప్పుడు ఉద్యోగాలపై డ్రామాలాడుతుందన్నారు.సభకు వచ్చి చర్చా కార్యక్రమాల్లో పాల్గొనే దమ్ములేక విపక్షనేత పారిపోయారన్నారు. ఆయన పార్టీ ఎంఎల్ఏలు సభ జరుగకుండా గందరగోళం చేస్తున్నారన్నారన్నారు.ఏదైనా చేసేటప్పుడు ఇంగితం ఉండాలన్నారు.తెలుగుదేశం ఎన్ని చేసినా ప్రజలు నమ్మరన్నారు.ఇక ఆ పార్టీ శవయాత్రలు చేసుకోవాల్సిందేనన్నారు.

# సిఎం జగన్ కోసం ప్రాణాలిస్తాం

## చంద్రబాబు స్వార్థం కోసం రాష్ట్రాన్ని, పార్టీని నాశనం చేశారు: మంత్రి రోజా

**సచివాలయం. సెప్టెంబర్ 15. ప్రభాతవార్త:** ప్రజల్ని సొంత కుటుంబంలా ప్రేమించి వారికి మంచి చేయాలని అహర్నిశలు కష్టపడే మనసున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కోసం ప్రాణాలు ఇవ్వటా నికి కూడా సిద్దంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి రోజా మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు అమరావతి ప్రాంతంలోని రైతు లకు, ప్రజలకు న్యాయం చేయలేదని గుర్తించబట్టే ఈ ప్రాంతంలోని రెండు ఎమ్మెల్యే సీట్లను 2019లో వైఎస్ఆర్‌సీపీ కైవసం చేసుకుందన్నారు. రాజధాని 29 గ్రామాల్లో టిడిపి నాయకులు, వారి బినామీలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవటా నికి, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడటానికి ఎవ్వరూఒప్పుకోరన్నారు. మాజెండా పీకాలనిచూస్తే,



26 జిల్లాల్లోని ప్రజలు టిడిపిని కూకటివేళ్లతో సహా పెరికిపారేస్తారన్న సంగతిని తెలుసుకోవాలన్నారు. అమరావతినే మూడు ప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారని కోరితే మేం ఎందుకు రాజీనామా చేయాలి, టిడిపి వాళ్లు రాజీనామా చేసి ప్రజల్లోకి వెళితే ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుస్తుంద న్నారు.

# ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదలకు టిడిపి తీర్మానం

## తిరస్కరించిన శాసన మండలి ఛైర్మన్ మోషేన్

**సచివాలయం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** శాసనమండలిలో సమాశేశాలు ప్రారంభం కాగానే ఛైర్మన్ మోషేన్ రాజు టిడిపి సభ్యులు ఇచ్చిన తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. బుధవారం శాసనసభా సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించాలని ఛైర్మన్ తెలిపారు. దీంతో టిడిపి సభ్యులు ఇచ్చిన తీర్మానంపై చర్చకు అవకాశం ఇవ్వాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. టిడిపి సభ్యుల నినాదాలు చేస్తుండగానే ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని కొనసాగిస్తూ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇవ్వాల్సిందిగా మంత్రులను ఆదేశించారు.

**అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎన్‌సీఆర్‌టీ సిలబస్‌పై శిక్షణ ఇవ్వాలి: ఎమ్మెల్సీ విఠపు**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన అంగన్‌వాడీ బాలలకు సంబంధించిన ప్రీ స్కూల్ సిలబస్‌కు సంబంధించి అంగన్‌వాడీ కార్యకర్తలను పర్యవేక్షకు లుగా ఉంటున్నారని పైగా అంగ్ల మీడియంలోనే బోధించాలను ఆదేశాలు ఉన్నాయని ఎమ్మెల్సీ తెలి పారు. అయితే దీనికి సంబంధించి అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదని ఇలాగైతే విద్యార్థుల భవిష్యత్ గందరగోళంలో పడే అవకాశం ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు.

**ఆన్‌లైన్ ద్వారా అంగన్‌వాడీలకు శిక్షణ నిర్వహిస్తున్నాం: మంత్రి ఉషశ్రీచరణ్**

అంగన్‌వాడీ కార్యకర్తలకు రైమ్స్‌కు సంబంధించి కేంద్రం రూపొందించిన సిలబస్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో శిక్షణ కొనసాగిస్తున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి బదులిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఏదైతే నేర్పిస్తున్నారో దానికి సంబంధించిన ప్రతి సిలబస్ పేరెంట్స్ కూడా పంపిస్తున్నామని మరి ముఖ్యంగా ఎన్నడూ లేని విధంబా బాలలకు పౌష్టికాహారం సరిపడా అందిస్తూ తీర్చిదిద్దుతున్నామని గత ప్రభుత్వాలతో పొల్చుకుంటే దాదాపు రెట్టింపు నిధులు వెచ్చింది సంపూర్ణ అరోగ్యవంతులుగా అవడానికి సీఎం జగన్ సహ కారం అందిస్తున్నారన్నారు.

**ఆరోగ్య శ్రీ సేవలు అన్ని వైద్య శాలల్లో అందిచడం లేదు:ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఆరోగ్య శ్రీ పథకం అన్ని వైద్య శాలల్లో అందిచడం లేదని ముందు డబ్బులు చెల్లించి తరువాత రీయింబర్స్‌మెంట్ చేసుకోవాలని సూచిస్తున్నట్టు మా దృష్టికి వచ్చిందని దీనిపై మంత్రివర్యులు వివరణ ఇవ్వాలని పీడీఎఫ్ ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు కోరారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లు గడిచినా ప్రజారోగ్యవసరాలు తీర్చే సిబ్బంది కొరత ఉందని దీనిపై తక్షణమే వైద్య ఆరోగ్య శాఖ స్పందిచాలన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం మంజూరైన కళాశాలలను నిర్మించడంలో కూడా చర్యలు తీసుకో వడం లేదని టిడిపి ఎమ్మెల్సీ నాగజగదీశ్వరరావు సభ దృష్టికి తీసుకొచ్చారు.

**రాష్ట్రంలో 10,032 గ్రామీణ వైద్యశాలలు ఏర్పాటు చేశాం: మంత్రి రజని**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించాలన్న 10,032 విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసి నట్టు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి విడదల రజని తెలిపారు. దీనికి సంబంధించి 1690 కోట్లు నిధులు వైద్య ఆరోగ్య శాఖతరపున కేటాయించా మని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహృదయంతో ఆలోచించడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున శాసనమండలి సాక్షిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 మెడికల్ కాలేజీలు సిద్ధం చేశామని రానున్న రెండేళ్లలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసి తీరుతామన్నారు. పీహెచ్‌సీలకు సంబంధించి 977 ఏర్పాటు చేస్తున్నామని అందుకోసం 407 కోట్లు ఖర్చుచేయనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వాలు వైద్యఆరోగ్య శాఖపై చేసిన ఖర్చుకు మూడు రెట్లు అధికంగా రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిందని ఈ సందర్భంగా తెలిపారు.


AMBIT Finvest **AMBIT FINVEST PRIVATE LIMITED**

Pragati ke partner కార్పొరేట్ కార్యాలయము: కనాకియా వాల్ స్ట్రీట్, 5వ అంతస్తు, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022 (రూల్ 8(1) క్రింద జారీ చేయదగు స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ద్వారా **అంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క సమోదిత కార్యాలయం అంబిట్ హౌస్, 449, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబాయి-400013 మరియు కార్పొరేట్ కార్యాలయము కనాకియా, వాల్ స్ట్రీట్-5వ అంతస్తు, ఎ506-510, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093 దిగువ సంతకందారును తన అధీకృత అధికారిగా నియమించనైనది మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద గల విభాగము 13(12) రూల్ 3 ద్వారా చదువదగినది ఏమనగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటనలో తెలుపబడిన మొత్తాన్ని ఈ నోటీసు స్వీకరింపబడిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించేందుకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ రుణగ్రహీతలు బకాయిపడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున నోటీసు జారీ చేయబడినది మరియు దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద చట్టపు విభాగము 13 ఉప విభాగము (4) యందు తెలుపబడిన అధికారాలను వినియోగిస్తూ దిగువనివ్వబడిన ఆస్తులను స్వాధీనము చేసుకున్నారు.

| రుణగ్రహీత-సహ-రుణగ్రహీత/పూచీదారుల పేర్లు & రుణ ఖాతా నెంబరు | డిమాండ్ ప్రకటన తేది మొత్తము | స్థిరాస్తి వివరములు/తనఖాపెట్టబడిన ఆస్తులు | స్వాధీనతా తేది / స్వాధీనతా రకము |
|---|---|---|---|
| 1) ఇంటూరు బాలగంగాధర్ రావు 2) ఇంటూరి జయభారతి లోన్ నెం. VJY000000014022 | 22.04.2022 రూ.29,70,762.20/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బది వేల ఏడు వందల అరవై రెండు మరియు ఇరవై పైసలు మాత్రమే) 22.04.2022 నాటికి | గుంటూరు జిల్లా, అమృతలూరు సబ్ రిజిస్ట్రార్, అమృతలూరు మండలం, అమృతలూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా, అమృతలూరు పిన్:533325 వద్ద అసెస్‌మెంట్ నెం.1068 యందలి డివిజన్ నెం.610/1, కొత్త డోర్ నెం.6-68, పాత డోర్ నెం.6-157లో గల ఆస్తి యొక్క అంతర్భాగంగా గల ఆస్తి తెలుపబడిన ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: విరాటపు అప్పారావు ఆస్తి, దక్షిణం: దావులూరి లక్ష్మీపార్వతి ఆస్తి, పడమర: మన్నెం సుబ్బారావు ఆస్తి, ఉత్తరం: పంచాయతీ బజారు. | 14.09.2022 / ప్రతీకాత్మక స్వాధీనత |

ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకము ఇందుమూలముగా గమనించవలసినది ఏమనగా తెలుపబడిన ఆస్తి యందు ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తి యందు ఏవైనా కార్యకలాపాలు జరిపిన యెడల **అంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్** నకు పైన తెలుపబడిన రుణ మొత్తాన్ని మరియు వడ్డీ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

లభ్యంగా గల సమయాన్ని దృష్టియందుంచుకొని, రుణగ్రహీత తనఖాపెట్టిన ఆస్తులను తిరిగి పొందవలసిన పక్షంలో చట్టపు విభాగము 13 ఉప విభాగము (8) యొక్క నిబంధనలు వర్తించగలవని రుణగ్రహీత గమనింపవలెను.

తేది: 16.09.2022, ప్రదేశము: గుంటూరు సం/- అధీకృత అధికారి, అంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్

వార్త

వజ్రాలు ఇచ్చి వంకాయలు కొనుక్కున్నట్లు ఆయుష్షు, ఆరోగ్యం ఇచ్చి ఆశలు తీర్చుకుంటున్నాం.
–జాన్‌సావంత్

# చిత్తశుద్ధిలేని చట్టాలెందుకు?

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు, అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన శిక్షలు తప్పవని హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అవేమీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. ఆటపాటలతో, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన లక్షలాదిమంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి పకడ్బందీగా సరికొత్త చట్టాలను తీసుకువచ్చామని నేతలు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒకమార్గంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. తాజాగా కరోనా ప్రభావం ఇతర రంగాల కంటే విద్యారంగంపై తీవ్ర ప్రభావం పడింది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది బాలలు విద్యకు దూరమయ్యారని నివేదికలు చెబుతున్నాయి. భారత్‌లో దాదాపు కోటికిపైగా బాలబాలికలు బడులబాటను వదిలి పరిశ్రమల్లోనో, వ్యవసాయరంగంలోనో అందుబాటులో ఉన్న పనుల్లోకి చేరిపోయారు. అంతర్జాతీయ కార్మికసంస్థ లెక్కల ప్రకారం భారత్‌లో ఐదు నుంచి పద్నాలుగు ఏళ్లలోపు వయసులో ఉన్నవారు కోటిమందికిపైగా వివిధ పనుల్లో మగ్గిపోతున్నారు. అదే వయసువారిలో సుమారు నాలుగున్నర కోట్లమంది బడిబయట ఉన్నారు. బాలకార్మిక శ్రమశక్తిలో పద్నాలుగు నుంచి పదిహేడుఏళ్ల వయసు ఉన్నవారు దాదాపు అరవై శాతంపైగా ఉన్నారని సేవ్‌ది చిల్డ్రన్ సంస్థ వెల్లడించింది. అందులో బాలికల కంటే బాలులే ఎక్కువ ప్రమాదకర పనుల్లో కొనసాగుతున్నారు. దేశ వ్యాప్తంగా ఈ బాలకార్మిక వ్యవస్థ ఇటీవల కాలంలో పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అన్నింటి కంటే ముఖ్యంగా ఏళ్లతరబడి ఈ వ్యవస్థలో మగ్గుతున్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చినా వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్దిష్ట చర్యల వైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇదంతా అటు పాలకులకు, అధికారులకు తెలిసినా కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రాజ్యాంగంలోని 24వ అధికరణం బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాలోపు వయసుగల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 9(ఇ) అధికరణం ప్రకారం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. చివరకు తల్లిదండ్రులు కూడా తమ ఆర్థికఅవసరాల నిమిత్తం పిల్లలకు వయసుకు మించిన భారం అప్పగించరాదని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమల్లో గనుల వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టాన్ని తీసుకు వచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలు ఇంతస్పష్టంగా ఉన్నా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పు సంగతి అటుంచి అదిఅంతకంతకు పెరుగుతుండడంతో 1986లో మరోచట్టాన్ని తీసుకు వచ్చారు. పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులను చిన్న పిల్లలతో చేయించకూడదని ఆ చట్టంలో స్పష్టం చేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. మళ్లీ 1994లో ఆందోళన చెందిన కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టింది. 2000 సంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించగలమని ప్రకటించారు. అందుకు కార్యాచరణ రూపొందించారు. అదికూడా కాగితాలకే పరిమితమయ్యాయి. మరొకపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కార్మికుల సంఖ్యను పరిస్థితులను చూసి ఆందోళన చెందిన అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు హెచ్చరించింది. న్యాయస్థానాలు మందలించినా, మరెన్నో చట్టాలు రూపొందించినా ఇంకెందరికో శిక్షలు వేయించినా బాలకార్మిక వ్యవస్థ అంతకంతకు పెరుగుతున్నదనే తప్ప తగ్గడం లేదు. ఇళ్లల్లో, హోటళ్లు, రెస్టారెంట్లతోపాటు ఇటుక బట్టీల్లోనూ, పారిశ్రామికవాడల్లోనూ పనిచేస్తున్న బాలకార్మికులను కొందరిని బయటకు తీసుకువస్తున్నారు. విముక్తి కలిగించినట్లు ప్రకటనలు ఇస్తున్నారు. కానీ ప్రభుత్వం చూపే ప్రత్యామ్నాయంతో సంతృప్తిచెందక తిరిగి అదే పనిలోకి వెళ్లిపోతున్నారు. చివరకు పునరావాసం పొందిన వారు కూడా పాతబాటవైపే మొగ్గుచూపుతున్నారు. ఒక్క విషయం పాలకులు ఆలోచించాలి. లేత వయసులోచదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్నా ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు యాభైవేలకుపైగా ఇళ్లల్లో పనిచేసే బాలకార్మికులు ఉన్నారని అంచనా. తల్లిదండ్రులకు దూరమై ప్రేమావాత్సల్యం కోసం ఆ పసిహృదయాలు ఎంతటి వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టం లేని ఈ వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాలను పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతవరకైనా సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతే కానీ మూలాలను వదిలి చట్టాల మీద చట్టాలు తెచ్చుకుంటూ ప్రకటనలు ఇచ్చుకోవడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే.

విద్య లేకుండా ఊహలున్నవాడు కాళ్లు లేకుండా రెక్కలున్న వ్యక్తితో సమానం.



మహాత్మాగాంధీ

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

## ప్రజావాక్కు



### అసలు సిబ్బంది లేకుండా ఎలా?

రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఇటీవల పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఏ సమావేశం జరిగితే అక్కడి స్థానిక వైకాపా నేతలు వైద్యుల కొరతపై ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రిగారు మాత్రం తరచూ గ్రామీణ వైద్యంపటిష్టం చేయాలని ఆదేశాలు ఇవ్వడం, అవి పత్రికల్లో పతాక శీర్షికల్లో రావడం చూస్తున్నాం. గత మూడు సంవత్సరాలుగా ఇదే తంతు. సిబ్బ ందిని మాత్రం నియమించడం లేదు. పల్లె ప్రజలు విష జ్వరాలతో విలవిల్లాడుతున్నారు. ఇలాంటి పోకడలతో పాలకుల్లో విశ్వసనీయత లోపించింది.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గ్రామీణ నివాసాలను ప్రోత్సహించాలి

నేడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా యాంత్రీకరణ పెరిగి అన్ని వృత్తుల కార్మికులకు ఉపాధి లభించక నిత్యం వేల సంఖ్యలోబస్తీబాటపడుతున్నారు. ఫలితంగా జనసాంద్రత అనూహ్యంగా పెరుగుతూ పట్టణాలు మురికికూపాలుగా మారుతున్నాయి. ఎప్పటికప్పుడు రోడ్లవిస్తరణలు, ఫ్లైఓవర్లు, భూగర్భడ్రైనేజీ, మరమ్మతులవంటి వాటికోసం వేల కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్నా సమస్యలు తీరటం లేదు. ఇలానే వలసలు కొనసాగితే మున్ముందు చెన్నై నగరానికి రైళ్లలో నీరు తరలించే దుస్థితి ఎన్నో నగరాలకు వస్తుంది. ఇకవాహన వినియోగం భారీగా పెరిగి మరో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో బయోగ్యాస్ ప్లాంటులు, సౌరబయో ఇంధన ఉత్పత్తి కేంద్రాల వంటి రాయితీలిచ్చి ప్రోత్సహిస్తే కొంతవరకైనా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెంది వలసలు తగ్గుతాయి..

–తిరుమలశెట్టి సాంబశివరావు, నర్సారావుపేట

### ఇసుక ప్రహసనం!

రాష్ట్రంలో ఇసుక సరఫరా పరిస్థితి గందరగోళంగా తయారైంది. ప్రభుత్వం వారంవారం అందరికీ అందుబాటులో ఇసుక అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా ఇసుక కూడా సామాన్యుడు బ్లాకులో కొనవలసిన దుస్థితి నెలకొంది. నేతల దోపిడీతో సామాన్యుల పాలిటఇసుకే బంగారమయింది. ఇసుక ప్రకృతి సంపద. అయినా పాలకుల నిర్వాకంతో అది కూడా సామాన్యులకు అందుబాటులో లేకుండాపోయింది. ప్రైవేట్ వారు ఇసుక మాఫియాగా ఏర్పడి ఇసుక సామాన్యులకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు.

–జి.భారతి, ఏలూరు

### ఎలక్ట్రిక్ బస్సులు

పెద్ద నగరాల్లో కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్‌ను ఇంధనంగా ఉపయోగించే బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను నగర రవాణా కోసం కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రోత్సహిస్తోంది. 64 నగరాలకు 5,450 ఈ-బస్సుల కోసం టెండర్‌ను దాఖలు చేసింది. ఈ-బస్సు సగటు ధర రూ.1.5 కోట్ల నుంచి రూ. 2 కోట్లు కాబట్టి టెండర్ మొత్తం విలువ రూ. 7,700 కోట్ల నుంచి రూ. 10500 కోట్లు. టాటా మోటార్ వంటి ఈ-బస్సు నిర్మాతలు కాలుష్యాన్ని తగ్గించే పేరుతో ఈ కొత్త వ్యాపారఅవకాశం గురించి చాలా ఉత్సాహంగా ఉన్నారు. టాటా మోటార్స్ ఇప్పటికే 3,600ఈ-బస్సుల కోసం ఆర్డర్‌ను అందుకుంది. అయితే ఈ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు. ఈ పెద్ద ఆర్డర్ కోసం కొత్త మోడల్ ప్రతిపాదించబడింది. దీనికింద బస్సులు 12 సంవత్సరాలు పాటు బస్ సరఫరాదారు యాజమాన్యంలో ఉంటాయి. ఇది నగర రవాణా ప్రైవేటీకరణ తప్ప మరొకటి కాదు.

–ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### వక్రభాష్యం తగదు

మనదేశంలో అమరావతి రాజధాని రైతులపాదయాత్రకు వామపక్షాలతో సహా అన్నివర్గాలవారు జేజేలు పలుకుతుంటే ఓర్వలేక వైకాపా నేతలు అసలు యాత్రలో రైతులే లేరని, అది ఎవరో సంపన్నుల యాత్ర అనితప్పుడు వ్యాఖ్యలు చేయడం వారి భయాందోళనకు అద్దంపడుతున్నది. రైతులు లేకపోతే గుర్తింపు కార్డులు ఎలాఇచ్చారు?ఇప్పటికైనా రాష్ట్ర పాలకులు తమ తప్పు సరిదిద్దుకుని అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేయాలి.

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జలకాలుష్యాన్ని అరికట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసినది జలకాలుష్యం వలన పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది ప్రజలు, పశువుల,తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి.గత నలభై సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలు, పశువులు తాగునీటి అవసరాలను తీరుస్తున్నా మూసీ ప్రాంతం చెరువులు, నీటి కుంటలు నదికాలుష్యం కారణంగా విషతుల్యంఅయిపోయాయి. అయినా వేరొక ప్రత్యామ్నాయం లేక ఈ కలుషిత నీటినే తాగుతూ అనేక అనారోగ్యాలను తెచ్చుకుంటున్నారు. ఈ ప్రాంతం ప్రజలకు తరచుగా డయేరియా, కలరా వంటి వ్యాధులువారి జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. ఈ నీటిని తాగుతున్న పశువులు కూడా చిత్ర విచిత్ర వ్యాధుల బారినపడుతున్నాయి.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మసకబారుతున్న దర్యాప్తు సంస్థ ప్రతిష్ట?

**సిబిఐ, ఈడి సంస్థల ప్రతిష్ట మసకబారకుండా నిజంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలుగా కొనసాగాలంటే ఎలక్షన్ కమిషన్, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ తరహాలోనే ఈ సంస్థలను కూడా తీర్చిదిద్దడం అవసరం. ఈ విధంగా చేయడం వల్ల ప్రలోభాలకు లొంగే అధికారులను కూడా కట్టుదిట్టం చేయడమే కాకుండా, అధికార పార్టీ చుట్టూ ప్రదిక్షణలు చేయవలసిన అవసరం ఉండదు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇటీవల పదవి విరమణ చేసిన జస్టిస్ రమణ సూచించినట్లుగా ఎలక్షన్ కమిషన్, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్, సిబిఐ, ఇడి సంస్థలను ఒకే గొడుగు కిందకు తీసుకు వచ్చి ఆయా సంస్థలను నిజమైన ప్రజాసంస్థలుగా మార్పు చేయడం ఒక్కటే పరిష్కార మార్గంగా కనిపిస్తోంది.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

ఎంతో ప్రతిష్ట కలిగిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఆర్థిక నేరాలను పసికట్టే ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ (ఈడి)లు నేడు రోడ్డుమీద పడ్డాయి. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఈ సంస్థలు అధికారంలో ఉన్నపార్టీల నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ సంస్థలపై ఆరోపణలు కొత్త కాకపోయినా ఈసారి ఆరోపణలు మాత్రం ఆయా సంస్థల మనుగడను ప్రశ్నిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఢిల్లీ ముఖ్యమంత్రి వంటి ఎనిమిది రాష్ట్రాలకు చెందిననేతలు ఈ సంస్థలను తూర్పారపడుతున్నారు. తిలాపాపం తలాపిడికెడు అన్నట్టు ఈ సంస్థలు ఈ దుస్థితికి చేరడానికి అధికారం, ప్రతిపక్షపార్టీలు, వివిధ రాజకీయ పార్టీలే కాకుండా స్వయంగా ఈ సంస్థల అధికారుల ధోరణి కూడా కారణమే. సిబిఐ పేరు చెప్పడానికి కూడా భయపడాల్సిన అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతలు ప్రతిపక్షాలకు చెందిన నేతలు తమమాట వినకపోతే సిబిఐ అధికారులను పంపిస్తాం అంటూ బహిరంగ ప్రకటనలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటువంటి ప్రకటనలను ఇటు సిబిఐ అధికారులు కానీ, అటు కేంద్రంలో అధికారంలో ఉన్న నేతలుకానీ ఖండించకపోవడం మరింత ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల నేతలు సంధిస్తున్న వంద మిలియన్ల ప్రశ్నఏమిటంటే సిబిఐ లేదా ఈడి దాడులు కేవలం ప్రతిపక్ష పార్టీ నేతలపైనే జరుగుతాయి? అధికార పార్టీ సభ్యులు లేదా వారి అనుయాయులపై ఎందుకు జరగవు? ఆ ప్రశ్నకు సిబిఐ అధికారులు కానీ,అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పకపోయినా సిబిఐకి చెందిన ఒక అధికారి సుప్రీంకోర్టులో తాము పంజరంలో చిలుకలం అని చెప్పడంతో పరోక్షంగా సమాధానం లభించింది. అయితే ఇదే సమయంలో అధికార పార్టీ నేతల మెప్పుకోసం కొంతమంది అధికారులు, తాత్కాలిక ప్రలోభాలు, ఒత్తిడికి లొంగే అధికారులు ఈ సంస్థల ప్రతిష్ట దిగజార్చుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. సిబిఐ చరిత్ర చూస్తే మాత్రం ఎంతోగొప్పగా ఉంది. స్వాతంత్ర్యం సిద్ధించడానికి ముందే దేశ రాజధాని, కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న ఢిల్లీ అవసరాల నేపథ్యంలో 1946లో సిబిఐ చట్టం రూపొందింది. సిబిఐ ప్రభుత్వ తొత్తు అంటూ పదేపదే రాజకీయ పార్టీలకు చెందిన నేతలు విమర్శలు చేస్తుంటే సామాన్య ప్రజలు నిజమనే నమ్మే ప్రమాదం ఉంది. నిజంగా సిబిఐ పక్షపాతంగాను, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తోందా?అనే ప్రశ్నలకు సమాధానం కావాలంటే సిబిఐ దర్యాప్తు చేస్తున్న కేసుల వివరాలను తెలుసుకోవడం అవసరం. రాజకీయ నేతల కుంభకోణాలు, అధికారుల అవినీతి, నిధుల దుర్వినియోగం వంటి అంశాలపై సిబిఐ వందలాది కేసులను దర్యాప్తు చేస్తోంది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిగా 1948లో జీపులకొనుగోలు సందర్భంగా 80 లక్షల రూపాయల మేరకు కుంభకోణం జరిగినట్టు వచ్చిన ఆరోపణలపైసిబిఐ కేసు నమోదు చేసింది. ఆనాటి నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరిగిన టాయిలెట్స్, బీహార్‌లో జరిగిన గడ్డి కుంభకోణం వరకు అనేక కేసులు నమోదు చేసింది. ఆనాటి నుంచి 1990 వరకు ఏడాదికి ఒకటి రెండు కేసులు నమోదు చేసినా




1990 తర్వాత కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. 2010వ సంవత్సరంలో 17 కేసులు, 2011లో 25 కేసులు, 2012లో 37 కేసులను సిబిఐ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులలో 10 కోట్లరూపాయల విలువైన బొగ్గుగనుల వేలానికి సంబంధించిన కుంభకోణం మొదలుకొని లక్షా 75 కోట్ల రూపాయలకు చెందిన 2జి స్పెక్ట్రమ్ కుంభకోణం, ఇస్రోస్కామ్, హర్యానా ఫారెస్ట్‌స్కామ్, మహారాష్ట్ర స్టాంప్స్ స్కామ్ వంటి అనేక కేసులు ఉన్నాయి. సిబిఐ దర్యాప్తు కొనసాగిస్తున్న లేదా దర్యాప్తు పూర్తి చేసిన కేసులలో పార్లమెంటు సభ్యుడి నుంచి ప్రధానమంత్రి వరకు నిందితులుగా ఉన్నారు. వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా ఉండగా విపి సింగ్‌ను అవినీతి పరునిగా చూపించడం కోసం లకుభాయ్ పాతక్‌తో కలసి కుట్ర చేసినట్టువచ్చిన ఆరోపణపై సిబిఐ దర్యాప్తు చేసి దివంగత ప్రధాన మంత్రి పి.వి నరసింహారావుపై కేసు నమోదు చేసింది. ఆ తర్వాత హై కోర్టులో కేసును కొట్టివేయడం ఈలోగా పి.వి నరసింహారావు చనిపోవడం జరిగింది. పంజాబ్‌లో వ్యవసాయశాఖా మంత్రితోట సింగ్ అధికార దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై సిబిఐ కేసు నమోదు చేయగామంత్రికి కోర్టులో ఏడాది జైలు శిక్ష పడింది. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన శిబుసోరెన్‌పై కూడానేరం రుజువు కావడం శిక్షపడింది. తెహల్కా స్టింగ్ ఆపరేషన్‌లో విలేకరుల నుంచి లక్ష రూపాయలు లంచం తీసుకొంటూ పట్టుబడిన బిజెపి జాతీయ అధ్యక్షునిగా పనిచేసిన బంగారు లక్ష్మణ్‌కు ఏడాదిపాటు జైలు శిక్ష విధించింది. కేసుల చరిత్ర పరిశీలిస్తే వివిధకేసుల్లో నిందితులుగా ఉన్న ముఖ్యమంత్రులైన పార్లమెంటు సభ్యులైనా, కేంద్ర మంత్రులైనా ఎవరినీ అరెస్టు చేయకుండా వదిలిపెట్టిన దాఖలా కనిపించడం లేదు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీనేత వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డితోపాటు పంజాబ్ ముఖ్యమంత్రులుగా చేసిన ప్రతాప్‌సింగ్ బాదల్, ప్రకాశ్‌సింగ్ ఖైరాన్‌లను అక్రమఆస్తుల కేసు విషయంలో అరెస్టు చేసి జైలులో పెట్టింది. అక్రమ ఆస్తులు, ఛీటింగ్, జర్నలిస్టుపై దాడిఅంశాలపై పంజాబ్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన సుఖబీర్ సింగ్ బాదల్‌ను అరెస్టు చేసింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్‌చౌహాన్‌ను ఆదర్శహౌసింగ్ కాలనీ అక్రమాలపై సిబిఐ దర్యాప్తు చేసింది. హవాలా డబ్బు విషయమై కేంద్రమంత్రి బలరామ్ జక్కర్‌పై, ఏసియన్‌గేమ్స్ నిర్వహణలో అక్రమాలపై ఎంపి సురేష్ కల్మాడీ, 2జి స్పెక్ట్రమ్ కేసు విషయంలో కళిమొళి, కేంద్రమంత్రి రాజా, కేంద్ర టెలికమ్యూనికేషన్ మంత్రి సుఖ్‌రామ్, 40వేలకోట్ల విలువైన గ్రాఫ్టమని కుంభకోణంపై జార్ఖండ్ మధుకోడాను, కర్ణాటకముఖ్యమంత్రి యడ్యూరప్ప, మైనింగ్ అక్రమాలపై దర్యాప్తు చేసింది. కర్ణాటక మంత్రి గాలి జనార్ధనరెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి విదర్భసింగ్, గడ్డి కుంభకోణం విషయంలో బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్‌లపై సిబిఐ కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ మాటకొస్తే రాజకీయపార్టీలు, రాజకీయనేతలపైనే కాదు అవినీతి అధికారుల పట్ల కూడా సిబిఐ వ్యూహాత్మకంగానే వ్యవహరిస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా 26 మంది ఐఎఎస్/ఐపిఎస్‌లపై కేసులు దాఖలు అయ్యాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సిబిఐ చివరికి అధికార, ప్రతిపక్షపార్టీలతోపాటు ఇతర రాజకీయపార్టీల బురదలో కూరుకుపోతోందనిపిస్తోంది. దీనికి పరిష్కారం ఏమిటి? సిబిఐ, ఈడి సంస్థల ప్రతిష్ట మసకబారకుండా నిజంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలుగా కొనసాగాలంటే ఎలక్షన్ కమిషన్, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ తరహాలోనే ఈ సంస్థలను కూడా తీర్చిదిద్దడం అవసరం. ఈ విధంగా చేయడం వల్ల ప్రలోభాలకు లొంగే అధికారులను కూడా కట్టుదిట్టం చేయడమే కాకుండా, అధికార పార్టీ చుట్టూ ప్రదిక్షణలు చేయవలసిన అవసరం ఉండదు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇటీవల పదవి విరమణ చేసిన జస్టిస్ రమణ సూచించినట్లుగా ఎలక్షన్ కమిషన్, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్, సిబిఐ, ఇడి సంస్థలను ఒకే గొడుగు కిందకు తీసుకు వచ్చి ఆయా సంస్థలను నిజమైన ప్రజాసంస్థలుగా మార్పు చేయడం ఒక్కటే పరిష్కార మార్గంగా కనిపిస్తోంది. ●

# సకల జీవకోటికి రక్షణ కవచం ఓజోన్‌పొర!

శరీరానికి తగిలిన గాయం త్వరగా మానిపోతుంది కానీ, ప్రకృతికి తగిలే గాయాలు మానిపోవడం అంత ఈజీ కాదని చెప్తున్నారు సైంటిస్టులు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించే చర్యలెన్ని చేపడుతున్నా ఏదో ఒక రూపంలో అది పెరిగిపోతూ వస్తోంది. ఆఖరికి లాక్‌డౌన్ లాంటి చర్యలు కూడా కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించలేకపోయాయి. ఈ కాలుష్యలవల్ల భూమికి రక్షణ కవచంగా ఉండే ఓజోన్‌పొరను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. ఓజోన్‌పొరను తీవ్రంగా దెబ్బతీసే క్లోరోఫ్లోరోకార్బన్ రసాయనాలను ఫ్రిడ్జ్‌లు, విమానాలు, ఏసిల్లో వాడతారు అని దాదాపు 197 దేశాలు నిషేధించాయి. కానీ అది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, పైగా ఇతర కాలుష్య కారకాలవల్ల ఓజోన్ రోజురోజుకి దెబ్బతింటుంది. కొపర్నికస్ ఎట్మాస్ఫియర్ సర్వేప్రకారం 1979 నుంచి పరిశీలిస్తే ఈ ఏడాది 77 శాతం ఓజోన్‌పొర దెబ్బతిందట. ఎంతలా అంటే అంటార్కిటికా ఖండం కంటే వెడల్పైన పొర దెబ్బతిందని సైంటిస్టులు చెప్తున్నారు. 1979తర్వాత ఇంత మొత్తంలో ఓజోన్ పొర దెబ్బతినడం చూస్తున్నామని సిఎఎంఎస్ డైరెక్టర్ హెన్రీ ఫ్యూయెన్ చెప్తున్నారు. ఇది ఇంతకుముందు కంటే 25 శాతం పెరిగిందని చెప్తున్నారు. నిజానికి 2060-70 లోపు ఓజోన్‌పొర

పీలికృష్ణ

తిరిగి పూడ్చుకుంటుందని భావించారు. కానీ 2021 నాటికీ 24 మిలియన్ స్క్వేర్ కిలోమీటర్ల మందం చిల్లుపడింది. ఇదిఅమెరికా కంటే మూడు రెట్లు ఎక్కువ. ఓజోన్‌పొర ఒకే ఏడాదిలో పుంజు



కోలేదు. ఆది మానడానికి చాలా ఏళ్లు పడుతుందని హెన్రీ అంటున్నారు. 1994 నుంచి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 16ను ఇంటర్నేషనల్ డే ఫర్ ది ప్రిజర్వేషన్ ఆఫ్ ది ఓజోన్ లేయర్‌గా గుర్తించి 1995లో ప్రపంచ దేశాలు మాంట్రియల్ ప్రోటోకాలును రూపొందించాయి. అప్పటి నుండిఓజోన్ పరిరక్షణ దినంగా సెప్టెంబరు 16న జరుపుకుంటున్నాం. ఓజోన్ పొర భూ ఉపరితలం నుంచి 11-40 కిలో మీటర్లపైన స్ట్రాటో ఆవరణలో విస్తరించిఉంది. సూర్యుడి నుంచి ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమి మీద పడకుండా కాపాడే రక్షణ కవచాన్నే ఓజోన్‌పొర అంటాం. ఒకవేళ కిరణాలు మన మీద నేరుగా పడటం వల్ల స్కిన్ క్యాన్సర్‌లక్షల మందికి సోకి ప్రాణాంతక అంటువ్యాధులు వస్తాయి. అంతేకాదు మంచు కరగడం వల్ల ముప్పు పొంచి ఉంది. ఓజోన్ పొరను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగావిద్యార్థుల్లో ఈ విషయంపై చక్కటి అవగాహన కల్పించాలి. విద్యార్థి దశలోనే కాలుష్యం గురించి ఎక్కువగా తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రకృతిని యధేచ్ఛగా నాశనం చేస్తూ బాధ్యతారాహిత్యంగా ఉండే రాబోయే వినాశనం మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తుంది. అన్నిదేశాలు ప్రకటనలు ఇవ్వాలి. సినిమాలతో పాటురహదారి వెంబడి, జనసాంద్రత ఎక్కువ ఉన్నచోట హోర్డింగ్‌లు పెట్టి ప్రచారాలు చేయాలి. రోజురోజు కాలుష్యంబారిన పడుతున్న పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే ప్రపంచానికి పెనుముప్పు తప్పదు. కాబట్టిచెట్లను కొత్తగా నాటాలి. అన్నిదేశాలు తప్పనిసరిగా మొక్కల్నినాటి వాటిని పరిక్షించుకోవాలి. ●

# కులాధిపత్య రాజకీయాలు ప్రత్యామ్నాయాన్ని సృష్టించగలవా?



డా॥కత్తి పద్మారావు

భారతదేశంలో అనేక రాజకీయ సమీకరణలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మోడీ ప్రభుత్వంలోని మతోన్మాదానికి వ్యతిరేకంగా, కార్పొరేట్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా బిజెపియేతర రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులంతా ఏకమై, ఒక తృతీయ ఫ్రంట్ రూపొందించాలనే భావనతో అనేక సమావేశాలేస్తున్నారు. అయితే వీళ్లు మోడీకి ప్రత్యామ్నాయంగా వీరు ఏ విషయాన్ని ముందుకుతీసుకెళ్తున్నారన్న విషయం మీద స్పష్టత లేదు. ముఖ్యంగా అంబేద్కర్ రాజకీయాలని వీరు పరిగణనలోకి తీసుకోకుండా వీరు విజయాన్ని పొందలేరు. డా॥బి.ఆర్ అంబేద్కర్ భారత రాజకీయాలను, సిద్ధాంతాలను మొదట ప్రతిపాదించారు. భారత దేశంలో బ్రాహ్మణవాద రాజకీయాలకు మొదటగా ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రణాళికగా తెచ్చారు. 1936 ఆగస్టులో దళిత జాతుల సముద్ధరణకు ఇండిపెండెంట్ లేబర్ పార్టీని ( ఐ.యల్.సి) ఆయన నిర్మించారు. అంబేద్కర్ నిర్మించిన ఇండియన్ లేబర్ పార్టీ 1937లో ముంబాయి ప్రెసిడెన్సీలో కాంగ్రెస్‌కు పటిష్టమైన ప్రతిపక్షంగా వ్యవహరించింది. ఇండియన్ లేబర్ పార్టీని విస్తృతపరచాలనే ఉద్దేశంతో డా॥ అంబేద్కర్ 1942 జులైలో ఆలిండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ (ఎ.ఐ.యస్.సి.ఎఫ్)ను స్థాపించారు. ఆ సందర్భంగా డా॥ అంబేద్కర్ దళితుల సాంఘిక,ఆర్థిక హక్కులను సాధించడానికి వారికి రాజకీయ అధికారం కావాలని ప్రబోధించారు. అంబేద్కర్ 1952 ఎలక్షన్‌కు సన్నద్ధమవుతూ 1951 డిసెంబర్‌లో కేవలం షెడ్యూల్డు క్యాస్ట్ ఫెడరేషన్ మాత్రమే ఎలక్షన్‌లో విజయవంతం కావడం కష్టమని భావించి ఇతర వామపక్ష పార్టీలను పొత్తుకోసం పిలిచారు. అస్పృశ్యతను నివారించే క్రమంలో సామాజిక అసమానతలను రూపుమాపే ముఖ్యసూత్రంపైనఆయన పార్టీల పొత్తును కోరారు. 1962లో విడుదల చేసిన ఆయన ప్రణాళికలోనే ఆయన తన వామపక్ష భావాలను ఆనాడే ప్రకటించారు. భారతీయుడైన ప్రతివాడు ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్యాలను పొందాలని నొక్కి వక్కాణించారు. ప్రతి మనిషికి నిర్భయంతో కూడిన స్వేచ్ఛను సాధించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన ప్రతిపాదించారు. స్వేచ్ఛా,సమానత్వ సౌభ్రాతృత్వాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ ప్రణాళిక అణగదొక్కబడ్డ వారి సాంఘిక సమానత్వాన్ని నొక్కిచెప్పింది. ప్రభుత్వ ఉద్యోగస్తులకు బీమా పథకాన్ని తప్పనిసరిగా అమలు జరపాలని ఆయనకోరారు. ఆయన వామపక్షాలతో పొత్తు పెట్టుకునే విషయంలో కొన్ని సూత్రాలను ముందుకు తెచ్చారు. ముఖ్యంగా హిందూ మహాసభ ఆర్.యస్.యస్‌లతో పొత్తు పెట్టుకోకూడదు. వెనుకబడిన సంఘాలతో సంబంధం ముఖ్యం అని ఆయన ప్రతిపాదించారు. అంబేద్కర్ అభిప్రాయంలో ఒకే ఒక్కకులం అవాస్తవం. కులం బహుసంఖ్యలోనే ఉంటుంది. బ్రాహ్మణ పండితులు మనుస్మృతిని క్రోడీకించారు. బ్రిటిష్ వలసవాదుల కాలంలో జరిగిన ఈ సంకలనం వలన కులం అనేది బ్రాహ్మణీయ సృష్టిని అని తెలియడమే కాక హిందూ సామాజిక ప్రపంచాన్ని గ్రాంట్, మిల్‌ల వంటివారు బ్రాహ్మణాధికృతలోవుండే కుల వ్యవస్థగా విమర్శిస్తుంటే అందరికీ తెలియవచ్చింది. ఇకపోతే డా॥ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్రాలన్నింటికీ ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాల ఉనికిని దెబ్బతీసే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తూ వెళ్తున్నాడు. ఈ రోజు అంతర్గత నియంతృత్వం నడుస్తుంది. దీనికి కారణం రాజ్యాంగాన్ని కేంద్రం ఎప్పటికప్పుడు ఉల్లంఘన చేయాలనే పెద్ద ప్రయత్నం చేస్తుంది. ఇక రాష్ట్రాలకే వస్తే మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌కి ముఖ్యమంత్రి, కెసిఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రి, అంతర్గతంగా హిందువులే. మరి వీరు ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థను ఏమి నిర్మించాలని థర్డ్ ఫ్రంట్ అంటున్నారు? ఎజెండా ఏమిటి? కనీసం ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు దళిత ముఖ్యమంత్రిని అయినా ప్రకటించాల్సి ఉంది. నితీష్‌కుమార్ బుద్ధునైనా నేనే పరిపాలించాలని అంటున్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయి, మొండి చేయి చూపించారు. మమతా బెనర్జీ కుర్చీని వదలనంటుంది. శరద్‌పవార్ ప్రధానమంత్రి, కుర్చీమీద కన్నేసి ఉన్నారు. కేరళ ముఖ్యమంత్రి విజయన్ అతి వృద్ధుడు. ఈ మోడీకి ప్రత్యామ్నాయాన్ని కోరేవారంతా కలిసి దళిత ప్రధానమంత్రిని ప్రకటిస్తే కొంత ఆలోచించడానికి అవకాశం ఉంది. నరేంద్రమోడీ గారు కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టుపెట్టారు. అయితే ఆయా రాష్ట్రాలన్నీ ఎంతో కొంత కార్పొరేట్ ఆధీనంలోనే ఉన్నాయి. అయితే దేశీయ మార్కెట్‌ని సృష్టిస్తాం అని వీరు మాట ఇవ్వగలరా? దేశీయ శ్రామిక సంస్కృతిని పునరుజ్జీవింప చేస్తామనే అజెండా వీరి దగ్గర ఉందా? వీళ్లనోట అంబేద్కర్ అనే మాటే రావడంలేదు. కనీసం నితీష్ కుమార్ కూడా లోహియా అనే మాటను కూడా వీరు వాడటంలేదు. జనాభా నిష్పత్తిని బట్టి భారతదేశంలో సీట్లు ఇస్తామని చెప్పగలరా? జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలలో 51 మంది రెడ్లే గెలిచారు. అవన్నీ కూడా పోటీలో 30 సీట్లు బిసిలవే. ఆయన రెడ్డి రాజ్యాంగాన్ని కొనసాగించడం కోసం నరేంద్ర మోడీకి వత్తాసుగా ఉన్నారు. నిజానికి ఆంధ్ర దేశంలో ఇప్పుడు బి.సి ముఖ్యమంత్రి కావాలి. కానీ ఆయన ఇంకా 21 ఏళ్లు పరిపాలిస్తామని అంటున్నారు. బహుజన మైనార్టీలకు రాజ్యాధికారంలో ఆలోచనలు ప్రజాస్వామ్యవ్యవస్థను నెలకొల్పాలనే ఆశయం వీరికి లేకుండా ప్రత్యామ్నాయ భావజాలం లేకుండా రాజకీయ ఫ్రంట్‌ను ముందుకు తీసుకెళ్లగలరా? ఇకపోతే పార్లమెంట్ నామమాత్రంగానే జరుగుతుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ గతంలో ఉద్ఘాటించినట్లు అసమ్మతిని వ్యక్తీకరించగలిగే హుందా చర్చల ద్వారా చట్టసభల్లో నిర్ణయాలు తీసుకుంటనే ప్రజాస్వామ్యం వాస్తవరూపం దాలుస్తుంది. బిల్లులపై సభ్యుల కూలంకష ప్రతిపక్షాలకు ఉండే అవకాశాలూ కోల్పోతుండటమే ఆందోళన కలిగిస్తోంది. 14, 15 లోక్‌సభలో (2004-14) 193వ నిబంధనకింద వివిధ అంశాలపై 96స్వల్పకాలిక చర్చలు జరిగితే ఆ తరువాత ఏడేళ్లలో అటువంటివి 39 మాత్రమే చోటు చేసుకున్నట్లు అధికారిక సమాచారమే వెల్లడిస్తోంది. ప్రజాప్రాధాన్యం కలిగిన అత్యవసర విషయాలను సభ్యులెవరైనా సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకురావడానికి కాలింగ్ అటెన్షన్ (సీఏ) నోటీసులు అక్కరకొస్తాయి. 14,15 లోక్‌సభల్లో 152సీఏ నోటీసులకు అనుమతి లభిస్తే 2014-21 మధ్య ఆ భాగ్యం దక్కించుకున్నవి కేవలం పదిహేను! సభలో మాట్లాడటానికి సభ్యులందరికీ సమాన అవకాశాలు సమకూరేలా ఏటా సమావేశమయ్యే రోజుల సంఖ్యను పెంచాలనే సహేతుక వాదనలకూ మన్నన దక్కడంలేదు. పార్లమెంటరీ డెమోక్రసీని కాపాడాలంటే తప్పక దళిత బహుజన మైనార్టీ లౌకిక వాదులు సమనిష్పత్తిలో దేశవ్యాప్తంగా పార్లమెంటు సభ్యులుగా గెలవాల్సిన అవసరం ఉంది. అందుకు ఇప్పుడున్న ఈ మతోన్మాద కులోన్మాద పార్టీలవలన కాదు. తప్పక దళిత, బహుజన మైనార్టీలకు లౌకిక వాదులకు రాజ్యాధికారం సమంగా తీసుకొనే సత్తా పార్టీలు ఆవిర్భవించాల్సి ఉంది. భారతదేశంలో నూతన సామాజిక రాజకీయ విప్లవం ఆవిర్భవిస్తుంది. బిజెపియేతర పాలకులు కూడా కులాధిపత్య స్వభావం ఉన్నవాళ్లే. తప్పక దళిత బహుజన మైనార్టీలు, అంబేద్కర్ లోహియా పెరియార్ ఆలో చనలో, సమీకృతమైన కొత్త పార్టీతో, కొత్త ఆలోచనలతో హిందూ సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయంగా సమసమాజ నిర్మాణ కార్యక్రమంతో సందప అందరికీ సమానంగా వచ్చే ప్రభుత్వ నిర్మాణం కోసం దేశం మీద ప్రేమ ఉన్న చైతన్యశక్తులన్నీ ముందుకి నడవాల్సిన సందర్భమే. అంబేద్కర్ రాజకీయ భావజాలాల ఆచరణయే విజయపతాకం. ●

గుంటూరు వార్త



## హెచ్ఐఇఐతో ఏఎన్‌యు ఎంఓయు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు15, ప్రభాతవార్త: వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎల క్ట్రానిక్స్ అండ్ ఇంజనీరింగ్ (హెచ్ఐఇఐ) తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మూడేళ్ళ కాలపరిమితితో ఈ ఎంఓయును చేసుకున్నట్లు వీసి ఆచార్య పి.రాజశేఖర్ తెలిపారు. ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ట్రైనింగ్, వర్క్‌షాపులు, సెమినార్‌లు, నిర్వహించుకునే అవకాశం కలుగుతుంది. అలాగే కోర్సు పూర్తిచేసిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా సంయుక్త కార్యచరణ రూపొందించనున్నట్లు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఇఇఐ విభాగం కోఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## సోషల్ ఇంజనీరింగ్‌పై అధ్యయనం చేయాలి

### - ఇంజనీర్స్‌డే సభలో వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు15, ప్రభాతవార్త: నేటితరం విద్యార్థులు సోషల్ ఇంజనీరింగ్‌పై అధ్యయనం చేయాలని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్‌డేతో పాటు, టీచర్స్‌డే వేడుకలు గురువారం వర్సిటీలో అట్టహాసంగా జరిగాయి. వేడుకలకు ఇంజనీరింగ్






కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్యలోని నైపు ణ్యాలు ప్రపంచానికి ఒక దిక్సూచీగా నిలుస్తాయన్నారు. ఆయనను నేటి తరం యువ ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కేవలం ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకున్నామా, ఏదైనా ఉద్యోగం చేశామా అనే అంశాలను కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా అధ్యయనాలు చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ డిగ్రీ ఉన్న ప్రతీ వ్యక్తి ఇంజనీర్‌అనే అన్నారు. కానీ నైపుణ్యాలు లేని ఇంజనీరింగ్ నిరుపయోగకరమన్నారు. ఈ విషయాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. ఒక విద్యార్థి తాను ఎంచుకున్న రంగంలో రాణిస్తే ఒక రకమైన వృద్ధిఅని తనతో పాటు సమాజాన్ని అభివృద్ధి పరిచేలా చేస్తేనే పరిపూర్ణ వ్యక్తిగా నిలుస్తారన్నారు. మన చదువు సమాజానికి ఉపయోగపడినప్పుడే దానికి సార్థకత చేకూరుతుందన్నారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం తమ ప్రతిభాసామర్థ్యాలను ధారపోసిన మహానుభావునలు స్వరించుకోవాలని అన్నారు. వీసి రాజశేఖర్‌తో కలిసి రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణలు ఇంజనీర్స్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.



## లేజర్ రన్ పోటీల్లో అజిత్ సిన్హా ప్రతిభ

పెదనందిపాడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : పాలపర్రు గ్రామానికి చెందిన అజిత్ సిన్హా నాగులపాడు శ్రీనివాస పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు.ఇటీవల పూణేలో అఖిల భారతస్థాయిలో జరిగిన అండర్-9లేజర్ రన్ తుపాకీ పరుగు పందెం పోటీల్లో బంగారుపతకం సాధించాడు.ఈనెల 22న పోర్చుగల్‌లో జరగనున్న ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీకి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో అజిత్ సిన్హాకు పాఠశాల పూర్వపు కమిటీ అధ్యక్షులు మెరిగల మణికుమార్ ఉపాధ్యక్షుడు పెద్ద రాజశేఖర్ రూ.50వేలు అందజేశారు.పోటీల్లో పాల్గొనేందుకు పోర్చుగల్ వెళ్ళే స్తోమత లేని కారణంగా సహాయం అందజేశారు.పీఈటి సత్యనారాయణ కుమార్డు డాక్టర్ నిఖిలేష్ రూ.5వేలు సాయం అందించారు.

## 18న 'అవగాహన'లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం జీర్ణకోశ సంబంధిత వ్యాధులు,సమస్యలపై సభ ఏర్పాటు చేయబడింది.సెప్టెంబర్ 18వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి కందుల ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.

## కార్మికుల సమస్యలపై కమీషనర్ ఆదేశాలు బుట్టదాఖలు'

గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : కార్మికుల సంక్షేమం కొరకు,వారి సమస్యలు పరిష్కరించాలని మంచి ఉద్దేశ్యంతో వారంలో ప్రతి గురువారం కార్మికుల కొరకు గ్రీవెన్స్‌ను కమీషనర్ కీర్తి చేకూరి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ గ్రీవెన్స్‌లో ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఆ వినతిపత్రం ద్వారా యూనియన్ అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు నగరపాలక సంస్థలో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై వివిధ కార్యాలయాల్లో,పాఠశాలల్లో 84మంది సెక్యూరిటీం 59 మంది, వాచ్‌మెన్స్ 24మంది,వీరుకాక పట్టణ ప్రణాళిక విభాగంలో అక్రమ-ఆక్రమణ నిర్మూలన దళం నందు 14మంది పనిచేస్తున్నారు అని వారికి యూనిఫామ్,పనిముట్లు,రక్షణ పరికరాలు ఇవ్వాలని కోరగా స్పందించిన కమీషనర్ వెంటనే అంచనాలు తయారు చేసి కార్మికులకు కావలసినవి అన్ని ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కానీ ఇంతవరకు ఇంజనీరింగ్ అధికారులు గానీ,పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కానీ కార్మికులకు యూనిఫామ్,పనిముట్లు,రక్షణ పరికరాలు ఇవ్వలేదు.ఈ విషయాన్ని పలుమార్లు ఇంజనీరింగ్,పట్టణ ప్రణాళికాధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ సరైన రీతిలో ఎవరూ స్పందించడము లేదని యూనియన్ అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు ఆవేదన వ్యక్తంచేశారు.కార్మికులకు యూనిఫామ్,పనిముట్లు,రక్షణ పరికరాలు సాధ్యమైనంత త్వరలో ఇవ్వాలని లేని పక్షంలో కమీషనర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని మధుబాబు అన్నారు.

## నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి విశేషకృషి

### -ఆరుద్ర అంక వరప్రసాద్ వర్ధంతి సభలో పోతినేని

మంగళగిరి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆరుద్ర యూత్ ఆధ్వర్యంలో ఆరుద్ర అంకవరప్రసాద్ 8వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆరుద్ర అంకవరప్రసాద్ వర్ధంతి సభకు నియోజకవర్గ నలుమూలల నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు,ఆరుద్ర అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వర్ధంతి సభలో సభాధ్యక్షుడిగా,నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లా డుతూ. .తెలుగుదేశం పార్టీలో అంచెలం చెలుగా స్వయంకృషితో నాయ కుడిగా ఎదిగి,అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ చేసిన వ్యక్తి ఆరుద్ర అంకవ రప్రసాద్ అని కొనియా డారు.కార్యకర్తలకు గానీ,ప్రజలకు కానీ కష్టం,ఇబ్బందులు వస్తే, అన్ని తానై సమస్య తీరేంత వరకు వెన్నంటి వుండి,ధైర్యం చెప్పిన నాయకుడు ఆరుద్ర అన్నారు. పోతినేని శ్రీనివాస రావు మాట్లా డుతూ మంగళగిరి పట్టణ



తెలుగు యువత నాయకు డిగా, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షునిగా నియోజ కవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేసిన వ్యక్తి ఆరుద్ర అంకవరప్రసాద్ అన్నా రు.2024లో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించి,ఆరుద్ర అంకవరప్రసాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు,మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి వీరవెంకట సత్యనారాయణ,గోవాడ దుర్గారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ ,మల్లవరపు వెంకటరావు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదే పిచ్చిరెడ్డి,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు ఓలేటి రాము,రాష్ట్ర బిసి ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు,మద్దిరాల గంగాధర్,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ మజీద్,తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు,తాడేపల్లి మండల కమిటీ అధ్యక్షుడు అమరా సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు,అధికార ప్రతినిధి వెలగపాటి విలియం,పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు ఆరుద్ర సధాశివరావు,మహ్మద్ ఇబ్రహీం,మంచిలపొడి వైష్ణవి,దిండ్ల సత్యానందం,మున్నంగి శివశేషయ్య,సార్ మేకల మాధవి,బెజ్జం రామకృష్ణ,జంగాల సాంబశివరావు,కొమ్మా లవ్‌కుమార్,బైరబోయిన శ్రీనివాసరావు,నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జీ గోవాడ రవి,ఆరుద్ర సత్యం,నూతలపాటి రాజా,దేశపోయిన సురేష్,ఆరుద్ర బాజీ ఆరుద్ర,అంకవరప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు.

శంకర్ విలాస్ సెంటర్ రోడ్డులో పచ్చదనం



## క్లీన్, గ్రీన్

పచ్చదనంతో లాలుపురం రోడ్డు



# గుంటూరు సిటీ

గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : గుంటూరు నగరాన్ని పర్యావరణహితంగా,స్వచ్ఛతతో కూడిన ఆకుపచ్చని నగరంగా మార్చుకోవడానికి ప్రత్యేక కృషిచేస్తున్నామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న హరిత నగరాల్లో భాగంగా ఏపి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ (ఏపిజిబిసి) ద్వారా గుంటూరు నగరంలో రూ.5.65 కోట్లతో 57కిమీ సెంట్రల్ మీడియన్స్,రోడ్డుపక్కన మార్జిన్స్‌లో పచ్చదనం పెంపుకు,నగరంలోని 15ఐలాండ్స్‌లో రూ.19లక్షలతో 1266 చదరపు మీటర్ల గడ్డిలాన్,వివిధ రకాలైన పూల (పొట్టిజాతి షర్బ్) మొక్కను నాటేందుకు,అలాగే నగరంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రధాన ఎంట్రీ పాయింట్స్ లో,సెంట్రల్ మీడియన్స్,వంతెనలు,ప్రభుత్వ కార్యాల యాల గోడలకు 5820 చదరపు మీటర్ల వాల్ ఆర్ట్ చేయడానికి రూ.45.62లక్షలు కేటాయించామని పేర్కొనా న్నారు.నగరంలోని పార్కుల్లో,నగరపాలక సంస్థ ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.నగరంలో చేపట్టిన పచ్చదనం,సుందరీకరణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని,త్వరలో పనులు ప్రారంభించి,ఈ ఏడాది డిశంబర్ నాటికి పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు.అలాగే నగరంలో కొరిటెపాడు పార్కు,ఆర్టీసీ కాలనీ,షాప్ ఎంప్లాయిస్ కాలనీ,లాల్‌జాన్ భాష పార్కు,ఎస్‌విఎన్ కాలనీ,శ్యామలనగర్,కృష్ణనగర్ పార్కుల్లో పచ్చదనం పెంపుకోసం మొక్కలు,లాన్,పిల్లల ప్లే ఎక్విప్‌మెంట్,ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామన్నారు.అలాగే ప్రధానమైన మానస సరోవరం పార్కు అభివృద్ధికి ఎక్స్‌పెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (ఈఓఐ) ని పిలవడం జరిగిందని,గాంధీ పార్కు అభివృద్ధి పనుల్లో భాగంగా ఇప్పటికే లెవలింగ్,అంతర్గత పైప్ లైన్ల ఏర్పాటు జరిగాయని,త్వరలో అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగరంలో సెంట్రల్ మీడియన్స్,రోడ్ మార్జిన్లు,ట్రాఫిక్ ఐలాండ్‌లో వివిధ రకాలైన పూల మొక్కలతో అభివృద్ధి చేయడం వలన ప్రధాన రహదారుల్లో ఆహ్లాదకరమైన పచ్చదనంను పెంపొందించుట,వాహన కాలుష్యాన్ని నియంత్రించి,ప్రజలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు.

### 3రాజధానుల ప్రకటన విరమించుకోవాలి

## కొల్లూరులో మహాపాదయాత్రకు ప్రజల ఘనస్వాగతం

కొల్లూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: అమరావతి రాజధానే కోరుతూ చేపట్టిన మహా పాదయాత్రకు కొల్లూరులో ఘనస్వాగతం లభించింది.. అమరావతి నుంచి అరసవల్లి మహాపాదయాత్రకు గురువారం కొల్లూరులో జేజేలు పలికారు. మండలంలోని మొసలిపాడు వద్ద వేమూరు నియోజకవర్గం ప్రజానీకం బ్రహ్మరథం పట్టారు.. మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో అడుగడుగునా రాజధాని రైతుల పాదయాత్రకు మద్దతు







లభించింది.. మొసలిపాడు నుంచి కొల్లూరు బస్టాండ్ సెంటర్ వదరకు మహాపాదయాత్ర కొనసాగింది.. ఈయాత్రలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రేపల్లెమాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, కృష్ణాపశ్చిమ డెల్టా కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మాజీ ఎంపిపి డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్ పాల్గొన్నారు. మూడు రాజదానుల ప్రకటనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, రాజ్యంగాన్ని అవహేళన చేసే విధంగా వైకాపా మంత్రులు, అసెంబ్లీ స్పీకర్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు..మండల పరిధిలోని మొసలిపాడు , క్రాప, రావికంపాడు, మెయిన్ రోడ్డు వద్ద మహిళలు, యువకులు, రైతులు పూలమాలలలో ఘనస్వాగతం పలికారు. ఈ మహా పాదయాత్రలో మండలంలోని రైతులు, యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.. మొసలిపాడు గ్రామ రైతులు యాభై వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ పాదయాత్రకు వైకాపా మినహా అన్నిపార్టీలు మద్దుతు తెలిపాయి.

## ఇంజినీరింగ్ వృత్తి బాధ్యతాయుతమైంది

గుంటూరు రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్తః వైద్య వృత్తిలాగే ఇంజనీరింగ్ వృత్తి కూడా ఎంతో బాధ్యతాయుతమైనదని ఇన్ఫోకాస్ టెక్నాలజీస్ ప్రై.లి సంస్థ సీనియర్ డైరెక్టర్ మకుటం శివ అన్నారు. గుంటూరు నగర శివారు పెదపలకలూరు విజ్ఞాన్ నిరుల ఇంజినీరింగ్ కళాశాల్లో గురువారం ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి శివ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలితరం గొప్ప ఇంజినీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలని సూచిం చారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ యువ ఇంజినీర్లు సామాజిక స్పృహతో మంచి ఆవిష్కరణలు చేపట్టాలని కోరారు. అనంతరం అతిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇన్ఫోకాస్ సంస్థ సీనియర్ డైరెక్టర్ నల్లపనేని మాధురి, ప్రిన్సిపల్ పాతూరి రాధిక, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనూరాధ తదితరులు పాల్గొన్నారు. సదస్సులో ఐటీ విభాగం విద్యార్థిని విష్ణుప్రియ చేసిన కర్రసాము ఆకట్టుకొంది. చివరగా వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.




## భవనం నుంచి పడి యువతి మృతి

గుంటూరు క్రైం, సెప్టెంబరు 15, ప్రభాతవార్తః ప్రమాదవశాత్తూ దాబా 3వ అంతస్థు పైనుంచి కింద పడి రేవతి(28) అనే యువతి మృతి చెందినది. పోలీసుల కథనం ప్రకారం... ఈమె గత కొన్ని రోజులుగా అరండల్‌పేట 8వ లైనులోని అమ్ములు లేడీస్ హాస్టల్లో ఉంటూ బ్రాడీపేటలోని ఒక హోటల్లో పనిచేస్తోంది. బుధవారం రాత్రి 10 గంటలసమయంలో పిట్టగోడ మీద కూర్చొని భోజనం చేస్తూ వెనక్కి పడిపోయింది. సంఘటనలో తలకు బలమైన గాయం కావడంతో ఆమె అక్కడే మృతి చెందినది. విషయం తెలిసినవెంటనే అరండల్‌పేట పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి ప్రమాదతీరుతెన్నులను పరిశీలించారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లను నిశితంగా గమనించారు. అరండల్‌పేట సీఐ రామానాయక్ సూచన మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవ శాత్తూ కింద పడిందా? లేక ఆత్మహత్యా? అనే కోణంలో దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెలుగు యువత నాయకుల అరెస్ట్



గుంటూరు రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్తః జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని సచివాలయం వద్ద ఆందోళన చేపట్టిన తెలుగు యువత నాయకులను గురువారం పోలీసులుఅరెస్ట్ చేశారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బ్రహ్మం, తెలుగు యువత నాయకులు గంగయ్య, రామకృష్ణ, వెంకట్రావు, శ్రీనులతో పాటుగా మరొక 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని నల్లపాడు స్టేషన్‌కు తరలించారు. వెంటనే రాష్ట్ర తెలుగు యువత నాయకులు మల్లి, తెదేపా రాష్ట్ర నాయకులు కసుకుర్తి హనుమంతరావు, సుఖవాసి శ్రీనివాసరావు, విభిన్నప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోటేశ్వరరావు తదితరులు స్టేషన్‌కు వచ్చి పోలీసులతో మాట్లాడారు. వెంటనే వారిని స్వంత పూచీ కత్తుపై పోలీసులు విడుదల చేశారు.

## లక్ష్మీనరసయ్యకు మహాకవి జాషువా పురస్కారం



గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : సాహితీ విమర్శకుల దళిత బహుజన ఉద్యమ సాహిత్యాన్ని పతాకస్థాయికి తీసుకెళ్ళిన గుంటూరు లక్ష్మీనరసయ్యకు మహాకవి గుర్రం జాషువా పురస్కారాన్ని అందజేయనున్నట్లు జాషువా కళాపీఠం అధ్యక్షుడు ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు.కవి,కళాకారుడు,సాహితీ విమర్శకుడు అయిన లక్ష్మీనరసయ్య పలు సాహిత్య విమర్శనాత్మక గ్రంధాలు రచించి పేరొందారన్నారు.ఈనెల 25సాయంత్రం శ్రీ వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో పురస్కారాన్ని లక్ష్మీనరసయ్యకు అందించి సత్కరిస్తామని తెలిపారు.



## సైబర్ నేరగాళ్లు కేవైసి పేరుతో కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారు

**బాపట్లరూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు కేవైసి పేరుతో కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కస్టమర్ఐడి, పిన్, ఓటిపి మొదలైన ఆర్థిక వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ ఇతరులతో పంచుకోవద్దన్నారు. కేవైసి అప్డేషన్ పేరుతో వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని సూచించారు. కేవైసి అప్డేట్‌లో చూస్తున్నాం అని ఫోన్‌లు వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు హెడ్ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామని, కేవైసి వివరాలు అప్‌డేట్ చేయాలని లేకపోతే బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయని చెపే ్ప మాటలను నమ్మవద్దన్నారు. మీ వివరాలను ఎట్టి పరిస్థితుల్లో తెలియజేయవద్దని ఆయన తెలిపారు. ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని అక్కడ ఉన్న లింక్ క్లిక్ చేస్తే మీ డేటా మొత్తం నేరగాళ్ళ చేతుల్లోకి వెళ్ళిపోతుందన్నారు. కేవైసి పేరుతో మెసేజ్‌లు వస్తే వాటిని క్లిక్ చేయకుండా వదిలివేయాలన్నారు. అటువంటి మెసేజ్‌లు తరచూ వస్తుంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఒకవేళ మోసపోయి నగదు పోగోట్టుకుంగే హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రై రిపోర్టింగ్ పోర్టర్‌లో పిర్యాదు చేయాలని ఆయన తెలియజేసారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

## వేలంపాటలో రూ.63వేలకు రెండు ద్విచక్రవాహనాలు స్వంతం

**రేపల్లె, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** రెపల్లె సెబ్ స్టేషన్ పరిదిలో అక్రమద ్యం తరలింపు కేసులో పట్టబడ్డ 6 ద్విచక్రవాహనాలకు గురువారం స్టేషన్ అవరణలో బహిరంగా వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పాటదారులు పలువురు పాల్గొని రెండువాహనాలు రూ. 63వేలకు దక్కించుకున్నారు. వీటికి 14 శాతం అధిక ధర లబిస్తుందని ప్రభుత్వానికి రూ. 71వేల689 చలనా రూపంలో జమ చేశామని సిఐ లీనా తెలిపారు.

## మరెన్నో సేవా కార్యక్రమాలునిర్వహించాలి

**బాపట్లరూరల్,, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** అపదలో ఉన్న పేదలకు సహాయసహాకారాలు అందించాలనే అలోచనతో ఫ్రెండ్ ్స అదర్శ ఆర్గనైజేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో సంతోషదాయకమని పట్టణ సిఐ పి. కృష్ణయ్య అన్నారు. స్థానిక పట్టణ పోలీసు



స్టేషన్‌లో గురువారం అదర్శ ఆర్గనైజేషన్ సభ్యులకు పట్టణ సిఐ కృష్ణయ్య నగదు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపదలోఉన్నపేదలకు మెమున్నామంటూ ముందస్తు సహాయాన్ని అందిస్తున్న ఫ్రెండ్స్ అదర్శ యూత్ అర్గనైజేషన్ లో తాను కూడా సభ్యునిగా కొనసాగుతున్నామన్నారు. తమ వంతుగా అర్గనైజేషన్‌కు రూ. 5వేల రూపాయాలు అందించినట్లు ఆయన తెలియజేసారు. రానున్నరోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చెపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆర్గనైషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాస రావు, అధ్యక్షులు బంర్డిడ్డి గోపి, ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్బారావు, చల్లా శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష ,ట్రెజరర్ సువర్ణరాజు, సభ్యులు రమేష్, దాసు, నాగరాజు, గోపి, కిషోర్ పాల్గొన్నారు.

## పన్నుల మోతతో ప్రజల బేజారు

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పన్నుల బాదుడుతో ప్రజలు బేజారెత్తుతున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధి మన్నవ గ్రామంలో గురువారం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నోఆ అనంతరం ప్రతి ఒక్కరూ ఆర్థికంగా చితికిపోయారని, అలాంటి వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం వివిధ



రకాల పన్నుల మోతతో ఇబ్బందుల పాల్జేస్తుందన్నారు. ఐదేళ్ళ టీడీపి పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడేలా ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలను పెంచలేదన్నారు. కానీ జగన్‌రెడ్డి మాత్రం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏకంగా ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రూ. 16,611కోట్ల భారం వేశారన్నారు. నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న స్పందనతో నరే ంద్రకుమార్ ఉత్సాహంగా అభిమానులను పలకరించారు. ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలని, అందుకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, నాయకులు ఆకుల సాంబశివరావు, మాదల వెంకటేశ్వరరావు, తోట ప్రసాద్, మొవ్వా వెంకటకృష్ణ, చలమశెట్టి సీతారామయ్య, మండవ గౌతమ్, ఆరె వరప్రసాద్, గరిగంటి సాయిబాబు, ఎద్దు సోంబాబు, పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, బుడ్డా బీరయ్య పాల్గొన్నారు.

## ఇష్టపడి ప్రయోగాలు చేయండి

**- సైంటిస్ట్, పద్మశ్రీ డాక్టర్ బులుసు లక్ష్మణ దీక్షితులు**

**పొన్నూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** విద్యార్థులందరూ ఇష్టపడి ప్రయోగాలు చేయాలని హైదరాబాద్‌లోని ఇస్రో ఎన్ఆర్ఎస్‌సీ మాజీ డైరెక్టర్, సైంటిస్ట్, పద్మశ్రీ డాక్టర్ బులుసు లక్ష్మణ దీక్షితులు అన్నారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం ప్రఖ్యాత ఇంజనీరు, భారత రత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇస్రో మాజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణ దీక్షితులు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో ప్రయోగాలు చేయడం వల్ల సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజనీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఇంజనీరింగ్ విద్యార్థులంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని సరికొత్త టెక్నాలజీలను ఆవిష్కరించాలన్నారు. అప్పుడే మోక్షగుండం విశ్వేశ్వయ్య కన్న కలలు, ఆశయాలు సాకారమవుతాయన్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్...ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజనీర్ల పాత్రే ఎక్కువగా ఉటుందన్నారు. మరో అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కొత్త కోర్సులు నేర్చుకుంటూ ఉండాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికొచ్చే ఆలోచనలలో ఒక్కటైనా ఆచరణలోనికి తీసుకురాగలగితే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. విద్యార్థులందరూ వారి ఆలోచనలను స్టార్టప్స్‌గానో, కంపెనీలతో అసోసియేట్ అవ్వడమో చేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. భారతీయ ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచ దేశాలను శాసించే సదావకాశం మన ముంగిట ఉంటుందన్నారు. ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్,, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## విజయదశమి ఉత్సవాలను విజయవంతం చేయండి

**- బ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు పివిఎస్ఎస్‌వి ప్రసాద్**

**పొన్నూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** పట్టణ పరిధి బ్రాహ్మణ బజారులోని శ్రీశ్రీశ్రీ శంకరాచార్య సన్నిధి-గాయత్రీ మందిరంలో ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు జరిగే దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని బ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ కోరారు. వచ్చే నెల 2వ తేదీన సరస్వతిపూజ, 3న దుర్గాష్టమి, 4న మహార్నవమి, 5న విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. అదే రోజు సాయంత్రం శమీపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఉదయం 10గంటలకు సహస్రనామ కుంకుమార్చన, నీరాజనము, మంత్ర పుష్ప కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా పూజలు నిర్వహించుకోదలచినవారు దేవాలయంలో ముందుగా పేర్లు నమోదు చేసుకొని అందుకు సంబంధించిన రుసుమును చెల్లించి రశీదు పొందాలని ప్రసాద్ కోరారు

# రైతు సంక్షేమం దేశానికి చాలా ముఖ్యమైనది

**-రైతులకు సేవలు అందించడంలో అచార్యఎన్‌జిరంగా విశ్వవిద్యాలయం ముందుంటుంది**

**-దేశంలోనే ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 11 స్థానంలో ఉంది**

**బాపట్ల, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే దేశానికి చాల ముఖ్యమైనదని, రైతులకు అధునిక సేవలు అదించటంలో అచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ముదుంటుందని రాష్ట్ర గవర్నర్, వ్యవసాయ విశ్వవిద్యాలయ చాన్స్‌లర్ బిశ్వభూషన్ హరిచందన్ తెలిపారు. ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 54వ వార్షిక స్నాతకోత్సవ కార్యక్రమాన్ని గురువారం రాష్ట్ర గవర్నర్, వ్యవసాయ విశ్వవిద్యాలయ చాన్స్‌లర్ బిశ్వభూషన్ హరిచందన్ వర్చువల్











ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 54వ వార్షిక స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న నితిఅయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేష్ చంద్ ,వర్చువల్ విధానం ద్వారా స్నాతకోత్సవ కార్యక్రమంలో మట్లాడుతున్న రాష్ట్ర గవర్నర్, వ్యవసాయ విశ్వవిద్యాలయ చాన్స్‌లర్ బిశ్వభూషన్ హరిచందన్, విద్యార్థులకు డీగ్రీ సర్టిఫికెట్‌లను అందిస్తున్న నితిఅయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేష్ చంద్, విశ్వవిద్యాలయ విసి విష్ణువర్ధన్‌రెడ్డి,

విధానం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ సర్టిఫికెట్‌లను అందుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. దేశంయెక్క శ్రేయస్సు వ్యవసాయం యెక్క శ్రేయస్సు పైనే అధారపడి ఉంటుందన్నారు. ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్యాభోదన ,పరిశోధన, విస్తరణ సేవలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాయన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విషేషంగా కృషి చేస్తుందన్నారు. ఇటివలన మన దేశ ప్రధాని నరేంద్రమోడి దేశవ్యాప్తంగా 100 మెడ్ ఇన్ ఇండియా అగ్రికల్చరల్ డ్రోన్‌లను ప్రారంబించారన్నారు. డ్రోన్‌ల వినియోగంలో దేశంలోని అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాల కంటే ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ముందజలో ఉందన్నారు. స్థానిక బాపట్ల వ్యవసాయ కళాశాలలోని బివినాథ్ అడిటోరియంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నితిఅయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేష్ చంద్ మాట్లాడుతూ దేశంలోని 74 వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో అత్యుత్తమ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా అచార్యఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గత రెండు సంవత్సరాల క్రితం 31వ స్థానంలో ఉందేదన్నారు. వ్యవసాయ విశ్వవిదా ్యలయం శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు విస్తరణ సేవలు, విద్యార్థులు కనపర్చిన ప్రతిభకు గానూ వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశంలో 11 స్థానంలో నిలించిందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 6 పెటెంట్లు సాధించటం జరిగిందన్నారు. వరిలో అచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపోందించిన వంగడాల వలన జాతీయ ఉత్పత్తి విలువ రూ. 1లక్ష కోట్లను సమకూరుస్తుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్లను వినియోగించే పరిశోధనలలో మన దేశంలో అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలకంటే ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అందరి కంటే ముందు ఉందన్నారు. వరి, వేరుశనగ పప్పు దాన్యాలలో ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం రూపోందించిన వంగడాలు దేశంలో అధిక విస్తర్ణలో సాగుచేస్తున్నారన్నారు. భారత దేశ సా ్వతంత్రం అనంతరం స్థాపించబడిన మొట్టమొదటి వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఒకటి ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అని అన్నారు. 1960 లో ప్రారంభమైన హరిత విప్లవంలో ఈ విశ్వవిద్యాలయం ఎంతో ప్రముఖ పాత్ర ఫోషించిందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో 56 వంగడాలు రూపొందించ బడి జాతియ, రాష్టస్థాయలో విడుదల గావించటం గర్వకారణమన్నారు. దేశ ప్రజల అహార భద్రతతో పాటు ఫోషణ భద్రతను దృష్టిలో ఉంచుకుని జింక్, ఐరన్ చే పటిష్ట పర్చబడిన రాగి వంగడాలను విడుదల చేసి జాతికి అంకితం చేయడం సంతోషదాయకమన్నారు. 2021-22 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తలసరి అదాయం రూ. 2,07,771 రూపాయలు కాగా బారత దేశ తలసరి అదాయం రూ. 1,49,848 రూపాయలు మాత్రమే ఉందన్నారు. ఇది రాష్ట్ర ఆర్థిక ప్రగతిని సూచిస్తుందని దీనిలో వ్యవసాయం పా త్ర ఎంతో ఉందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో 44వేల హెక్టార్లలో వరి పంట పండిస్తే ఒక్క ఎపిలో 24లక్షల హెక్టార్లలలో వరి పంట పండిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బిపిటి వరి వంగడాలు, సాంబమసూరి వంగడాలను బాపట్ల వ్యవసాయ కళాశాల ద్వారా రూపకల్పన చేశారన్నారు. దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా బాపట్ల ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మంచి పేరు ఉందన్నారు, రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనేక పరిశోధలను చేసి రైతులకు అద్దుంగా నిలస్తుందన్నారు. ప్రభుత్వ విస్తరణ, ఉపాధి తగ్గుతున్న తరుణంలో ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన సాంకేతికతను, నిపుణత కల్గిన మానవ వనరులను అందిపుచ్చుకోవడానికి, ఉపాధికి ప్రైవేటు సెక్టార్ సహాకారం తీసుకోవడం ఎంతైనా ఉందన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చెపట్టిందన్నారు.

ఆ ంధ్ర ప్రదేశ్ రా ష్ట్ర విజయాలలో ఇప్పటి వరకు చెరుకొని రైతు సమూహాలను డిజిటల్ సాంకేతికి పంరగా చేరుకోవడంలో రైతు భరోసా కేంద్రాలు ,సమగ్ర ప్రసార కేంద్రం ఎంతగానో తోడ్పడ్డాయన్నారు. వ్యవసాయ వృద్ధి వ్యవసాయ విద్యార్థులకు అనేక అవకాశాలు అందిపుచ్చుకునేలా చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ రంగంలో కంటే ప్రవేటు రంగంలోనే అదిక అవకాశాలు ఉంటాయి కాబట్టి వ్యయసాయ రంగానికి వాణిజ్యరూపం ఇవ్వాలన్నారు. డీగ్రీ పట్టా పుచ్చుకున్న ప్రతి విద్యార్థి సమాజ శ్రేయస్సుకు ఎంతో బాధ్యతతో మెలుగుతూ విశ్వవిద్యాలయ ప్రతిష్ట ను పెంపోందించేలా వివిధ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకుని సమాజానికి తమ వంతు సేవలను బాధ్యతతో అందించాలన్నారు. అనంతరం ఈస్నాతకోత్సవంలో 727 అండర్ గ్రాడ్యుయేట్, 102పోస్టు గ్రాడ్యుయేట్స్, 40మంది పిహెచ్‌డి, మొత్తం 869 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డీగ్రీ సర్టిఫికెట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ జి. రామచంద్రరావు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం చేయాలి

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు**

**పొన్నూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** సాంస్కృతిక రాజధాని విజయవాడలో నిర్వహించతలపెట్టిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను విజవయంతంగా నిర్వహించాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు సూచించారు. ఈ నెల 19,20వ తేదీలలో నిర్వహించే సాంస్కృతిక



జాతీయ సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు తదితరులు

ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. కళలను, కళాకారులను ప్రోత ్సహించేందుకే జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సాహిత్యాభిమానులు, సాంస్కృతిక అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ జముల పూర్ణమ్మ, మల్లెతీగ కలిమిశ్రీ సంస్థ కార్యదర్శి రవికుమార్, గెజిటెడ్ లైబ్రేరియన్ నాగరాజు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్స్‌లో ఫ్రెషర్స్ డే

**పొన్నూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే వేడుకను వైభవంగా నిర్వహించారు. ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ద స్టోరీ ఆఫ్ బ్యూటిఫుల్ గర్ల్ సినిమా యూనిట్ కూడా సందడి చేసింది. విజ్ఞాన్స్ పూర్వ విద్యార్థి, సినిమా హీరో నిహాల్ కోదాటి, హీరోయిన్ ద్రిషిక చాందర్, డైరెక్టర్ రవిప్రకాష్ బోడపాటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సినిమా హీరో నిహాల్ కోదాటి మాట్లాడుతూ వచ్చే నెల 21న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. విద్యార్థులందరూ ద స్టోరీ





ఆఫ్ బ్యూటిఫుల్ గర్ల్ సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని విద్యార్థులను కోరారు. ఇదే యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేసిన నేను....ఈ రోజు సినిమా హీరో అయి మీ ముందుకు వచ్చి మాట్లాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా సినిమా ప్రేక్షక దేవుళ్ళను తప్పకుండా అలరిస్తుందని చెప్పారు. అనంతరం సినిమా యూనిట్ సభ్యులు విద్యార్థులతో కలిసి నృత్యం చేయడంతో పాటు సెల్ఫీలు దిగారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆలోచనలు, జ్ఞానానిన సహచర విద్యార్థులతో పంచుకుంటే అంతకుమించిన గొప్ప అధ్యయనం మరోటి ఉండదని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని అందుకునేందుకు పరుగిడాలని చెప్పారు.

**కట్టిపడేసిన సాంస్కృతిక కార్యక్రమాలు:** ఫ్రెషర్స్ డే సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆటపాటలు, సంగీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది.

## విఆర్వోలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

**- తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్**

**పొన్నూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** విఆర్వోలు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్నాధ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన విఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయాలు, మీసేవల ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత సమయం



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్ తదితరులు

లోపు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించిన భవనాల నిర్మాణానికి ప్రభుత్వభూములను గుర్తించాలన్నారు. భూమిశిస్తు పూర్తిస్థాయిలో చెల్లించే విధంగా రైతులను చైతన్యవంతులను చేయాలన్నారు. త్వరలో ప్రారంభమయ్యే రీసర్వేకి కూడా విఆర్వోలు సిద్ధంగా ఉండాలన్నారు. రైతులకు సంబంధించి ప్రస్తుతం ఈక్రాప్ బుకింగ్ జరుగుతుందని, వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనందరావు, విఆర్వోలు పాల్గొన్నారు

## భావి ఇంజనీర్లకు విశ్వేశ్వరయ్య ఆదర్శం

**పొన్నూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని ముందకు వెళ్ళాలని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి చెప్పారు. ఇంజనీర్స్‌డేని గురువారం చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరయ్య



విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కళాశాల యాజమాన్యం తదితరులు

చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ముప్పాళ్ళ జనార్దన్ అధ్యక్షతన జరిగిన సభలో చౌదరి మాట్లాడుతూ భావి ఇంజనీర్లు అంకితభావంతో దేశాభ్యున్నతికి కృషి చేయాలన్నారు. అన్ని రంగాల ఇంజనీర్ల పనితీరుపై దేశ భవిష్యత్తు ఆధాపడి ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, డిప్లమో ప్రిన్సిపాల్ దూళ్ళ శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగ్దేవి కళాశాల విద్యార్థినికి నంది అవార్డు

**నరసరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** వాగ్ధేవి జూనియర్ కళాశాలకు చెందిన కపలవాయి స్నేహలత నంది అవార్డును సాధించారు. ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతీ పరిషత్ భవనంలో ది నేషన్స్



నంది అవార్డును సాధించిన విద్యార్థిని స్నేహలతను అభినందిస్తున్న డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, కృష్ణకిషోర్, కృష్ణారావు తదితరులు

అవార్డు - 2022 అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రదర్శనలో స్నేహలత కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. దాదాపు 120 మంది ప్రదర్శనకు హాజరయ్యారు. నరసరావుపేట నుండి పాల్గొన్న వాగ్ధేవి విద్యార్థిని స్నేహలత మంచి ప్రతిభను కనపరిచారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో మొదటి స్థానంలో నిలిచారు. అవార్డు రావడానికి కృషి చేసిన వెంకట్‌ను ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, కృష్ణకిషోర్, ఓగూరి నాగేశ్వరరావు, సూదా సురేష్‌బాబులు అభినందించారు.

# బజాజ్ సంస్థ ఆధ్వర్యంలో అందుబాటులోకి నూతన వాహనం

**నరసరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** పట్టణంలోని సిద్ధి వినాయక బజార్ షోరూంలో గురువారం నూతన మోడల్ వాహనాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సి.హెచ్.నరసింహారావు మార్కెట్‌లోకి విడుదల చేశారు. కొత్త బజాజ్ సిటి 125 ఎక్స్ బైక్ అత్యుత్తమ పనితీరును కనపరుస్తుందన్నారు. అదే విధంగా ఎక్కువ కాలం మన్నికగా ఉంటుందన్నారు. ఒక లీటరుకు 60 నుండి 65 కిలో మీటర్ల మైలేజ్ వస్తుందని బజాజ్ షోరూమ్ ప్రతినిధులు తెలిపారు. వాహనం ధర రూ.71,392ల నుండి ప్రారంభం అవుతుందని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.

# భార్య కనిపించడం లేదని భర్త ఫిర్యాదు

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** తన భార్య కనిపించడం లేదంటూ భర్త వెంకటేష్ గురువారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ ఎస్.ఐ.నిమ్మకూరి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన మారాసి వెంకటేష్, ఆయన భార్య భాగ్యలక్ష్మిలకు 13 ఏళ్ళ క్రితం వివాహమైంది. వీరి జీవనం ఇప్పటివరకు సాఫీగా సాగింది. అయితే గత కొద్ది రోజులుగా భార్యభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడటంతో భాగ్యలక్ష్మి ఇంటి నుండి వెళ్ళిపోయింది. అయితే వీరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. పాపను స్కూల్లో దించివస్తానని ఈ నెల 13వతేదీన ఇంటి నుండి వెళ్ళిన భాగ్యలక్ష్మి ఎంతసేపటికీ రాకపోవడంతో భర్త బంధువులను, అత్తింటివారిని విచారించినా భాగ్యలక్ష్మి ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్.ఐ.వెంకటేశ్వరరావు తెలియజేశారు. భర్త వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.



భాగ్యలక్ష్మి (ఫైల్ ఫోటో)

# ఈశ్వర్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

**నరసరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య 161వ జయంతిని గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఏపిఎస్‌పిడిసిఎల్ మాజీ డైరెక్టర్ రాధాకృష్ణ, ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మైసూర్ దివాన్‌గా సేవలందించారని తెలిపారు. ఇంజనీరింగ్ వ్యవస్థలో ఆయన పితామహుడని తెలిపారు. అత్యంత కష్టమైన ప్రాజెక్ట్‌లను ఆయన తన సమయ స్ఫూర్తితో పూర్తి చేయగలిగారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఇసి కళాశాలలో ఇంజనీర్స్ డే

**నరసరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డి.సునీల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిటిఓ టి.కె.పరందామిరెడ్డి విద్యార్థులకు విశ్వేశ్వరయ్య ఆదర్శ జీవితాన్ని గురించి వివరించారు. అదే విధంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజాన్‌లు గౌరవ వేతనం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**నరసరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లాలోని పట్టణాలు, గ్రామాలలో మసీదులలో ప్రార్థనలు చేసే ఇమామ్, మౌజాన్‌లు గౌరవ వేతనం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ గురువారం విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30వ తేదీలోపు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్‌కు సంబంధిత పత్రాలు అందించాలన్నారు. మసీదు ఫోటో, ఫారం-1, మసీదు ప్లాన్, ధృవపత్రం, మసీదు పేరుతో జాయింట్ ఎకౌంట్, మసీదు పేరుతో ఉన్న పాన్ కార్డు, ప్రెసిడెంట్, సెక్రటరీ ఆధార్‌కార్డులు, దరఖాస్తు చేసుకునే వారి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు అందించాలని తెలియజేశారు.

# పేద కుటుంబానికి బంగారు తాళిబొట్టు బహూకరణ

**నరసరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** పట్టణంలోని క్రిష్టియన్‌పాలెంకు చెందిన బంగారు జోజిబాబు కుమారుడు ఎజ్రా శాస్త్రీ వివాహం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బంగారు మంగళసూత్రాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం



పేద కుటుంబానికి తాళిబొట్టు అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి, పార్టీ నాయకులు కందుల ఎజ్రా, విజయ్‌కుమార్ తదితరులు

వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్.టి.లకు కల్యాణ మస్తు పథకాన్ని పెట్టారని దానిని ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు కందుల ఎజ్రాను ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. గతంలోనూ ఎంతో మంది పేద కుటుంబాలలోని వివాహాలకు ఎజ్రా బంగారు మంగళసూత్రాన్ని అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కందుల ఎజ్రాతో పాటు నాయకులు పంగులూరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కుటుంబాలకు డాక్టర్ చదలవాడ పరామర్శ

**నరసరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో మృతిచెందిన వారి కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పట్టణంలోనూ, మండలంలోనూ పర్యటించడం జరిగిందన్నారు. 15 టిడిపి కుటుంబాలను పరామర్శించామని తెలిపారు. కుటుంబంలోని అందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఎటువంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# 27వ వార్డులో ఛైర్మన్, కమీషనర్ పర్యటన

**చిలకలూరిపేట, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో గురువారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ గోవిందరావు, కౌన్సిలర్ అన్నపురెడ్డి శ్రీలక్ష్మిలు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని అన్ని వీధులలో వారు పర్య తీటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వాటిని వెంటనే పరిష్కరించ మని ఛైర్మన్ రఫాని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# పండరీపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల్లో నోట్ పుస్తకాల పంపిణీ

**చిలకలూరిపేట, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** పండరీపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని 3 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలలో రూ25వేలు విలువచేసే 1000 నోట్ పుస్తకాలను విద్యార్థిని, విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. 18వ వార్డులోని శారదా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 100మంది విద్యార్థులకు ఒకొక్కరికి 4 నోట్ పుస్తకాలను పంపిణీచేశారు. అదే విధంగా సుగాలీకాలనీనందుగల మున్సిపల్ ప్రాథమిక పాఠశాలనందు 500 నోట్‌పుస్తకాలు, వాసవీనగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలనందు 100 నోట్ పుస్తకాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యన్ విజయశ్రీ, కె అరుణ, పండరీపురం రోటరీక్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి రాఘవయ్య, కార్యదర్శి రంగానాయక్, కోశాధికారి ఎ దాసునాయన, డైరక్టర్లు దివ్వెల సుబ్రహ్మణ్యం, భాస్కర్‌రెడి ్డ, దినేష్‌రెడ్డి, బి చెంచుపున్నయ్య, అలంగార్ మోహన్, కాజా లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శారదా మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న పండరీపురం రోటరీ సభ్యులు

# పల్నాడు జిల్లా వినియోగదారులు సంఘం ఇన్‌చార్జిగా మురికిపూడి ప్రసాద్

**చిలకలూరిపేట, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా వినియోగదారుల సంఘం ఇన్‌చార్జిగా మురికిపూడి ప్రసాద్‌ను నియమిస్తూ రాష్ట్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరమ్ ఇన్‌చార్జి డి సురేష్ గురువారం నియామక ఉత్తర్వులు అందచేశారు. జిల్లా పరిధిలో వినియోగదారులు హక్కుల పరిరక్షణకు సంఘం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రసాద్ తెలిపారు. కొద్దిరోజులలో జిల్లా పరిధిలో అన్ని నియోజకవర్గాలలో కార్యవర్గాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు.

# మార్కెట్‌లోకి బజాజ్ సీటీ 125 ఎక్స్

**చిలకలూరిపేట, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** బజాజ్ ఆటో లిమిటెడ్ వారిచే నూతనంగా తయారుచేసిన బజాజ్ సిటి 125 ఎక్స్ బైక్‌ను గురువారం పట్టణంలోని బజాజ్ షోరూం వద్ద శ్రీరాం సిటియూనియన్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ యం రామారావు మారె ్కట్‌లోకి లాంఛనంగా విడుదల చేశారు. 10.9 పియప్ పవర్‌తో డ్రం, డిస్క్ బ్రేక్‌లతో లభ్యమయ్యే ఈ బైక్ బ్లూ, రెడ్ కలర్స్‌లో అందుబాటులో ఉందన్నారు. రూ.14,999 డౌన్‌పేమెంట్ చెల్లించి బైక్‌ను తీసుకువెళ్లవచ్చునని బజాజ్ ఆటోమొబైల్స్ అధినేత పి నరేంద్రనాద్ తెలిపారు.



# పసుమర్రు హైస్కూల్‌లో ఘనంగా 'అల్లూరి జయహో'

**చిలకలూరిపేట, సెప్టెంబరు15 ,ప్రభాతవార్త:** పసుమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అల్లూరి జయహో నినాదంతో 75 ప్రదేశాలలో 125 ఉపన్యాసాలు కార్యక్రమంలో భాగంగా సిఆర్ కళాశాల మాజీ చరిత్ర ఉపన్యాసకులు, సాహితీవేత్త తోటకూర వెంకటనారాయణ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమపోరాట చరిత్ర గురించి విద్యార్థిని. విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు షేక్ యాసిన్, రోటరీ డైరక్టర్ దండా లక్ష్మీనారాయణ, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు నల్లపాటి రాజేశ్వరి, పూర్వ విద్యార్థి సంఘం నాయకులు గద్దె హరిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# బొప్పూడిలో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

**చిలకలూరిపేట, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అప్పాపురం రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న పరిస్థితిని మంత్రి విడదల రజినికి వివరించడంతో వెంటనే మంత్రి అధికారులతో మాట్లాడి ట్యాంకు నిర్మాణానికి పనులు చేపట్టమని ఆదేశించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మంచినీటి ట్యాంకుకు శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకరరావు, యంపిటిసి అమీర్‌జాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సోమయ్య, బడే, కాలేషా, శివనాగేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొనా న్నరు.

# కరాటేలో గణపవరం హైస్కూల్ విద్యార్థులకు 19 పతకాలు

**నాదెండ్ల, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కాకినాడలో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో విశేష ప్రతిభను కనపర్చారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని మొత్తం 19 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం జరిగిన అభినందన సభలో ఆ విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన గ్రాండ్‌మాష్టర్ యస్‌య ం కమాల్‌భాషను, మాష్టర్లు కరిముల్లా, తాహేర్, మహ్మద్ రఫీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

**పాఠశాలలో ఘనంగా ఇంజనీర్స్‌డే :-** పాఠశాలలో గురువారం మొక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణిత ఉపాధ్యాయుడు కెవి రమణ విశ్వేశ్వరయ్య భారతదేశానికి చేసిన సేవల గురించి వివరించారు. గంగానదిపై రైలు వంతెన, హైదరాబాద్ మూసి నది వరదలనుండి రక్షించుటకు గండిపేట వద్ద హిమాయత్‌సాగర్ జలాశయ నిర్మాణం, ఒరిస్సాలో మహనదిపై హీరాకుడ్ ప్రాజెక్ట్, కర్ణాటకలో కావేరి నదిపై కృష్ణసాగర్ డ్యామ్ నిర్మించిన ఘనత విశ్వేశ్వరయ్యకు దక్కుతుందని ఆయన వివరించారు.



# వైకాపా పాలనలో రాష్ట్రం దివాళా తీసింది

**బొల్లాపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** వైకాపా అసమర్థ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళా తీసిందని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని



రెడ్డిపాలెం, లాలిపురం తదితర గ్రామాల్లో బాదుడే-బాదుడు కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జీ.వీ ఆంజనేయులు ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రజల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. జీ.వీ మాట్లాడుతూ సంక్షేమం పేరుతో సీఎం జగన్‌రెడ్డి సామాన్యులపై పన్నుల భారం, నిత్యవసర ధరల భారం మోపుతు సంక్షోభం సృష్టిస్తున్నారని విమర్శించారు. మూడేళ్ళ పాలనలో రాష్ట్రంలోని ఒక్క గ్రామంలో కూడా అభివృద్ధి జరగలేదన్నారు. కేవలం ముఖ్యమంత్రి పీఠం కోసం జగన్‌రెడ్డి ఎన్నో డ్రామాలు ఆడుతున్నారని ప్రజలు బుద్ధి చెప్పాలని పులుపునిచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**వినుకొండ, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర ఉద్యోగుల సమాఖ్య నాయకులు మాచర్ల బుజ్జి, అప్పారావు తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో పని చేస్తున్న ఆరోగ్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ మేరకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

# మండల సమాఖ్య అకౌంటెంట్ జ్యోత్స్న మృతి

**వినుకొండ, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** వినుకొండ మండల సమాఖ్య అకౌంటెంట్‌గా డిఆర్‌డిఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు స్థానిక ఏబిఎన్ కాంపౌండ్‌లో నివాసం ఉంటున్న జోత్స్న చిన్న బుజ్జి (42) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ

**వినుకొండ, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** మండలంలోని చీకటీగలపాలెం మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. దాత తెలగంశెట్టి నాగేశ్వరరావు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించగా వినుకొండ పిటిడి కమీషనర్ బాణావత్ కోటేశ్వరనాయక్ విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, పి.వి.ఎస్.ఆర్ మూర్తి, వైఎస్సార్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ఆంజనేయులు, రామిరెడ్డి, జానీ, డి.ఎన్.ఆర్. కుమార్ పాల్గొన్నారు.



# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

**నూజెండ్ల, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** పుట్టబోయే శిశువు ఆరోగ్యవంతంగా జన్మించాలంటే గర్భిణీలు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ ఆర్. శ్రీనివాస్ తెలిపారు. పోషణ్ అభిమాన్ మాసోత్స వాల్లో భాగంగా మండలంలోని ములకలూరు, బెల్లంకొండ గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్ల్లో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయుర్వేద వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భస్థ శిశువు ఎదుగుదలకు, తల్లి ఆరోగ్యానికి తప్పనిసరిగా మంచి ఆహారం తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, గ్రుడ్లు, డ్రైఫ్రూట్స్, తృణధాన్యాలులో పోషక విలువలు అధికంగా ఉంటాయని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు తగు ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సత్కారం

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** వెనుకబడ్డ ప్రాంతంలో విద్య అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎనలేనిదని మున్సిపల్ కమీషనర్ ఏలూరి రమణబాబు అన్నారు. గురువారం పట్టణంలోని నెహ్రూ నగర్ వీరభద్రపురం ఎంపీపీ పాఠశాలలో జిల్లా ఉత్తమ



ఉపాధ్యాయురాలు పద్మను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయురాలు జి పద్మ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తే అవార్డులనేవి వెతుక్కుంటూ వస్తాయని, చిన్నారులకు అర్థమయ్యే రీతిలో బోధన అందిస్తే వారి జీవితాంతం ఆ ఉపాధ్యాయుల కృషి మరువలేరన్నారు. హెచ్‌ఎం గాదె కిరీటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గట్ల కోటిరెడ్డి, మేకపోతుల రామాంజిరెడ్డి, షేక్ మీరావలి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, చవ్వా బాలస్వామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అలి జీవన్, హైట్ వీరారెడ్డి, ఉపాధ్యాయులు సుజాతమ్మ, రెహానా, ప్రశాంతి, కేశవరెడ్డి, కొర్లయ్య, ఉష, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులుగా ఆలేటి దానియేలు

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** డప్పు కళాకారులు, సాంఘీక నాటకం, బహుకళాకారుల సంక్షేమం కోసం జాతీయ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఎప్పుడూ పాటు పడుతుందని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టిపాలెం వెంకటేష్ జాంబవరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు ఆలేటి దానియేలును పూలమాల, శాలువాతో సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కళాకారుడు ఐక్యంగా ఉండి కళాకారుల హక్కులు సాధించుకోవాలన్నారు. ప్రతి ఒక్క కళాకారుడికి నివేశన స్థలం, వ్యవసాయ భూమి, డ్రస్సు, గజ్జలు వంటివి అందజేయాలన్నారు. గత కొంతకాలంగా పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బూడిద లక్ష్మయ్య, కంభంపాటి దానం, కోళ్ళపేతురు, మాంగుబాయి, దేవీబాయి, స్వామిదాసు, ఆలేటి గురవయ్య, మరియదాసు, అబ్బూరి దేవి, సుధాకర్ తదితరులున్నారు.



# మహిళా రేషన్ డీలర్ నిరసన

**పిడుగురాళ్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** పట్టణంలోని 23వ బిసి మహిళా రేషన్ షాప్ డీలర్ తన కోటాను తీసివేస్తున్నారని పేర్కొంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది. రెండేళ్లుగా తన కోటా కొనసాగిస్తుండగా, ఇపుడు పిడుగురాళ్ల పట్టణ వైకాపా అధ్యక్షుడు చింతా రామారావు మరో వ్యక్తికి అమ్ముకున్నారని ఆరోపించారు.. ఈమేరకు నడిరోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.. ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా ఎటువంటి ఆరోపణలు లేకుండా తమ కోటాను ఎలా తొలగిస్తారని డీలర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సర్దిచెప్పి పంపించారు.

# ఎరువుల దుకాణంలో చోరీ

**దుర్గి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** దుర్గిలో ఎరువుల దుకాణంలో చోరీ జరిగింది. బస్టాండ్ సమీపంలోని అడిగొప్పల చైతన్య గోదావరి బ్యాంకు క్రింద ఉన్న అష్టలక్ష్మీ సీడ్స్ ఏజెన్సీ దుకాణంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. షెటర్ తాళాన్ని పగలకొట్టి షాపులోకి ప్రవేశించి టేబుల్ సొరుగులో ఉన్న రూ.1,57,750లను ఎత్తుకెళ్లారు. ఉదయాన్నే షాపు దగ్గరుకు తెరిచేందుకు వచ్చిన యజమానులు షెటర్ తాళాన్ని పగలుకొట్టి ఉండటాన్ని గమనించి చోరీ జరిగినట్లు గుర్తించారు. చోరీకి పాల్పడిన వ్యక్తి ముందుగా ఆ ప్రాంతంలో ఎదురుగా ఉన్న సిసి కెమెరాను ప్రక్కకు తిప్పి ప్రక్కషాపు ఎదురుగా ఉన్న లైటును ఆపివేసి తాళాన్ని పగలకొట్టినట్లు గుర్తించారు. చోరీ జరిగిన విషయాన్ని షాపు యజమాని దుగ్గెంపూడి ఆదిరెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో షాపు సిబ్బంది, పోలీసులు సిసి కెమెరా పుటేజిని పరిశీలించి చోరీకి పాల్పడింది స్థానిక వ్యక్తేనని గుర్తించి ఆ ప్రదేశంలో తిరుగుతున్న మారం శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# బెస్ట్ క్రాప్ సైన్సెస్ అవగాహన

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** మాచర్ల నియోజక వర్గంలో రైతుల సంక్షేమం కోసం వ్యవసాయశాఖాధికారులు కృషి చేస్తున్నారని, రైతులు వారి సమస్యలను అధికారులకు ఎప్పటికప్పుడు తెలపాలని ఎట లక్ష్మారెడ్డిఅన్నారు. గురువారం మండలంలోని రైతులకు బెస్ట్ క్రాప్ సైన్సెస్, పంచముఖి అను నూతన హైబ్రిడ్ ప్రత్తిత విత్తన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచముఖి



పొలంలో వేస్తే పెద్దకాయలు కలిగి ఉంటుందన్నారు. అన్నీ కాలాలలో తట్టుకుంటుందన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

# ఎండుగుంపాలెంలో సిపిఐ మహాసభలపై ప్రచారం

**నాదెండ్ల, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** మండలంలోని ఎండుగుంపాలెం గ్రామంలో గురువారం సిపిఐ నాయకులు విజయవాడలో అక్టోబర్ 14వ తేదీనుండి జరగనున్న జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా మహాసభలకు సంబందించిన



ఎండుగుంపాలెం గ్రామంలో సిపిఐ మహాసభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ మహాసభలకు మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐ నాయకులు పేలూరి రామారావు, షేక్ సుబాని, పర్వతనేని హనుమంతరావు, లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివిఆర్‌లో ఇంజనీర్స్‌డే వేడుకలు

**పొన్నూరు, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని వెలగా నాగేశ్వరరావు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇంజనీర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ఇంచార్జి డైరెక్టర్ జి.తిరుమలేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువ ఇంజనీర్లకు మోక్షగుండం విశ్వేశ్వరయ్యే ఆదర్శమని చెప్పారు. ప్రతి ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తొలుత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.అరుణ్‌కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ యు.గణేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

**- మండల విద్యాశాఖాధికారి శోభాచంద్**

**పొన్నూరు, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** విద్యార్థులకు, పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని వీరవనం పాఠశాలను



గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులచే చదివించి, వారి ప్రగతిని తెలుసుకొన్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం రావాలని, అందుకు తగ్గట్లుగా తర్ఫీదు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతతో ఉండే విధంగా చేపట్టాలన్నారు. నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కోరారు. ఎంఈఓ వెంట సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు.

# ఉత్తమ అధ్యాపకులను సన్మానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు15, ప్రభాతవార్త:** వర్సిటీ నుంచి ఈ ఏడాది ఉత్తమ అధ్యాపకులుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డులు అందుకున్న ఆచార్యులకు స్కోప్ ఫౌండేషన్, అంబేద్కర్ లైబ్రరీ కాంపిటేటివ్ సెల్ విద్యార్థులు సంయుక్తంగా సన్మానం చేశారు. సన్మానం అందుకున్న వారిలో ఆచార్య ఉదయకుమార్, డాక్టర్ పి.వి.కృష్ణ, డాక్టర్ అమృతవల్లి, డాక్టర్ తులసీదాసు, డాక్టర్ సంధ్యాకోల్‌లు ఉన్నారు. ఈ సన్మానంలో లైబ్రేరియన్ విజయకుమార్, సిబ్బంది శ్రీలక్ష్మి, సుధీర్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్కోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.కొండలరావు మాట్లాడుతూ అధ్యాపకులను సన్మానించుకోవడం మన బాధ్యతఅన్నారు. సమ సమాజ నిర్మాతలను నిర్మించేది అధ్యాపకులేనని కొనియాడారు.



# సేంద్రియ పద్ధతుల ద్వారా నాచురల్ ఫామింగ్ విధానాలను అలవర్చుకోవాలి

**యడ్లపాడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** రైతులందరూ సేంద్రీయ పద్దతుల ద్వారా నాచురల్ ఫామింగ్ విధానాలను అలవర్చుకొని తక్కువ పెట్టుబడితో అదాయాలను పొందాలని వైఎస్సార్ క్రాంతి పదకం పల్నాడు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బాలు



రైతు సంఘాల నిర్వాహకులకు చెక్కులను అందజేస్తున్న వైఎస్ఆర్ క్రాంతి పదకం ప్రాజెక్టు డైరెక్టర్ బాలు నాయక్, ఎంపీపీ పి ఝాన్సీసాగర్

నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో రైతు ఉత్పత్తి సంస్థ అయిదవ సర్వసభ్య సమావేశమును అయన ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రసంగించారు. రైతులు ఈ క్రాప్



రైతు ఉత్పత్తి సంస్థ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్

చేయించుకోవాలని పంట మరియు వ్యక్తిగత భీమా, జీవనోపాదుల మెరుగుదలకు తగిన మార్గాలు ఎంచుకుంటే బ్యాంకు, స్త్రీనిధి, ఎఫ్‌పిఓ ద్వారా నిధులను అందజేస్తామన్నారు. తదుపరి మరో ముఖ్యఅతిధి ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ ప్రసంగిస్తూ ప్రకృతి సిద్ధ వ్యవసాయం ద్వారా రైతులకు మేలు జరుగుటయే కాక మనందరి యొక్క అరోగ్యం బాగుంటుందని, భూమి కూడా సారవంతంగా ఉంటుందని, కనుక కషాయం లాంటి పురుగు నివారణ పద్ధతులను వాటి లాభాలు గడించాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రాధాకృష్ణ మాట్లాడుతూ రైతులందరూ సబ్సిడితో అందజేస్తున్న పశుగ్రాసము తీసుకొని పాడి పశువుల ద్వారా ఎక్కువ పాల దిగుబడితో అదాయము పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం అరు గ్రూపులకు 7.5లక్షల రూపాయల చెక్కులను అందజేసారు. రైతు ఉత్పత్తి దారుల అదాయ వ్యయములను సీసీఎఫ్ పిఓ బి హేమలత చదివి సభ అమోదమునకు తెలపగా సభ అమోదించటం జరిగింది. 2021-22వ అర్ధిక సంవత్సరంలో టర్నోవర్ 65,11,225 రూపాయలు కాగా అదాయం 9,23,346రూపాయలు, ఖర్చులు 2,92,877రూపాయలు, మిగులు 6,30,469రూపాయలుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫామింగ్ మేనేజర్ అబ్బులు, డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రసన్న, గ్రోమోర్ మేనేజర్ పవన్, ఎస్బీఐ మేనేజర్ సరేష్ యడ్లపాడు, బివి రమణ బోయపాలెం, ఎపీఎం ఎఫ్‌పిఓ శికుమార్, ఎంపీడివో హనుమారెడ్డి, యుబిఐ మేనేజర్ కొండవీడు దాసు నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పి సువర్ణ కుమారి, రైతు ఉత్పత్తిదారుల సంస్థ సంఘం అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు, రైతు ఉత్పత్తిదారులు మరియు మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** గ్రామాల్లో దోమల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని గుంటూరు రూరల్ మండల



జడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు కోరారు. మండలంలోని చినపలకలూరులో గురువారం రాత్రి దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన యంత్రంతో ఫాగింగ్‌ను ప్రారంభించారు. అనంతరంఆయన మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో ఇంత వరకు ఫాగింగ్ యంత్రాలను బయటకు తీయకపోవడం బాధాకరమన్నారు. ప్రసుత్తతం దోమల ఉద్రుతి బాగా పెరిగిందని, ప్రజలు మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల బారిన పడుతున్నారని ఆందోళణ వ్యక్తం చేశారు. అన్ని పంచాయతీల్లో విధిగా ఫాగింగ్ చేయాలని ఆయన సూచించారు.

# పత్తి పైర్లను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డలో ప్రత్తి పైర్లను గురువారం లాంఫాం, ఆచార్య ఎన్‌జీ రంగా



విశ్వవిద్యాలయంశాస్త్రవేత్తలు పరిశీలించారు. ప్రత్తిపైర్లలో సమగ్ర సమస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు పాటిస్తున్న రైతుల పొలాలను వారు సందర్శించారు. పంట పొలంలో లద్దె పురుగు, తెల్లదోమ ఉనికిని వారు గుర్తించారు. గులాబి రంగు పురుగు లార్వాను పువ్వుల్లో అక్కడక్కడ గమనించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు. శాస్త్రవేత్తలు బి.శ్రీలక్ష్మి,దయానా గ్రేస్, ఎన్.వెంకటలక్ష్మి తదితరులు పొలాలను సందర్శించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి, రావెప్ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** ప్రస్తుత సమాజంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి పరిణితి కల్గిన ఇంజనీర్ల అవసరం ఎంతోఉందని నవభారత నిర్మాణంలో మోక్షగుండం కార్యదీక్ష,క్రమశిక్షణ,అంకితభావం యువ



ఇంజనీర్లుకు దిశా నిర్దేశం కావాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీర్లు,విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి,ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ ఇంజనీర్ అంటే మనకు గుర్తుకు వచ్చే పేరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని,ఆయన గొప్ప ఆర్థికవేత్త,పాలనాదక్షునిగా పేరుపొందారన్నారు.ఆయన అనేక నీటి స్టోరేజీ ఆక్విడెక్టులు,డ్యాముల నిర్మాణం చేపట్టి తిరుగులేని మహమేధావిగా ప్రపంచం మెచ్చిన ఇంజనీర్లుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ 30ఏళ్ళపాటు ఇంజనీరింగ్ రంగవలో అపారమైన సేవలందించి దేశప్రగతికి ఎంతగానో దోహదపడ్డ విశ్వేశ్వరయ్యకు భారతరత్న లాంటి అనేక అత్యున్నత పురస్కారాలు ఎన్నో లభించాయన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య,రవిబాబు,సుబ్బారెడ్డి,తదితరులు నివాళులర్పించారు.

# యార్డుకు 35వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 35,589 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 36,289 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 8,571 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 25,100వరకు,ఐదవ నంబర్ రకం రూ.7,000నుంచి 24,000 వరకు, 273 నంబర్ రకం రూ.15,000 నుంచి రూ.22,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 26,500 వరకు, తేజ రకం రూ.7,500నుంచి రూ.22,500వరకు, బాడిగి రూ.8,500 నుంచి 27,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

# 24న మండల సర్వసభ్య సమావేశం

**యడ్లపాడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** యడ్లపాడు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశము ఈ నెల 24వ తేది ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిడతల ఝాన్సీసాగర్ అధ్యక్షతన నిర్వహించటం జరుగుతుందని ఎంపీడివో హనుమారెడ్డి తెలిపారు. స్ధానిక మండల పరిషత్ కార్యాలయములోని సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం జరుగుతుందని, కావున సదరు సమావేశమునకు మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులందరూ తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనదన్నారు. అదేవిధంగా మండలములోని వివిధ శాఖల అధికారులందరూ వారి శాఖల యొక్క పూర్తి సమాచారముతో హాజరు కావలసినదిగా కోరడమైనదన్నారు.

# 'ఇంధన భద్రత,పర్యావరణ హితం ముఖ్యం'

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** ఇంధన భద్రతతోపాటు,పర్యావరణ పరిరక్షణతో కూడిన వాతావరణం వాహనాల సామర్ధ్యంలో అతిముఖ్యమని ఈ నేపథ్యంలో కిర్లోస్కర్ మోటర్ హైరైడర్‌ను రూపొందించినట్లు టెకెఎం సేల్స్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ పేర్కొన్నారు.సానుకూల ప్రభావాన్ని సృష్టించి దేశ ఇంధన భద్రతను పెంచామని ఆయన తెలిపారు.టయోటా బ్రాండ్ పై నమ్మకాన్ని ఉంచిన వినియోగదారులకు ఈ సందర్భంగా పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

# 18న 'పడమటి రాగం' ఆవిష్కరణ

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** ఈనెల 18వ తేది ఆదివారం ఉదయం 10గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలోని పద్మావతి కళ్యాణ వేదికపై "పడమటి రాగం"(పాశ్చాత్య రచయితల పరిచయ వ్యాస సంపుటి)ని ఆవిష్కరిస్తున్నట్లు పుస్తక రచయితలు డాక్టర్ విజయ్ కోగంటి డాక్టర్ పద్మజ కలపాల తెలిపారు.ప్రముఖ సాహితీవేత్త,అభ్యుదతయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించే ఈ పుస్తకావిష్కరణ సభలో ప్రముఖ వ్యాసకర్త,అనువాదకులు,విమర్శకులు రావెల సాంబశివరావు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని,ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ పాపినేని శివశంకర్ ఆప్తవాక్యం పలుకుతారని,ఆంధ్ర అధ్యాపకులు,విమర్శకులు,డాక్టర్ స్వర్ణలత గొట్టిముక్కల పుస్తక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు.నగరంలోని సాహిత్యవేత్తలు,కవులు,ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా రచయితలు డాక్టర్ విజయ్ కోగంటి,డాక్టర్ పద్మజ కలపాల ఒక ప్రకటనలో తెలియజేశారు.

# 18న 'హరిత నానీలు' ఆవిష్కరణ

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** సగటు రైతును,పల్లె జీవనాన్ని,క్షీణిస్తున్న మానవ సంబంధాలను కేంద్రంగా చేసుకొని రాసిన "హరిత నానీలు" పుస్తకావిష్కరణ సభ ఈనెల 18వ తేది ఆదివారం సాయంత్రం 6గంటలకు స్థానిక బ్రాడీపేటలోని హోటల్ సింధూరి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు పుస్తక రచయిత బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు.గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ పుస్తకావిష్కరణ సభలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహిస్తారని,పుస్తకావిష్కరణతోపాటు ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు 'ఆళ్ళ ఆయోధ్య రామిరెడ్డి' పాల్గొంటారని చెప్పారు.ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావు పుస్తక సమీక్ష చేస్తారని కనిగల్పుల కృష్ణమోహన్,నాగిశెట్టి వెంకట సత్యనారాయణ(నానా),గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్‌ఎం సుభాని తదితరులు పాల్గొంటారని చెప్పారు.నగరంలోని కవులు,సాహిత్య వేత్తలు,సాహిత్యాభిమానులు,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా రచయిత ఉమామహేశ్వరరెడ్డి తెలియజేశారు.

# ఘనంగా ఇంజనీర్స్ డే

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** విద్యానగర్‌లోని స్టెమ్ పాఠశాల్లో ఇంజనీర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.వేడుకల్లో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ భరత్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని పూలమాలలతో సత్కరించి,ఇంజనీర్ యొక్క గొప్పతనాన్ని,సమాజ సంబంధిత ఆవశ్యకతను,వారి యొక్క సేవలను కొనియాడారు.సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశంలోనే మొట్టమొదటి ఇంజనీర్ అని,ఇంజనీర్లకు ఆదర్శప్రాయులని ఆయన కొనియాడారు. భారతదేశ అభివృద్ధిలో విశ్వేశ్వరయ్య కృషి ఎనలేనిదని అలాంటి



మహనీయులను విద్యార్థులు ఎన్నడూ మరవరాదని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఫాదర్ భరత్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ వేడుకల్లో స్కూల్ అకడమిక్ డైరెక్టర్ దిలీప్,వైస్ ప్రిన్సిపాల్ జయశీలి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐడిబిఐ బ్యాంక్‌కు మూడు ఆసోచాం అవార్డులు

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** అసోచాం 17వ వార్షిక బ్యాంకింగ్ సదస్సులో భాగంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో మూడు అవార్డులను ఐడిబిఐ బ్యాంకు లెండింగ్,నాన్ లెండింగ్,ఓవరాల్ బ్యాంకింగ్ విభాగాల్లో మిడ్ సెగ్మెంట్ బ్యాంకు క్లాస్‌లో ఐడిబిఐ ఈ అవార్డులను పొందింది.ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వరరావు చేతుల మీదుగా బ్యాంకు డిఎండిలు శామ్యూల్ జోసెఫ్,సురేష్ ఖాతాన్వార్‌లు అవార్డులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐబిఏ సీఈఓ సునీల్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు విశేష కృషి

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** మహిళల ఆర్ధిక సామాజిక సాంఘీక అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిగా మహిళా డెలివరీ స్టేషన్‌ను పిడుగురాళ్ళ పట్టణంలో 2021 నవంబర్‌లో ప్రారంభిచామని అమెజాన్ లాజిస్టిక్స్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ కరుణాశంకర్ పాండే తెలిపారు.ఈ ప్రాంతం నుంచి 50మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలను అందించిందని తెలిపారు.డెలివరీ కేంద్రాల నిర్వాహణ వలన మహిళలు ఆత్మవిశ్వాసంతో పాటు పరిపాలన పద్దతుల పట్ల అవగాహన కలిగి ఉంటారని ఆయన చెప్పారు.మహిళా సాధికారితకు సంస్థ విశేషంగా కృషిచేస్తుందని అన్నారు.

# రోడ్డుప్రమాదంలో గాయపడిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆయన స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ విషయాన్ని ఆయన ప్రతినిధి వెల్లడించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు, భద్రా సిబ్బంది వాహనాలను ఓ ప్యాసింజర్ కారు ఢీకొంది. ఈ ఘటనలో జెలెన్‌స్కీ స్వల్పంగా గాయపడ్డారు. అధ్యక్షుడు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. తీవ్రమైన గాయాలేమీ కాలేదు అని అధ్యక్ష ప్రతినిధి సెర్గీ నైకిఫోరోవ్ పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన ప్యాసింజర్ కారులోని వ్యక్తి తీవ్రంగా గాయపడడంతో అతడిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. రష్యా దళాల నుంచి స్వాధీనం చేసుకున్న ఇజియం నగరాన్ని జెలెన్‌స్కీ సందర్శించి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇజియం ఉక్రెయిన్‌లో కీలకమైన రవాణా కేంద్రం, రష్యా దళాలపై ఎదురుదాడి చేసి తరిమికొట్టిన ఉక్రెయిన్ సేనలకు జెలెన్‌స్కీ ధన్యవాదాలు తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 6402, మృతులు 14

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,45,13,892

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6402కేసులు నమోదయ్యాయి.14 మంది మరణించారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,13,892కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,41,840మంది కోలుకోగా 43,802మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,250కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,12,857కి చేరగా,79,59,133మంది వరకు కోలు కున్నారు. 1,48,295మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,77,195కి చేరింది.అందులో 66,93,423 మంది కోలుకున్నారు. 70,949 మంది మరణించారు.

# నాలుగురోజుల్లో సిబిఐ అరెస్టు చేయకుంటే బిజెపి స్టింగ్ ఆపరేషన్ అవాస్తవమే

## ఢిల్లీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆప్ నేత మనిష్ సిసోడియా సిబిఐ అసలు సిసలలైన ఆధారాలు తనవద్ద ఉంటే మూడునాలుగురోజుల్లోనే తనను అరెస్టుచేయాలని అలా చేయలేదంటే బిజెపి తనపై చేపట్టిన స్టింగ్ ఆపరేషన్ నిరాధారమని తేలిందని వెల్లడించారు. సిబిఐ తనను నాలుగురోజుల్లోపు అరెస్టుచేయకపోతే బిజెపి తనపై అవాస్తవాలతోకూడిన స్టింగ్ ఆపరేషన్ అని ప్రకటించిందని తేలిపోతుందని అన్నారు. ఇదంతా కుట్రపూరితంగానే జరిగిందని ప్రజలకు తెలిసిపోతుందన్నారు. బిజెపి కార్యాలయాల్లోను, ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయాల్లో జరిగిన కుట్రల్లో భాగమే ఈ దాడులు, స్టింగ్ ఆపరేషన్లు, సిబిఐ కేసులని ప్రజలకు తెలుస్తుందని అన్నారు. అరవింద్‌కేజ్రీవాల్‌ప్రభుత్వాన్ని కూలదోసేందుకు జరుగుతున్న కుటర్లో భాగమే ఈ స్టింగ్ ఆపరేషన్ అని కూడా ప్రజలకు వివరిస్తామన్నారు. ఈనెల 19వ తేదీలోపు సిబిఐ తనను అరెస్టుచేయలేనిపక్షంలో ప్రధానిమోడీ క్షమాపణలు చెప్పాలని, తన కార్యాలయం తనపై దాడులుకేసులునమోదుచేయించడంలో తప్పుడు విధానాలు అవలంభించిందని అంగీకరించాలని సిసోడియా డిమాండ్‌చేసారు. స్టింగ్ ఆపరేషన్‌లో చెపుతున్నవిధంగా ఉన్న ఆరోపణలు రుజువుకానిపక్షంలో పిఎంఒ కార్యాలయం తప్పులుచేసిందన్నది రుజువవుతున్నదన్నారు. పంజాబ్ గోవాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిధులకోసం మద్యం వ్యాపారంలో కొద్దిమందికి మాత్రమే లబ్ధిచేకూరేవిధంగా ఢిల్లీప్రభుత్వం ఎక్సైజ్‌పాలసీ తెచ్చిందని మద్యం రంగానికి చెందిన ఒక ప్రతినిధి మాట్లాడుతున్న విడియోను బిజెపినేతలు మీడియా సమావేశంలో విడుదలచేసారు. దీనిపై ఆప్ ప్రభుత్వం, డిప్యూటిసిఎంలు స్పందిస్తూ ఆధారాలు నిజమేనని తేలితే సిబిఐ మరో మూడునాలుగురోజుల్లో తనను అరెస్టుచేయాలని, లేదంటే స్టింగ్ ఆపరేషన్ అంతా ప్రహసనం అని బిజెపి అంగీకరించి క్షమాపణలు చెప్పాలన్నారు.

# దేవుడు అంగీకరించాడు: కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరడంపై దిగంబర్ కామత్



**పనాజీ, సెప్టెంబరు 15:** కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి చేరిన సీనియర్ ఎమ్మెల్యే దిగంబర్ కామత్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కామత్‌తోపాటు 8 మంది ఎమ్మెల్యేలు బిజెపిలో చేరిన విషయం విదితమే. కాగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద వారు "విధేయత ప్రతిజ్ఞ' తీసుకున్న ఏడు నెలల తర్వాత, గోవాలోని 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో ఎనిమిది మంది అధికార బిజెపిలో చేరారు. ఎన్నికల తర్వాత తాము మారబోమని ఓటర్లను, పార్టీ నాయకత్వాన్ని ఒప్పించాలనే ఆశతో వారు రాహుల్ గాంధీ సమక్షంలో ప్రమాణం కూడా చేశారు. ఫిరాయింపులకు నాయకత్వం వహించిన దిగంబర్ కామత్, తాను మిగిలిన ఎమ్మెల్యేలు బిజెపిలో చేరడానికి ముందు దేవుని అనుమతి తీసుకున్నారని, "దేవుడు అంగీకరించాడు" అని అన్నారు. తాను దేవుడిని నమ్ముతానని, ఎన్నికల ముందు తాము కాంగ్రెస్‌ను వీడబోమని ప్రమాణం చేసిన మాట వాస్తవమేనని గోవా మాజీ ముఖ్యమంత్రి అన్నారు. కానీ మళ్లీ గుడికి వెళ్లి ఏం చేయాలని దేవుడిని అడిగాను, మీరు ఏది మంచి అయితే అది చేయమని దేవుడు చెప్పాడని మీడియాతో అన్నారు. 2017లో గోవాలోని 40 స్థానాలకు గాను 17 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ఒంటరి పెద్ద పార్టీగా అవతరించింది. అయితే బిజెపి 13 స్థానాల్లో గెలిచి చిన్న పార్టీలు, స్వతంత్రుల సహకారంతో అధికారాన్ని చేజిక్కించుకుంది. రెండేళ్ల తర్వాత 15 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపిలోకి మారారు. తాజా ఎన్నికల్లో ఫలితాలకు ఒక రోజు ముందు కాంగ్రెస్ తన అభ్యర్థులను రిసార్ట్‌లో ఉంచింది. కామత్ ఆ సమయంలో ఫిరాయింపులను "ప్రజాస్వామ్య మరణం" అని అన్నారు. ఇప్పుడు ఆయనే పార్టీ మారడం విశేషం. మరోవైపు రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' మధ్యలో సామూహిక ఫిరాయింపు కాంగ్రెస్‌కు పెద్ద ఇబ్బందిగా మారింది."మొదట మీ పార్టీని జోడో" అని బిజెపి విమర్శలు గుప్పిస్తోంది. బిజెపి దాని మిత్రపక్షాలు ఇప్పటికే గోవాలో 25 మంది ఎమ్మెల్యేలతో మెజారిటీలో ఉంది. 40 మంది సభ్యుల అసెంబ్లీలో బిజెపికి ఇప్పుడు 33కు ఎమ్మెల్యేల బలం పెరిగింది. ప్రతిపక్షం కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలకు తగ్గింది.

# రోజు రోజుకూ పెరుగుతూ వస్తున్న మహమ్మారి కరోనా

## 61.56 కోట్లకుపెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

## 65.23 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, సెప్టెంబరు 15:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో పెరుగుతున్న కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 61.56 కోట్లమందికికరోనాసోకి 65.23 లక్షలమంది చనిపోయారు. మరో 41,069 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 59.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.40 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.12 లక్షలమంది చనిపోయారు. మరో 8984 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.81కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.55 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 15.31 లక్షలమంది చనిపోయారు. మరో 8889 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.97 కోట్లకుపైగా రికవరీలు ఉంటే మరో 42.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.73 కోట్లమందికిపైగా కరోనాసోకి వారిలో 14.74 లక్షలమంది చనిపోయారు. మరో 11,726 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.39 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,334 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.21 కోట్లమందివరకూ ఉంటే మరో 4.81 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,57,505లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.22 కోట్లమందికికరోనాసోకి 20,127 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.73 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# మా గడ్డ మీలాగా కాదు.. పాక్‌కు తాలిబన్ల కౌంటర్



**కాబూల్, సెప్టెంబరు 15:** అఫ్ఘానిస్థాన్‌లోని అనధికారిక తాలిబన్ల ప్రభుత్వం, పొరుగు దేశం పాకిస్థాన్‌కు గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. జైష్-ఇ-మహ్మద్ చీఫ్, అంతర్జాతీయ ఉగ్రవాది అయిన మసూద్ అజర్, అఫ్ఘానిస్థాన్‌లో తలదాచుకున్నాడంటూ పాక్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టింది. అలాంటి ఉగ్రసంస్థలకు పాక్ గడ్డే అడ్డాగా ఉంటుందని, చివరకు అలాంటి సంస్థలను అక్కడి ప్రభుత్వమే పెంచి పోషిస్తుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఈ మేరకు తాలిబన్ ప్రభుత్వ తాత్కాలిక అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాయిద్ తీవ్రంగా స్పందించారు. అఫ్ఘానన నంగార్‌హర్ ప్రావిన్స్‌లో మౌలానా మసూద్ అజర్ తలదాచుకున్నాడని, అతనిని గుర్తించి, అరెస్ట్ చేసి ఇస్లామాబాద్‌కు అప్పగించాలని ఇప్పటికే అఫ్ఘాన్‌ను ఓ లేఖ రాసినట్లు పాక్ విదేశాంగ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పాక్ మీడియా హౌజ్‌లు కొన్ని ఆ కథనాలను ప్రచురించాయి. ఈ నేపథ్యంలోనే తాలిబన్లు కౌంటర్ ఇవ్వాల్సి వచ్చింది."అలాంటి లేఖ ఏం మా ప్రభుత్వానికి అందలేదు. అసలు జైషే చీఫ్ మా దేశంలోనే లేడు. అఫ్ఘాన్ భూభాగాన్ని, మరే ఇతర దేశానికి వ్యతిరేకంగా ఉపయోగించుకోవడానికి మేము ఎవరినీ అనుమతించబోం. అలాంటిది వాళ్లకు మాత్రం సాధ్యం" అంటూ జబీహుల్లా ముజాయిద్ పేర్కొన్నారు.

# "ఆ మృగాలకు వేసే శిక్షతో వెన్నులో వణుకు పుట్టాలి': యోగి సర్కార్

**లక్నో, సెప్టెంబరు 15:** అక్కాచెల్లెలపై జరిగిన ఘోర కలితో యావత్ యూపి రగిలిపోతోంది. లఖింపూర్ ఖేరీలో ఇద్దరమ్మాయిలపై హత్యాచారానికి పాల్పడిన ఘటనపై ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితులను ఇప్పటిప్పుడే ఉరి తీయాలని, ఎన్‌కౌంటర్ చేయాలని పలువురు డిమాడ్ చేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ అక్కాచెల్లల హత్యాచార ఘటనలో దర్యాప్తు శరవేగంగా ముందుకెళ్తోంది. పైగా బాధితులు దళితులు కావడంతో యూపీ పోలీసులపై ఒత్తిడి మరింతగా పెరిగింది. నిందితులు సుహేయిల్, జునైద్, హాఫీజుల్ రెహమాన్, కరీముద్దీన్, ఆరిఫ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు, బాధితుల పక్కింట్లో ఉండే చోటును కూడా అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాథక్ స్పందించారు. ఈ ఘటనపై యోగి ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కేసును త్వరగతిన పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా నిందితులకు విధించే శిక్షతో రాబోయే తరాల్లో ఇలాంటి నేరాలు చేయడానికి వెన్నులో వణుకుపుట్టాలి అంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారాయన. మరోవైపు శవపరీక్షల్లో మైనర్లపై అఘాయిత్యం జరిగిందని, చెరుకు తోటలో ఇద్దరమ్మాయిలపై సుహేయిల్, జునైద్‌లు రేప్‌కి పాల్పడగా, మిగతావాళ్ల ఆధారాలను నాశనం చేసేందుకు ప్రయత్నించారని ఎస్పీ సంజీవ్ సుమన్ వెల్లడించారు. వాళ్ల దుపట్టాలతోనే ఉరేశారని, ఆపై చెరుకుతోటలోనే ఓ చెట్టుకు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించారని ఎస్పీ అన్నారు. అయితే ఆ అక్కాచెల్లెళ్లు తమంతట తామే నిందితులతో వెళ్లారని పోలీసులు చెబుతుంటే, బాధిత కుటుంబం మాత్రం వాళ్ల కిడ్నాప్‌కు గుర య్యారని వా పోతోంది. బలవంతంగా తమ బిడ్డ లను బైక్‌లపై తీసుకెళ్లారని ప్రత్యక్ష సాక్షి, బాధి తురాళ్ల తల్లి చెబుతోంది. ఇంకోవైపు పోస్ట్ మార్టం కోసం వచ్చిన పోలీసులను అడ్డుకున్నారు.

# రష్యా, ఉజ్బెకిస్థాన్‌లతో ద్వైపాక్షిక భేటీ



## వాణిజ్యం, పర్యాటక పరస్పర అభివృద్ధిపై చర్చలు

## ఉజ్బెకిస్థాన్‌లో షాంఘై సహకార సదస్సుకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** షాంఘై సహకార సంస్థ సభ్యదేశాలమధ్య పరస్పర వాణిజ్య, ఆర్థిక, దౌత్యబంధాలు మరింత బలపడేదిశగా భారత్ మరింతగా ముందుకుపోయే లక్ష్యంతోనే ప్రధానిమోడీ ఉజ్బెకిస్తాన్‌లోని సామర్‌ఖండ్ నగరంలోజరిగే ఎస్‌సిఒ సదస్సులో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇతర నాయకులతో ప్రధానిమోడీ భేటీ అవుతారు. సదస్సుతోపాటే ప్రధానిమోడీ రష్యా, ఉజ్బెకిస్తాన్ అధ్యక్షులతో వేరువేరుగా ద్వైపాక్షిక భేటీ కూడా నిర్వహిస్తారు. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక భేటీ జరిగేదీ లేనిదీ మాత్రం స్పష్టం కాలేదు. ప్రధాని మోడీ వివిధ సభ్యదేశాల ప్రతినిధులతో జరిపే ద్వైపాక్షిక భేటీపై ఖచ్చితమైన నివేదికలు విదేశాంగ శాఖ రూపొందించింది. విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా కూడా ప్రధానిమోడీ వెంట వెళ్లేప్రతినిధి బృందంలో ఉన్నారు.ఇప్పటివకూ ఎస్‌సిఒ పరంగా జరిగిన ప్రగతి సమీక్షలతో పాటు ప్రపంచ దేశాల్లో నెలకొంటున్న భౌగోళిక పరిస్థితులు, ఉగ్రవాదం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కీలక చర్చలుంటాయని తేలింది. అదేవిధంగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, తైవాన్ జలసంధివద్ద చైనా భారీ ఎత్తున సైనిక మోహరింపు వంటి అంశాలను కూడా భారత్ ఈ సదస్సులో ప్రస్తావించాలని భావిస్తోంది. షాంఘై సహకార సంస్థలో చేపట్టాల్సిన సంస్కరణలు, ఎస్‌సిఒ విస్తరణపైనా కూడా ఈసదస్సులో చర్చలుజరుగుతాయి. మొత్తం ఎనిమిది దేశాల కూటమి మధ్య పర్యాటకరంగాన్ని వృద్ధిచేయాలని, పరస్పర వాణిజ్యం వృద్ధిచేసుకునేదిశగా భారత్ పావులు కదుపుతోంది. శుక్రవారం జరిగే కీలకసదస్సుకు ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్‌మిర్జియోయేవ్ అధ్యక్షత వహిస్తారు. సామర్‌ఖండ్‌లో మోడీ పర్యటన కేవలం 24 గంటలపాటు మాత్రమే ఉంటుంది. సదస్సులో కీలకంగా వాణిజ్యం, ఆర్థికరంగం, సంస్కృతి, పర్యాటకరంగాలపైనే విస్తృత స్థాయి చర్చలు జరుగుతాయి. అలాగే సదస్సుపరంగా ఉగ్రవాదం పరంగా ఎదురయ్యే కీలక సవాళ్లను ఎదుర్కొనేంటుకు స్కోరాట్స్(రీజినల్ యాంటి టెర్రిస్ట్ స్ట్రక్చర్ ఎస్‌సిఒ) సభ్యదేశాల పరంగా చేపట్టాల్సిన ప్రణాళికల పైనా కూడా సదస్సులో విస్తృత చర్చలు జరుగుతాయి. సామర్‌ఖండ్ సదస్సు రెండు విభాగాలుగా ఉంటాయి. మొదటి సదస్సు కేవలం సభ్యదేశాలకు మాత్రమే ఉంటుంది. రెండో సెషన్‌లో వివిధ దేశాలనుంచి విశిష్ట అతిథులుగా వచ్చిన ప్రతి నిధులతో కూడా జరుగు తుంది. 2001లో స్థాపించిన ఎస్‌సిఒ షాంఘైలోజరిగిన సదస్సులో ఆవిర్భవించింది. అప్పటినుంచి ప్రపంచదేశాల్లో ఎస్‌సిఒ సభ్యదేశాలకూటమి అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ పాకిస్థాన్‌లు ఎస్‌సిఒలో శాశ్వత సభ్యదేశాలుగా 2017నుంచి కొనసాగుతున్నాయి. సామర్‌ఖండ్‌సదస్సులోనే ఇరాన్‌కు శాశ్వత సభ్యదేశంగా హోదా కల్పించనున్నారు.



# ఎన్నికల సంఘం కాపీ ఇవ్వాలని గవర్నర్‌కు సిఎం సోరెన్ డిమాండ్

**రాంచీ, సెప్టెంబరు 15:** లాభాపేక్షతో వ్యవహరించారని అనర్హత వేటు సిఫారసు చేసిన ఎన్నికల సంఘం నివేదిక కాపీ తనకు ఇవ్వాలని గవర్నర్ రమేష్ బైస్‌ను ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ డిమాండ్ చేశారు. ఒబిసి రిజర్వేషన్ ప్రకారం కేబినెట్‌లో 27 శాతం మద్దతు ఉందని, రాష్ట్రంలో అనిశ్చితి వాతావరణం నెలకొంటున్నదని, అలా కాకుండా ఉండేందుకు గవర్నర్ సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలోని సెక్షన్ 9ఎ ప్రజాప్రయోజనాల చట్టం 1951 ప్రకారం ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి నుండి తొలగించాలని బిజెపికి చెందిన మాజీ ముఖ్యమంత్రి రఘుబార్ దాస్ ఫిబ్రవరి 10న గవర్నర్ కలిసి ఒక మెమోరండం సమర్పించారు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించాలని గవర్నర్ ఇసిఐకి పంపించగా తిరిగి ఆయన వద్దకు ఆగస్ట్ 25న చేరాయి. గవర్నర్ నుండి సిఎం సోరెన్ లేఖ అందుకున్నారని బిజెపి ఇతరుల వల్ల వెలువడిన సమాచారం రాష్ట్రంలో గందరగోళాన్ని సృష్టించింది. సోరెన్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆసక్తి రేకెత్తింది. ప్రభుత్వంలో ఏర్పడ్డ అనిశ్చితిని బిజెపి ఆయుధంగా వాడుకునేందుకు ప్రయత్నించింది. అయితే సోరెన్ ముందు జాగ్రత్తగా అసెంబ్లీలో మూడింట రెండొంతుల మెజారిటీని నిరూపించుకున్నారు. దాంతో బిజెపి ఆటలు సాగలేదు.

సెప్టెంబరు 5న యుపిఎ ప్రభుత్వం భారీ మద్దతుతో అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గింది. ముఖ్యమంత్రి సోరెన్‌కు ఎమ్మెల్యేలు పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగాన్ని అనుసరించి తమ ప్రభుత్వం పాలన చేస్తున్నదని, తమ ప్రభుత్వం చట్టప్రకారం నడుచుకుంటున్నదని ముఖ్యమంత్రి సోరెన్ స్పష్టం చేశారు. లాభాపేక్షతో వ్యవహరించానని అనర్హత వేటు సిఫారసు చేసిన ఎన్నికల సంఘం నివేదిక కాపీని తనకు ఇవ్వాలని సిఎం గవర్నర్‌ను కోరారు. దాంతో రాష్ట్రంలో నెలకొన్న గందరగోళ పరిస్థితికి ముగింపు పలకాని సోరెన్ గవర్నర్‌ను కోరారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పోర్టుఫోలియోను ఉల్లంఘించి 2021లో మైనింగ్ లీజును తనకు తానే అనుమతి పొందేలా చేసుకున్నార్న ఆరోపణలో ఎన్నికల సంఘం ఆయన శాసనసభ్యత్వంపై అనర్హత వేటు ప్రకటించింది. దాంతో రాజ్‌భవన్‌కు ముఖ్యమంత్రి మధ్య అయిదు రోజుల పాటు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితిని బిజెపి అనుకూలంగా మార్చుకోవాలని చూసింది. కాని యుపిఎ తన ఎమ్మెల్యేలను జులై 31 న రాయ్‌పూర్ రిసార్టుకు తరలించింది. ఛత్తీస్‌ఘర్ రిసార్టు నుండి యుపిఎ ఎమ్మెల్యేలు, మంత్రులు ఝార్ఖండ్ రాజధానికి ఆరు రోజుల తరువాత ఒక స్పెషల్ ఫ్లైట్‌లో చేరుకున్నారు. సెప్టెంబరు 5న అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమయింది. మరుసటి రోజు సోరెన్ అసెంబ్లీలో తమ ప్రభుత్వానికి ఉన్న మద్దతును నిరూపించుకొన్నారు.

# జడ్జిల పదవీ విరమణ వయసు పెంపుపై బార్ కౌన్సిల్ తీర్మానం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** న్యాయమూర్తుల పదవీ విరమణ వయసుపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు జడ్జీల పదవీ విరమణ వయసు 65యేళ్లకు పెంచాలని తీర్మానించింది. ఈ మేరకు రాజ్యాంగంలో తక్షణ సవరణలు కోరుతూ తీర్మానం రూపొందించారు. ఇటీవల రాష్ట్ర బార్ కౌన్సిళ్లు, హైకోర్టు బార్ అసోసియేషన్ల ఆఫీస్ బేరర్లతో జరిగిన సంయుక్త సమావేశంలో ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 62 యేళ్లు. దాన్ని 65 యేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేయాలని తీర్మానించినట్లు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇక సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసును 67యేళ్లకు పెంచాలని తీర్మానించింది. ఈ తీర్మానాన్ని త్వరలోనే ప్రధానమంత్రి, న్యాయశాఖకు పంపనున్నట్లు బిసిఐ తెలిపింది. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ కూడా జడ్జీల పదవీ విరమణ వయసును పెంచాలని అభిప్రాయపడిన విషయం విదితమే."ఎవరైనా రిటైర్ అవడానికి 65 యేళ్లు చాలా చిన్న వయసు అని నేను అనుకుంటున్నా" అని ఆయన అన్నారు. అటు అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కూడా పలుమార్లు న్యాయమూర్తుల రిటైర్మెంట్ వయసు పెంపును సమర్థించారు.

# గులాం నబీ ఆజాద్‌కు ఉగ్రవాదుల బెదిరింపులు

**శ్రీనగర్, సెప్టెంబరు 15:** కాంగ్రెస్ మాజీ నేత, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులాం నబీ ఆజాద్‌కు ఉగ్రవాదుల నుంచి బెదిరింపులు రావడం కలకలం రేపింది. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. మిషన్ కశ్మీర్ కార్యక్రమంలో భాగంగా జమ్ముకశ్మీర్ ఆజాద్ ర్యాలీలు నిర్వహించేందుకు సిద్ధ మవుతున్న సమయంలోనే ముష్కర సంస్థ ఆయనకు వ్యతిరేకంగా పోస్టర్లు ప్రచురించడం ఆందోళన కల్గిస్తోంది. పోస్టర్‌లో ఆజాద్‌ను రాజకీయ ఊసరవెల్లి అని ఆరోపించారు ఉగ్రవాదులు. ఆయన ద్రోహి అని విధేయత అంటే ఏంటో తెలియదని విమర్శించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ముందస్తు ప్రణాళికతోనే కశ్మీర్ రాజకీయాలపై ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. తన గార్డులను మార్చడానికి ముందు ఆజాద్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమావేశమయ్యారని తెలిపారు. కాగా కాంగ్రెస్‌తో 50యేళ్ల అనుబంధాన్ని తెంచుకుని ఆ పార్టీకి కొద్దిరోజుల క్రితమే రాజీనామా చేశారు.



ఆజాద్. రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కశ్మీర్లఓ సొంత రాజకీయ పార్టీ స్థాపిస్తానని ప్రకటించారు. ఆయన బిజెపితో పొత్తు పెట్టుకుంటారని ప్రచారం జరిగినప్పటికీ, తనకు ఆ ఆలోచన లేదని ఆజాద్ చెప్పారు.

# ప్రజాశాంతి పార్టీ రద్దు కాలేదు

## కెఏ పాల్ క్లారిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఏపితో పాటు తెలంగాణలోనూ ప్రజాశాంతి పార్టీని విస్తరించేందుకు, ఎన్నికల్లో పోటీచేసేందుకు అధ్యక్షుడు కేఏ పాల్ సిద్ధమవుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఓ నిర్ణయం తీసుకుంది. పాల్‌కు చెందిన ప్రజాశాంతి పార్టీని ఈసీ రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగించిందంటూ ఓ వార్త చక్కర్లు కొట్టింది. దీనిపై పాల్ గురువారం క్లారిటీ ఇచ్చారు. దీన్నో ఫేక్‌న్యూస్‌గా ఆయన అభివర్ణించారు. అంతేకాకుండా అసలేం జరిగిందో కూడా చెప్పుకొచ్చారు. కేఏ పాల్‌ఖు చెందిన ప్రాంతీయ పార్టీ ప్రజాశాంతి పార్టీని ఎన్నికల సంఘం తాజాగా తమ జాబితా నుంచి తొలగించినట్లు వార్తలు వచ్చాయి. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 89 పార్టీల్ని తమ జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందులో కేఏ పాల్ పార్టీ ప్రజాశాంతిని కూడా తొలగించినట్లు ప్రచారం జరిగింది. దీంతో ఇప్పటికే ఇరు తెలుగు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న కేఏ పాల్‌కు భారీ షాక్ తగిలినట్లు కూడా మీడియాలో వార్తలొచ్చాయి. దీనిపై వెంటనే పాల్ కూడా స్పందించక పోవడంతో అదే నిజమని అంతా భావించారు. కానీ పాల్ మాత్రం గురువారం ఫేస్‌బుక్ ద్వారా జనం ముందుకు వచ్చారు. ప్రజాశాంతి పార్టీ రద్దయినట్లు, ఈసీ జాబితా నుంచి తొలగించినట్లు జరుగుతున్న ప్రచారాన్ని అంతా ఫేక్‌గా పాల్ తెలిపారు. ఈ మేరకు ఫేస్‌బుక్ లైవ్‌లోకి వచ్చిన పాల్, పూర్తిగా క్లారిటీ ఇచ్చారు ఇందులో అసలు ఈ ప్రచారం జరగడం వెనక కారణాలు, ఎవరెవరు ఉన్నారనే దానిపై కేఏ పాల్ వివరాలు కూడా వెల్లడించారు. దీంతో జనం ఈ విషయంపైనా ఇప్పుడు చర్చించుకుంటున్నారు.





# ఇద్దరు దళిత బాలికలపై 'హత్యాచారం' కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు

**లఖీంపూర్‌ఖేరీ, సెప్టెంబరు 15:** లఖీంపూర్‌ఖేరీలో ఇద్దరు దళిత బాలికలపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో ఆరుగురు నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిఘాసన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆ బాలికల ఇంటికి కి.మీ. దూరంలోని చెరుకుతోటలోని ఓ చెట్టుకు బుధవారం ఉరేసుకున్న స్థితిలో ఉండగా పోలీసులు కనుగొన్నారు. అయితే పోస్టుమార్టం నివేదికలో మాత్రం ఆ ఇద్దరు బాలికలపై అత్యాచారం చేసిన తర్వాత వారిని గొంతు నులమడం వల్ల వారు చనిపోయారని వెల్లడించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఆ బాలికలిద్దరు నిందితుల్లోని ఇద్దరు జునైద్, సోహైల్‌లతో కలిసి బుధవారం మధ్యాహ్నమే ఇంటి నుంచి వెళ్లినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని లఖీంపూర్‌ఖేరీ ఎస్పి సంజీవ్‌సుమన్ మీడియాకు తెలిపారు. ఇదిలా ఉండగా ఆ బాలికలిద్దపై అత్యాచారం జరిపాక వారిని గొంతునులిమి చంపినట్లు నిందితులు జునైద్, సోహైల్ నేరం అంగీకరించారని ఎస్పీ తెలిపారు. అలాగే నిందితులిద్దరికీ ఆ బాలికలతో ఇంతకుముందే సాన్నిహిత్యం ఉందని కూడా ఎస్పీ తెలిపారు. కాగా, రాత్రికి రాత్రే పోలీసులు ఆరుగురు నిందితులు జునైద్, సోహైల్, హాఫీజుర్ రహమాన్, కరీముద్దీన్, రిఫ్, చోటులను అరెస్టు చేశారని లఖీంపూర్‌ఖేరీ ఎస్పీ సంజీవ్‌సుమర్ తెలిపారు.

# పాత్రికేయుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలి

## వారి సేవలు ఎనలేనివి - రాష్ట్రస్థాయి పోటీల్లో కృష్ణ- గోదావరి జట్టు గెలుపు

## - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్తబ్యూరో:** పాత్రికేయులు సమాజాభివృద్ధితోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. జర్నలిస్టు స్పోర్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) ఆధ్వర్యంలోపల్లె ఉమా మెమోరియల్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ గురువారం ఆర్డిటి క్రీడా మైదానంలో నిర్వహించిన ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ రోజు విద్యా వేత్తగానే కాకుండా రాజయీకంగా మంత్రి పదవులు అనుభవించి ప్రజలకు సేవ చేస్తూ అత్యున్నత స్థాయికి ఎదిగానంటే దానికి ప్రధాన కారణంమీడియానే కారణం అన్నారు. అదే విధంగా ఈ స్థాయికి చేరానంటు దానికి ప్రధాన




కారణం నా జీవిత భాగస్వామి అయిన పల్లె ఉమా నా వెనక ఉండి నా విజయంలో విజయలక్ష్మిగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో పాత్రికేయులు వివిధ రంగాల్లో రాణించాలని అందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. తాను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో సమాచార శాఖ మంత్రిగా పాత్రికేయుల సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లు గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పాత్రికేయుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాత్రికేయ వృత్తిలో రాణిస్తున్న ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్‌తోపాటు 10 లక్షలప్రమాద భీమాను, అమలు చేసే విధంగా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర పరిధిలోని అన్ని జిల్లాల నుంచి హాజరైన క్రీడా జర్నలిస్టులు నాలుగురీజినల్ జట్లుగా ఏర్పాటు చేసి మ్యాచ్‌లు నిర్వహించారు. గురువారం ఆర్డిటిమైదానంలో ఫైనల్ మ్యాచ్ రాయలసీమ/కృష్ణాగోదావరి ఫైటర్స్ మధ్య గట్టిపోటీ జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణాగోదావరి జట్టు 5 వికెట్ల తేడాతో రాయలసీమ లయన్స్‌పై గెలుపొందింది. మ్యాచ్ విన్నర్ అయిన కృష్ణాగోదావరి జట్టుకు, రన్నర్‌గా నిలిచిన రాయలసీమ లయన్స్ జట్టుకు మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి ట్రోఫిని అందించారు. మ్యాన్ ఆఫ్ ది సీరిస్ రాయలసీమ లయన్స్ జట్టు తరుపున కడప జిల్లా శేషుకు ట్రోపి అందజేశారు. కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి, కృష్ణంరాజు, శ్రీనాథ్‌రెడ్డి, జగదీష్, రాజు, శ్రీనివాసులు, రాజీవ్‌దేవ్, శేఖర్‌రెడ్డి, రాము, శివ, యుగంధర్ పాల్గొన్నారు.

# క్లోర్ ఆల్కలై పరిశ్రమల హబ్‌గా కాకినాడ

## ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

**సచివాలయం. సెప్టెంబర్ 15. ప్రభాతవార్త.** తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో క్లోర్ అల్కలై పరిశ్రమల హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి వెల్లడించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ఛైర్మన్ గోవిందరెడ్డితో ఆదిత్య బిర్లా ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కాకినాడ బలభద్రాపురంలో గ్రాసిమ్ పరిశ్రమ ప్రారంభం జరిగిన పరిసరాల్లో క్లోర్ అల్కలై పరిశ్రమలకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. క్లోర్ అల్కలై ప్రక్రియలో కాలుష్యం లేకుండా కాస్టిక్ సోడా తయారవుతుందన్నారు. ఫార్మా, ఆక్వా కల్చర్, షుగర్ మిల్స్, వాటర్ సానిటేషన్, హైడ్రోజన్ సార్బిటాల్ ఆధారిత ఉత్పత్తుల్లో క్లోర్ అల్కలై కీలకవన్నారు. కాకినాడ సమీపంలో గ్రాసిమ్ పరిశ్రమ మరింత విస్తరణకు తోడ్పాటునందించాలన్నారు.

# టిటిడి ఇఒగా ధర్మారెడ్డి సమర్థుడే !

## - రాష్ట్ర సర్వీసులో సెక్రటరీ హోదాకంటే ఉన్నతమే

## - రిట్‌పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** స్వామివారి చెంత సేవకుడిగా...ఆద్యంతం భక్తిభావంతో , చిత్తశుద్ధిసేవలందిస్తున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆ పదవికి సమర్థత గల అధికారి అని హైకోర్టు పేర్కొంది. కేంద్రసర్వీసులో జాయింట్ సెక్రటరీ హోదాలో ఉన్న ఆయన, రాష్ట్రసర్వీసులో సెక్రటరీ హోదా కంటే ఎక్కువని వాదనను హైకోర్టు న్యాయమూర్తి సమర్థించారు. ధర్మారెడ్డి గతంలో రాష్ట్రప్రభుత్వ సర్వీసులో చేసిన సేవలు, చేపట్టిన బాధ్యతలు జిల్లా కలెక్టర్ స్థాయి కంటే ఎక్కువ అనే వాదనకు న్యాయమూర్తి సానుకూల స్పందించారు. టిటిడి ఇఒగా ఐఏఎస్ అధికారులనే నియమించాలన్న పిటీషనర్ వాదన సరికాదని హైకోర్టు తోసిపుచ్చింది. టిటిడి ఇఒగా జిల్లా కలెక్టర్ స్థాయి కంటే ఎక్కువ స్థాయిలో వున్నకేంద్ర,రాష్ట్ర సర్వీస్ అధికారులను నియమించవచ్చన్న హైకోర్టు. 47 పేజీల తీర్పులో పూర్తిస్థాయిలో ఇఒగా ధర్మారెడ్డిని నియమించడానికి అన్ని అర్హతలు ఉన్నాయని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు పిటిషనర్ పిటీషన్‌ను తిరస్కరించి ఇఒగా ధర్మారెడ్డి అర్హత గల అధికారిగా పేర్కొంది. గురువారం ఈ తీర్పురావడంతో టిటిడి వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇప్పటికే టిటిడి ఇఒగా ధర్మారెడ్డి సేవా కార్యక్రమాలను, భక్తిఆధ్యాత్మిక కార్యక్రమాలను అంకితభావంతో నిర్వహిస్తున్నారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం, స్వామివారి సేవలను సామాన్యులకు మరింత చేరువచేయడానికి కార్యాచరణ రూపొందించారు.

# రాజ్యాంగ హక్కులు ఉల్లంఘించి కాలుష్యం వెదజల్లుతున్న కర్మాగారాలను కట్టడి చెయ్యాలి

## కేంద్ర మంత్రి నారాయణస్వామికి బిజెపి ఫిర్యాదు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, మానవాళితోపాటు సకల జీవరాశి ఉనికికి భంగం కలిగిస్తున్న సిమెంట్, కెమికల్ కర్మాగారాలపై ప్రభుత ్వం ఏమాత్రం స్పందించటంలేదంటూ సెంట్రల్ మినిష్టర్ ఫర్ స్టేట్ సోషల్ జస్టిస్, ఎన్‌పవర్‌మెంట్ నారాయణస్వామిని గురువారం కలుసుకున్న బిజెపి నాయకులు లిఃపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ప్రకృతిని వికృతిగా మారుస్తూ ప్రజల ఆయురారోగ్యాలతో చెలగాటమాడుతున్న కర్మాగారాలపై ఎలాంటి చర్య తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం, పాలకులు ముందుకు రావటంలేదని, భవిష్యత్ తరాల ఉనికికి పెనుప్రమాదం పొంచివుందని నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. నందిగామ ఆర్‌డిఓ, స్థానిక ఎంఎల్‌ఏ, మున్సిపల్ ఛైర్మన్, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్, జిల్లా స్థాయి పర్యావరణ మండలి అధికారులు ఇక్కడి కాలుష్యం గురించి తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తంచేశారని, ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారి ఆరోపించారు. అలాగే జగ్గయ్యపేట ప్రాంతాన్ని రెడ్ జోన్‌లో కలపడం సరైనది కాదని, ఏకపక్ష నిర్ణయం తీసుకోవటం దారుణమని వెంటనే జోన్‌ను మార్చివేయాలని కోరారు. కాగా నారాయణస్వామి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్, సెంట్రల్ పొల్యూషన్ బోర్డు, సంబంధిత శాఖల అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. కాగా



కార్యక్రమంలో బిజెపి నాయకులు ధరణికోట వెంకటరమణ, పచ్చిపాల నాగేశ్వరరావుయాదవ్, సుబ్బరాజు, కొడాలి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

## - మొదటిరోజు 3 వేల మంది అభ్యర్థుల హాజరు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని ఏసీస్టేడియం వేదికగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ గురువారం ఆట్టహాసంగా మొదలయింది. నెల్లూరుజిల్లాలో 8 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ రిక్రూట్‌మెంట్ ర్యాలీ వరుసగా 12 రోజులపాటు జరుగనుంది. భారతీయ సైన్యంలోని వివిధ విభాగాలకు ఈ సందర్భంగా ఎంపికలు జరుగునున్నాయి. ఇందులో భాగంగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్-స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్‌లకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. దక్షణ ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలు, గుంటూరుజోన్ ప్రాంతాలకు చెందిన 34 వేలమందికిపైగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ ర్యాలీలో పాల్గొననున్నారు. ఇందులో జిల్లాకు చెందిన వారు 970 మంది వుండడం గమనార్హం. కాగా మొదటిరోజైన గురువారం 3 వేలమంది అభ్యర్థులు ఈ ర్యాలీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా అభ్యర్థులకు దేహదార్యుడ పరీక్షలు నిర్వహించడంతోపాటు పలు విభాగాలలో పోటీలు నిర్వహించారు.

# నాసిరకం నిర్మాణాలపై సిఐడి దర్యాప్తు చేయాలి

## వైఎస్సార్సీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి

**నాయుడుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు సెజ్, ఏపీ ఐఐసీలో రూ.175 కోట్లతో నాసిరకంగా రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలు చేసిన ఎస్ఆర్ఆర్ కంపెనీ కాంట్రాక్టర్‌పై సీఐడీ దర్యాప్తు చేయాలని వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బాక్స్ టెండర్ విధానంలో సింగల్ టెండర్ ద్వారా రూ.175 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, భవన నిర్మాణ పనులను ఎస్ఆర్ఆర్ కంపెనీ దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా నిర్మాణ పనులు చేపట్టిన ఆ కంపెనీ ధనార్జనే ధ్యేయంగా అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. సెజ్, ఏపీఐఐసీ పరిధిలోని అనేక గ్రావెల్ తిప్పల్లో గ్రావెల్‌ను అక్రమంగా తరలించి రోడ్లు వేయడంవల్ల సెజ్ ప్రాంతంలో అనేక తిప్పలు పూర్తిగా కనుమరుగు అయ్యాయని తెలిపారు. స్వర్ణముఃి నది నుంచి అక్రమంగా టన్నుల కొద్దీ ఇసుకను తరలించి నాసిరకంగా పనులు చేసి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన ఎస్ఆర్ఆర్ కంపెనీ సెజ్‌లో నిర్మించిన రోడ్లు, డ్రైన్లు, ఇతర పనులపై సీఐడీ విచారణ చేయాలన్నారు. ఏపీఐఐసీ, సెజ్ ప్రాంతంలో ఎస్ఆర్ఆర్ కంపెనీ నిర్మించిన రోడ్లు నామరూపాల్లేకుండా పోయాయని, రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సెజ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు.



నాసిరకంగా నిర్మించడంతో ధ్వంసమైన రోడ్డు

# బోయ, వాల్మీకుల రిజర్వేషన్లకై ఉద్యమిస్తాం

**విజయవాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి బోయజాతిని కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తూ వారికి రిజర్వేషన్ల ఫలాలు అందకుండా చేస్తున్నారని, బోయ, వాల్మీకులకు రిజర్వేషన్లను ఇచ్చేవరకు తాము ఉద్యమాలు చేస్తామని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొదల నరసింహులు హెచ్చరించారు. రువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడ్డ వాల్మీకుల బాగోగులు పట్టించుకున్న నేతలే కరువయ్యారని, వాల్మీకులకు శుష్క వాగ్దానాలతో కంటితుడుపు చర్యలు చేస్తున్న నేతలు ఇకపై వాల్మీకులకు రిజర్వేషన్లు ఇచ్చి తీరాలన్నారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి గా వాల్మీకులను పునరుద్ధరించాలని, వాల్మీకి జయంతిని శెలవు దినంగా ప్రకటించాలని, వాల్మీకి కార్పొరేషన్‌కు పెద్దఎత్తున నిధులు సమకూర్చి తమ అభివృద్ధికి పాటుపడాలని లేకుంటే వాల్మీకి జాతిని ఏకతాటిపైకి తెచ్చి పార్టీలకతీతంగా ఐకమత్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజు, కె సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కోట్లు వెచ్చించి కాలువలు: అవుట్ లెట్ లేక అవస్థలు

## దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారిన వైనం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. నిత్యం ఈ దివ్యక్షేత్రానికి వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఈ దివ్యక్షేత్రం మున్సిపల్ పరిధిలో ఉంది. ఇక్కడి మున్సిపల్ ఇంజనీర్లు అను సరిస్తున్న విధానాలు పలువురిని ఆశ్చర్య పరుస్తున్నాయి. ముఖ్యంగా పురాతన కాలం నాటి మురుగు నీటి కాలువల సమస్య ఒకటి అయితే ప్రస్తుతం నిర్మిస్తున్న కాలువల నిర్మాణం అవుట్‌లెట్స్ లేకుండా కాలువలు నిర్మించటం తరువాత అవుట్‌లెట్ కోసం సరిహద్దుల వివాదం అని వదలిపెట్టటం పరిపాటి అయ్యింది. శ్రీకాళహస్తి మున్సిపల్ ఇంజనీరింగ్ పని తీరు ఆగమ్యగోచరంగా మారింది. లేటెస్ట్ కాలనీల్లో మురుగునీటి సమస్య పరిష్కారానికి కోట్లు వెచ్చించి మురుగునీటి కాలువలను నిర్మించారు. కానీ అవుట్‌లెట్ లేకుండా కాలువలు నిర్మించటంతో ప్రజలకు కొత్త సమస్యను తెచ్చిపెట్టారు. ఓ వైపు డెంగీ జ్వరాలు జనాన్ని భయభ్రాంతుల్ని చేస్తుంది. అయితే కొత్తగా నిర్మించిన కాలువలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. అంతేకాక మున్సిపల్ అధికారులు వారంలో ఒక రోజు పందులను తరిమివేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నారు. కానీ ఇటు ఆసుపత్రి రోడ్డు, అటు హరహరబావి పరిసరాల్లో రాత్రులంతా పందులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ప్రభుత్వం సీజనల్ వ్యాధులకు సంబంధించి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తుంటే ఇక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అవుట్‌లెట్ లేకుండా కోట్ల కాలువలు: శ్రీకాళహస్తిపట్టణానికి హృదయంగా ఉన్న ఆర్‌టిసి పరిసరాలు అయ్యలనాడుచెరువు ప్రాంతాలు వర్ష కాలంలో మడుగుల్లా మారుతున్నాయని గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనం రెడ్డి ఈ ప్రాంతాల్లో ముంపుకు గురౌతున్న సందర్భాలను పరిశీలించి పరిష్కారానికి ఆసుపత్రి నుంచి చెంచులక్ష్మీ కాలనీ వరకు రూ.కోటి లతో పెద్ద డ్రైనేజ్ కాలువను నిర్మించారు. అయితే అవుట్‌లెట్ మరిచారు. కాలువల్లో నీరునిలిచి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. ఈ సమస్యను పరిశీలించిన కమిషనర్ రోడ్డుదాటుటకు కాలువను నిర్మింప జేసారు. ఇక మరో వీధి ఎస్‌డికె నగర్‌లో రూ.కోటితో మురుగునీటి కాలువను నిర్మించారు. రోడ్డు కన్నా ఒకటిన్నర అడుగుఎత్తులో కాలువనిర్మాణం చేపట్టారు. వర్షపు చినుకు పడితే ఇక ఈ ప్రాంతం రోడ్డు జారెడు బండగామారింది. కోటి రూపాయలు వెచ్చించి కాలువను నిర్మించారు. అవుట్ లెట్ ప్రాంతం తొట్టంబేడు మండలానికి సంబంధించినదని అవుట్‌లెట్ లేకుండా వదలిపెట్టారు. దాంతో కాలువ చివరిలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది.

ఇక ఇక్కడ ఆహారం దొరకటంతో పందులకు నిలయంగా మారింది. ఈ పరిసరాల్లో ప్రజలు ఆందోళనకు గురౌతున్నారు. మున్సిపాలిటి కాలువ నిర్మించినపుడు మున్సిపాలిటికి తెలియదా? అవుట్‌లెట్ తొట్టంబేడు మండలంలో వస్తుందని? రెండు కాలువల అవుట్‌లెట్ నిర్మాణం తొట్టంబేడు మండలంలో ఉందని మున్సిపాలిటి వదలిపెడితే పరిస్థితి ఏమిటి? సరిహద్దు వివాదాల్లో ప్రజలు సమస్యలతో సతమతమౌతున్నారు.

# పరిష్కారం దిశగా విభజన సమస్యలు

## ఎంపి విజయసాయిరెడ్డి

**పభాతవార్త, విశాఖపట్నం :** అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర విభజన సమస్యలపై పరిష్కారం దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 27న ఢిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి అధ్యక్షతన విభజన సమస్యలపై సమావేశం జరగనున్నట్టు తెలిపారు. ట్విట్టర్ వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో పాటు ఆయా అంశాలకు చెందిన కేంద్ర మంత్రిత్వ శాఖల అధికారులు కూడా పాల్గొంటారని చెప్పారు. ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలపై తన వాణిని గట్టిగా వినిపించిందని అన్నారు. సమావేశంలో పన్ను రాయితీలు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, గ్రాంటు, రెవెన్యూ లోటు, ఇరు రాష్ట్రాలకు సంస్థలు విభజన బ్యాంకు బ్యాలెన్సుల పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో మూడు ప్రాంతాల్లో మూడు రాజధానులు ఏర్పాటుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజల ముంగిటకు పాలన మరింత చేరువ చేసే సంకల్పంతో రాష్ట్రంలో దాదాపు 15వేల గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పాలనా సౌలభ్యం కోసం 13 జిల్లాలుగా విభజించారని అన్నారు. నిజమైన వికేంద్రీకరణ అంటే ఇదేనని అన్నారు.

# 20వ తేదీ లోపు మీ తప్పులను సరిదిద్దుకోండి!

## టిటిడి అధికారులకు శ్రీవారి దాదా సూచన

**తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి ఆలయంలో జరుగుతున్న 10 రకాల తప్పులను స్వామివారి సేవకులే చేస్తున్నారు. ఆ తప్పులను సరిదిద్దుకోకపోతే..స్వామి వారికి భరించలేని దుఃఖము కలుగుతుందని ప్రకాశం జిల్లా,చీమకుర్తి మండలం, ఏలూరివారి పాలెం గ్రామానికి చెందిన శ్రీవారి దాదా టిటిడి అధికారులకు సూచించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో శ్రీరంగం శ్రీ రంగనాథస్వామి ఆలయ సమీపంలోని కావేరి నది వద్ద తనకు బంగారు రేకుతో లిఃంచబడ్డ 'చరమ గ్రంథం' లభించిందన్నారు. దీనిని పరిశీలిస్తే 12వ శతాబ్ధంలో స్వామివారి గురువైన భగవత్ రామానుజాచార్యుల వారు శ్రీవారి ఆలయంలో జరిగే కైంకర్యాలు, ఉత్సవాలు, దర్శనాలు, స్వామివారి ఇష్టాయిష్టాలు మరియు ఇతర విషయాలపై సమగ్రంగా వివరించడం జరిగిందన్నారు. తిరుమలలో జరుగుతున్న ముఖ్యమైన తప్పులను ఆయన వివరించారు. అందులో మొదటిది అభిషేకం, తోమాల సేవలలో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు వస్త్రం ధరింప చేయకుండా సేవలు చేయడం, రెండవది వాహన ప్రయాణం జరపకుండా వాహన సేవలు నిర్వహించడం, మూడవది సరైన అలంకరణ లేకుండా ఉత్సవాలు చేయడం, నాల్గవది స్వామివారి పాదాలను భక్తులకు చూపకుండా దర్శనం కల్పించడం లాంటి అశాస్త్రీయమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు.



తనకు లభించిన అమూల్యమైన చరమ గ్రంథాన్ని టిటిడి అధికారులకు తెలుపగా దానిని వారు తమకు అందచేయాలన్నారు.



# జాతీయ ఈతల పోటీల్లో తలపడుతున్న జగ్గయ్యపేట డ్రీమర్స్‌స్విమ్మర్స్ క్రీడాకారులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** పలుమార్లు జాతీయ, రాష్ట్రీయ ఈతల పోటీల్లో విజయదుందభి మోగించి పతకాల పంట పండించి ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని ఇనుమడింపజేసిన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్‌స్విమ్మర్స్ క్రీడాకారులు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరుగనున్న జాతీయ యువత ఈతల పోటీలకు గురువారం తరలివెళ్ళారు. గతంలో బెంగ్లూరులో జరిగిన జాతీయ ఈతల పోటీల్లో, గుంటూరు, హైదరాబాద్‌లలో జరిగిన అంతర్‌రాష్ట్ర మాష్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన జగ్గయ్యపేట క్రీడాకారులు చాంపియన్‌షిప్‌ను కైవశం చేసుకోవటంతోపాటు పలు బంగారు, రజిత, కాంశ్య పతకాలను కొల్లగొట్టారు. ఈనెల 17, 18 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో భారత్ కేల్ ఫౌండేషన్, ఎస్‌బికెఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7వ జాతీయ ఈతల పోటీల్లో తలబడేందుకు 12 మంది పూర్తిస్థాయి శిక్షణ పొందారు. వీరిలో నలుగురు గృహిణులు కూడా పోటీల్లో పాల్గొననుండటం విశేషం. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి పురుషులకు, మహిళలకు సాంకేతిక పద్ధతుల్లో స్విమ్మింగ్‌పూల్‌లో శిక్షణ ఇచ్చారు. ఫ్రీ స్టైల్, బ్యాక్‌స్ట్రోక్, బటర్ ఫ్లై, బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగాల్లో 1,500, 400, 200, 100, 50 మీటర్ల వయసుల వారీ కేటిగిరుల్లో వీరు తలబడనున్నారు. పొట్టాబత్తిన లక్ష్మి, ఏనుగుల సీతరావమ్మ, పరిణం రమాదేవి, కె నాగ అరుణకుమారి, జి మోహన్‌బాబు, పి పాండు రంగారావు, సి మోహనరావు, కె నరేష్, పి సందీప్, వై రామారావు, టి తిరుపతిరావు, కె నాగ జ్వలిత్ పోటీల్లో పాల్గొననున్నారు. కాగా గురువారం మధ్యాహ్నం జగ్గయ్యపేట నుండి బయలుదేరిన ఈబృందానికి డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, స్విమ్మర్స్ కో-కన్వినర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు ఏ చైతన్య, రాయపూడి నీహారిక అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. అలాగే మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, ఆయా సంఘాల ప్రతినిధులు కూడా తమ అభినందనలు తెలియజేశారు. మధిర రైల్వేస్టేషన్‌లో మధిర స్విమ్మర్స్ సంఘ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్, ప్రచార కార్యదర్శి చుక్కా రాంబాబు, సంఘ సభ్యులు వట్టే సైదులు, బిజ్జాల రమేష్, మేకల ఉపేంద్ర, చింతల అప్పారావు, ఈర్ల శ్రీశైలం, అబ్దుల్ రెహమాన్, గొర్రెముచ్చు రమేష్ క్రీడాకారులను కలుసుకుని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



మెట్టు గోవిందరెడ్డికి పూల బొకేను అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

# పనే దైవం అనుకుంటేనే ఆకాశమంత ఎదుగుతాం

## ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి - ముఖ్యమంత్రి నాయకత్వంలో అందరికీ న్యాయం - సంస్థ కోసం పని చేయండి ఆ సంస్థే మిమ్మల్ని కాపాడుకుంటుంది

**అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో:** పనే దైవం అనుకుని ఆకాశమే హద్దుగా ఎదగాలని ఏపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 7 అమలుతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెరగడం పట్ల ఏపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిలో స్ఫూర్తినినింపేలా ఛైర్మన్ మాట్లాడారు. వస్త్ర పరిశ్రమలో సాధారణ ఉద్యోగిలా చేరి పట్టుదల, నిజాయితీతో 5వేలమంది ఉద్యోగాలిచ్చే గార్మెంట్ పరిశ్రమ స్థాపన వెనుక కృషిని, తన ప్రస్తానాన్ని ఛైర్మన్ వారితో పంచుకున్నారు. ఎరొచ్చినా, ఏ సమస్య చెప్పినా ఎండిగా సత్వరం స్పందించిన మొట్టమొదటి ఏపిఐఐసి విసి, ఎండి మీరేనంటూ ఏపిఐఐసి చిరుద్యోగులు సుబ్రహ్మణ్యం జవ్వాదికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపిఐఐసి ఉద్యోగులందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 7 మార్గ దర్శకాలను అమలు చేసి సుమారు 400 మంది ఉద్యోగుల కుటుంబాలకి అండగా నిలిచారంటూ వారు హర్షం వ్యక్తం చేశారు. నిబద్ధతగా కష్టపడి పనిచేసే వారికి అదనంగా ఇన్సెంటివ్‌లు కూడా పండుగ కానుకగా అందించడం ఎండి మంచి మనసుకు నిదర్శనంగా పేర్కొంటూ ఏపిఐఐసి వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, జవ్వాదికి ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసే ఉద్యోగులందరి తరుపున మంగళగిరి ప్రధాన కార్యాలయం సిబ్బంది కృతజ్ఞతలు వెల్లడించారు.

గత జూన్ 28వ తేదిన నిర్వహించి 234 ఏపిఐఐసి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుని హెచ్ఓడిలంతా పూర్తి సహకారం అందించడం తమ పట్ల వారికిగల నిబద్ధతగా పేర్కొన్నారు. వినాయక చవితి కానుకగా అందజేసి తమ ఆర్థిక విఘ్నాలన్నీ తొలగించిన ఏపిఐఐసి ఉన్నతాధికారుల పెద్ద మనసుకు రుణపడి ఉంటామంటూ హెచ్ఓడిలను మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రతి ఒక్కరూ సంస్థ ఉన్నతి కోసం పని చేయాలని ఎండి శుభాకాంక్షలు తెలిపారు. కాస్త ఆలస్యమైనా కష్టమే నిలబడుతుంది. అదే మిమ్మల్ని నిలబెడుతుందన్నారు. ఒక్కసారిగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులంతా కలిసి రావడం పట్ల పలువురు హెచ్ఓడిలు స్ఫూర్తిని నింపేలానపిచేస్తూ పోతుంటే ఫలితం పరిగెడుతూ మీ వెంటే వస్తుందని సంతోషంగా శుభాకాంక్షలు తెలిపారు.

# దళితుల హక్కులను కాలరాద్దామనుకుంటున్నారా?

## చంద్రబాబు దళిత ద్రోహి : మంత్రి మేరుగ నాగార్జున

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజైన గురువారం ప్రశ్నోత్తర సమయంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. టీడీపీ సభ్యుడు బాలవీరాంజనేయస్వామిని ఉద్దేశించి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున చేసిన వ్యాఖ్యలు వివాదస్పదంగా మారాయి. ఈ అంశంపై టీడీపీ సభ్యులు బాలవీరాంజనేయస్వామితో కలిసి స్పీకరుకు ఫిర్యాదు చేసారు. నాగార్జున తమ శాసనసభ్యుడు స్వామిని పుట్టకపరంగా వ్యాఖ్యానించడం సహించరాని విషయమని, ఆయనపై చర్యలు తీసుకోవాలని స్పీకరుకు విన్నవించారు. సభలో స్టడీ సర్కిళ్ళు విషయంలో మంత్రి నాగార్జున వివరిస్తున్న సందర భంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేస్తోందంటూ టీడీపీ సభ్యుడు బాలవీరాంజనేయస్వామి ఆరోపించారు. దీంతో మంత్రి నాగార్జున తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. దళితులుగా పుట్టాలని ఎవ్వరు అనుకోరని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వ్యాఖ్యానించారన్నారు. దళితులు ఎవ్వరు ఈ విషయాన్ని మరువరన్నారు. ఇందుకు బాలవీరాంజనేయస్వామి కౌంటర్ ఇస్తూ సీఎం జగన్‌పై విమర్శలు చేసారు. దళిత ద్రోహిగా చంద్రబాబును ఎస్సీలు చిరకాలం గుర్తుంచుకుంటారన్నారు. ఎప్పటికి చంద్రబాబు దళిత వ్యతిరేకన్నారు. వీరాంజనేయసా వ్మి వాస్తవాన్ని గుర్తించాలని, నువ్వు దళితుడివైతే, దళితుడిగానే పుడితే చంద్రబాబు బంధనాల నుంచి బయటకు రావాలంటూ వ్యాఖ్యానించారు. నాగారు ్జన వ్యాఖ్యలపై సభలో దూమారం రేగింది. టీడీపీ స్పీకరుకు ఫిర్యాదు చేసింది. దీంతో నాగారు ్జన తానేమి మాట్లాడలేదని, చంద్రబాబు దళితులను ఉద్దేశించి చేసిన విమర్శలు తప్పుకాదన్నారు. టీడీపీ సభ్యుడు బాలవీరాంజనేయస్వామి ఆయన మాటలకు అడ్డుతగులుతూ చంద్రబాబు ఎస్సీలను ఎన్నడు విమర్శించలేదన్నారు. అందుకు తాను ప్రత్యక్షసాక్షినన్నారు. నాగార్జునపై తప్పుడు అభియోగాలు చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మం త్రి రాంబాబు, శాసనసభ్యులు సుధాకర్‌బాబు, గొల్లపల్లి బాబురావులు వ్యాఖ్యానించారు. వివాదం తనకు నాగార్జునకు మధ్యనని ఈ సందర్భంలో టీడీపీ సభ్యుడు బాలవీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. ఇది ఇద్దరి మధ్య వివాదం కాదని, ఒక చర్చ సందర్భంలో చోటు చేసుకున్న పరిణామని స్పీకరు తమ్మినేని సీతారామ్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో రికార్డులు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటానని టీడీపీ సభ్యుడు బాలవీరాంజనేయస్వామికి స్పీకరు తెలిపారు. దాంత వివాదం సమసింది.






## నిరుద్యోగ సమస్యపై తెలుగుదేశం నాయకుల నిరసన

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సమావేశాలు తొలిరోజున తెలుగుదేశం పార్టీ ఎంఎల ఏలు, ఎంఎల్‌సీలు నిరుద్యోగ సమస్యపై నిరసన వ్యక్తం చేసారు. వీరంతా జాబ్ కావాలంటే జగన్ పోవాలంటూ ప్లకార్డులు ధరించి, సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అసెంబ్లీకి వచ్చారు. వెంకటపాలం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. తుళ్ళూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద నిరుద్యోగ సమస ్యపై నిరసన వ్యక్తం చేసారు. సీఎం జగన్ చెప్పిన 2.30లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా పాలకొల్లు ఎంఎల్ఏ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉండగా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీని అమలు చేయలేదన్నారు. తమ పార్టీ హయంలో డీఎస్సీలు వేశామన్నారు. నిరుద్యోగ భృతి ఇచ్చామని గుర్తు చేసారు. జాబ్ ఎక్కడ అని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఉద్యోగాల కల్పించడంతో ప్రభుత్వ అసమర్ధ విధానాలను అసెంబ్లీలో వివరిస్తామన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రమాదం లేదు

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీశైలం ప్రాజెక్ట్‌కు ఎలాంటి ప్రమాదం లేదని, ఈ విషయంలో విపక్షం, ఆ పార్టీ అనుకూల మాధ్యమాల ద్వారా ప్రజలకు తప్పుడు సందేశం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో టీడీపీ శాసన సభ్యులు లిఃత పూర్వకంగా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు అంబటి రాంబాబు సభలో నిలబడ్డారు. అయితే టీడీపీ శాసనసభ్యులు వాయిదా తీర్మానాలపై సభ 10 నిమిషాలు వాయిదా పడి ప్రారంభమైనప్పటికి టీడీపీ గందరగోళం కొనసాగించారు. వారి ఆందోళనను పెద్దగా పట్టించుకొని అంబటి రాంబాబు కీలక ఆరోపణ చేసారు. శ్రీశైలం ప్రాజెక్ట్ టీడీపీ ప్రచారం చేస్తుందన్నారు. టీడీపీ హయంలోనే శైలం డ్యాం స్పిల్‌వు కింద భాగంలో 1998లో ఎక్కువ వరద వచి ్చనప్పుడు పెద్ద గుంట ఏర్పడిందన్నారు. శ్రీశైలం డ్యాం కిందపడిన గుంటను పూడ్చటానికి రూ.15కోట్ల ఇచ్చారని తెలిపారు. 2018లో కూ.5 కోట్లుతో తాత్కాలిక మరమ్మత్తులు కేటాయంచారని తెలిపారు, 2019లో సీఎం జగన్ అధికారంలోక వచ్చాక గోతిని పూర్తిగా పూడ ్చడానికి చర్యలు తీసుకుంటున్నారు, ఈ ప్రాజెక్ట్‌కు ఎటువంటి ప్రమాదం లేదన్నారు. టీడీపీ వారి బాధను మనం అర్ధం చేసుకోవడంలో విఫలమయ్యామన్నారు. వారి నేత చంద్రబాబు భయంతో అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నారన్నారు. ఆయన ఒక్కరే బయట ఉండటం బాగోలేదని టీడీపీ సభ్యులు భావిస్తున్నారన్నారు. అందుకే ఎలాగో ఒక విధంగా సస్పెండ్ అయ్యి రావాల్సిందిగా చంద్రబాబు పంపారన్నారు. సభలో సున్నిత పరిస్థితులు సృష్టించాలని టీడీపీ ప్రయతి ్నస్తుందన్నారు. అందుకే తమ నాయకుడి ఆదేశాల మేరకు టీడీపీ ఎంఎల్‌ఏలు నానా తిప్పలు పడుతున్నారు. వారి బాధను అర్ధం చేసుకుని సభ నుంచి బయటకు పంపాలన్నారు. సభను జరగన్వికూడదనేది వారి ఉద్దేశమని అన్నారు,. సభను జరగనివ్వకుండా ఉండేందుకు చంద్రబాబు ఆయన గ్యాంగ్ ద్వారా ప్లాన్ వేసాడన్నారు.
దమ్ముంటే చంద్రబాబు శాసనసభకు రావాలన్నారు. టీడీపీ ఎంఎల్ఎలనుసభను బయటకు పంపలన్నారు.

# సికిందరాబాద్-బెంగళూరుల మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు

- మెట్రో నగరాలను అనుసంధానం చేస్తూ తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని..
- ప్రతిపాదనలను సిద్ధం చేసిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య భారతావని 75 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, రైల్వేమంత్రిత్వ శాఖ ప్రారంభించిన అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను దేశ వ్యాప్తంగా నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 30 నుంచి వందే భారత్-2ను ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ముంబై- అహ్మదాబాద్‌లో మధ్య మూడో వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ట్రైల్‌ను నిర్వహించారు. గంటకు 0-100 కిలోమీటర్ల వేగంతో దూసు ెళ్లిన ఈ రైలు 52 నిమిషాల్లో లక్ష్యా నికి చేరుకుంది. తేలికపాటి బరువు కలగి, కేటలిస్టిక్ అల్ట్రా వైలెట్‌ఎయిర్ ప్యూరిఫికేషన్ విధానాన్ని వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఏర్పాటు చేశారు. రూఫ్ మౌంటెడ్ ప్యాకేజీ యూనిట్‌తోపాటు వైఫై కనెక్షన్ సైతం ఏర్పరిచారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు డివిజన్‌లలో ఇప్పటికే 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడుపుతుంది. రానున్న రోజుల్లో వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వస్తున్న నేపథ్యంలో గంటకు 180 కిలోమీటర్ల వేగంతో రైళ్లు తిరిగేలా వచ్చే ఏడాది మార్చి నాటికి కీలక రైలు మార్గాలు, వంతెనలు, సిగ్నల్ టెలికాం, డబ్లింగ్, విద్యుదీకరణ, రైలు బోగీల నిర్వహణ పనులను పూర్తి చేయాలనే లక్ష్యంతో రైల్వే వర్గాలు పనిచేస్తున్నాయి. రైలు బోగీల ఉత్పత్తి కర్మాగారాలలో, రైల్ వీల్‌ఫ్యాక్టరీలలో ప్రత్యేక డిస్క్ బ్రేకింగ్ విధానంతో తొలి రెండు, మూడు మాసాల్లో ప్రతి నెలా 2 లేదా 3 వందే భారత్ రైళ్ల ప్రక్రియతో చేపట్టి క్రమేణా నెలకు 6 నుంచి 7 వరకు పెంచుకుంటూ వెళ్లేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. మొత్తానికి 2023 ఆగస్టు 15 నాటికి దేశ వ్యాప్తంగా మొత్తం 75 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశ పెట్టాలనేది రైల్వే బోర్డు లక్ష్యం. ఇదిలా ఉండగా, ఈ నెల 30 నుంచి వందే భారత్-2ను ప్రారంభించేందుకు రైల్వేశాఖ సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతానికి వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఉన్న డిమాండ్ మేరకు, రైల్వే బోర్డు సిద్ధం చేసిన ఉభయ తెలుగురాష్ట్రాల మీదుగా తిరిగే వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల వివరాలు.. సికింద్రాబాద్-బెంగుళూరు, చెన్నై సెంట్రల్-బెంగళూరు, చెన్నైసెంట్రల్- సికింద్రాబాద్, విశాఖపట్నం- విజయవాడ, హుబ్లీ-బెంగళూరు, బెంగ ళూరు-కోయంబత్తూరు, బెంగ ళూరు-హజరత్ నిజాముద్దీన్, బెంగ ళూరు-హౌరా, తిరువనంత పురం-హజరత్‌నిజాముద్దీన్‌ల మధ్య వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి.




# విజయవంతంగా భారత్ జోడో యాత్ర

## ఎపిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాద్

**కాణిపాకం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కన్యాకుమారి నుండి ప్రారంభమైన భారత్ జోడోయాత్ర విజయవంతంగా సాగుతున్నట్లు ఏపీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాధ్ అన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో సాగుతున్న భారత్ జోడోయాత్ర విజయవంతం కావాలని ఏపీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాధ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మయప్ప, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నాయకులు కాణిపాకం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదారులతో కలసి కలశాభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కన్యాకుమారి నుండి ప్రారంభమైన భారత్ జోడోయాత్ర విజయవంతంగా సాగుతున్నట్లు తెలిపారు. 150 రోజుల పాటు సాగే ఈయాత్ర విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్ధించినట్లు తెలిపారు. దేశంలో రాక్షస పాలన పోవాలని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలంతా సుఖ శాంతులతో వుండాలని వారు ఆకాక్షించారు. అలాగే ఏఐసీసీ ప్రధాన కార్యదరి ్శ మయప్ప మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రానుందని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ జోడోయాత్ర ఇతర రాష్ట్రాల్లో విజయవంతంగా సాగుతున్నట్లు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా అపూర్వ స్పందనతో విజయవంతం అవుతుందని తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బుల్లెట రవి, పీజీ పరదేశి, పార్ధసారథిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



గణనాధుని సేవలో...
ఏపీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాధ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మయప్ప, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్‌బాబులు గురువారం కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్ధం వచ్చిన వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయగా వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారి వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు అవసరం

## మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** నగరంలో అగ్నిప్రమాద సంఘ టనలు పునరావృతం కాకుండా జిహెచ్‌ఎంసి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో జోనల్ కమిషనర్లు ఈవిడిఎం అధికారులతో మేయర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పలు అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో జోనల్ వ్యాప్తంగా వాణిజ్య భవనాల పూర్తి సమాచారాన్ని జోనల్ కమిషనర్లు సేకరించాలన్నారు.
ప్రస్తుతం ఉన్న టాక్స్ చెల్లిస్తున్న కమర్షియల్ భవనాలు వివరాలతో పాటు కొత్తగా నిర్మించిన భవనాలు సేకరించాలన్నారు. కమర్షియల్ విద్యుత్ మీటర్ల వివరాలతో సేకరణ చేసి నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య భవనాలకు జిహెచ్‌ఎంసి అనుమతి ఇచ్చే ముందు అగ్ని ప్రమాదానికి సంబంధించిన పరిశీలించి అనుమతి ఇవ్వాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మించే భవనాలు వంద శాతం ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. ఇక ముందు అధికారులు పబ్‌లు, బార్‌లు రెస్టారెంటులు, టెక్స్‌టైల్స్ షో రూంలు, గోదాములలో కమర్షి యల్ భవనాలు వాణిజ్య సముదా యాలు నిరంతరాయంగా తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగాయని నిమజ్జనం అనంతరం పూర్తి స్థాయిలో క్లీనింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శృతిఓజా, ఈవిడిఎం విశ్వజిత్ కంపాటి, సిసిపి దేవేందర్‌రెడ్డి, అదనపు కమిషనర్ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ మమత, రవికిరణ్, శంకరయ్య, పంకజ, అశోక్ సామ్రాట్‌లు పాల్గొన్నారు.
**మేయర్‌ను కలిసిన యుఎస్ఎ ల్యారీ లినమెన్** యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా కాలిఫోర్నియా బాపిస్టు యూని వర్సిటీకి చెందిన డా.ల్యారిలినమెన్ హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ తెలంగాణ సంస్కృతి, టూరిజంకు సంబంధించిన విషయాలే కాకుండా తెలంగాణ సాధించుకున్న తరువాత ఉద్యమ నాయకుడు, ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ది చెందుతున్నదన్నారు. అందుకు పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు అన్నారు. నగరంలో సిగ్నల్ ఫ్రీ రవాణా వ్యవస్థ, నగర ప్రజలకు మంచి వాతావరణం కల్పించేందుకు పచ్చదనం పెంచడం, ద్వారా గ్రీన్ సిటీతో పాటుగా 147 శాతం అటవీ విస్తీర్ణం పెరిగిందన్నారు. డా.ల్యారి లినమెన్ మాట్లాడుతూ సిటీ ఆఫ్ రివర్ సైడ్ సిస్టర్ సిటీగా హైదరాబాద్‌తో 2000 సంవత్సరంలో ఒప్పందం కుదిరిందన్నారు. 2025 నాటికి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలకు రావాలని మేయర్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డానియల్ కిమి పాల్గొన్నారు.

# బుసలు మాని చర్యలు తీసుకోండి

## బిజెపివి బ్లాక్ మెయిల్ రాజకీయాలు: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** కేంద్రంపై కెసిఆర్ చేస్తున్న పోరాటం అభినంద నీయమేనని ఐతే ఆయన బిజెపి వ్యతిరేక శక్తులతో కల్సి పోరాడతాడా ఒంటిరి పోరు చేస్తారా అన్న విషయాన్ని స్పష్టం చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాల పట్ల బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడుతుం దని నారాయణ ఆరోపించారు. విపక్ష నేతలపై అవినీతిపరులంటూ ఇడి దాడులు జరిపించి బెదిరింపులకు పాల్పడు తున్నారని బిజెపి పార్టీలో చేరగానే వారంతా సచ్చీలురయి పోతున్నారని అన్నారు. కెసిఆర్ కూతురు కవితకు లిక్కర్ కుంభకోణంలో పాత్ర ఉంటే విచారణ జరిపించి వెంటనే అరెస్టు చేయాలని జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.
తప్పు చేశారు శిక్షిస్తామంటూ బుసలు కొట్టడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇది కేవలం విపక్ష పార్టీలను బ్లాక్‌మెయిల్ చేసేందుకే తప్ప మరేదీ లేదన్నారు. తప్పు ఎవరు చేసినా వెంటనే చర్యలు తీసుకోవాలే తప్ప ఇది సరైంది కాదన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు, ఉగ్రవాదం కన్నా దేశ ప్రజాస్వామ్యానికి ప్రధాని మోది వల్లే ప్రమాదం ఉందని నారాయణ అన్నారు.
తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని నాటి చరిత్రను వక్రీకరించి దాన్ని తమ రాజ కీయ ప్రయోజనాల కోసం మార్చుకు నేందుకు పచ్చి అవకాశ వాదులుగా బిజెపి, టిఆర్ఎస్‌లు యత్ని స్తున్నా యని ఎలాంటి పాత్రలేని బిజెపి టిఆర్ ఎస్‌లు బండి కింది కుక్కల్లా ఫోజు లు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజాం సర్కార్ కబంధ హస్తాల నుండి తెలంగాణకు విమోచన కల్గడం కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని దాన్ని హిందూ-ముస్లిం పోరాటంగా బిజెపి చిత్రీకరిస్తూ రాజకీయ లబ్ధి పొందేం దుకు యత్నిస్తున్నదని నిజాంకు వ్యతిరేకంగా భూపోరాటం చేసి అసువులు బాసిన మొట్టమొదటి తెలంగాణ యోధులు ముస్లింలేనన్న సంగతి మరిస్తే ఎలా అని నారాయణ ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బాల్ నర్సింహ, ఉమ్మడి జిల్లా మాజీ కార్య దర్శి రామకృష్ణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొమ్ము భరత్ ,జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవులుగౌడ్, మండల నేత వెంకటయ్య తదితరులున్నారు.




నాగర్‌కర్నూల్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

# భూ యజమానుల పేరులో తండ్రి పేరు అడవి!

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్ని వచ్చిన ధరణి కారణంగా రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని, భూ యజమానుల పేరుతో తండ్రి పేరు అడవి అని రాసి ఉందని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురు వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా భూ యజమానులు పేరులో తండ్రి పేరు అడవి అని రాసి ఉంద న్నారు. మహబూబాబాద్ జిల్లా కేస ముద్రం నారాయణపురంలో 1,827 ఎకరాలు, 1,200 మంది రైతుల భూమి 60 సంవత్సరాలుగా సాగుచేసుకుం టు న్నాన్నారు. ధరణిలో ఆ పట్టేదారు పేరులో అడవి అంటూ రాసి ఉందన్నారు. కలెక్టర్, జిల్లా యంత్రాంగం తప్పుచేసి రైతులను సాగుచేసుకోనివ్వడం లేదన్నారు.
ఈ 1,827 ఎకరాలు భూమిలో ఉన్న రైతులకు ఇప్పటివరకు తొమ్మిది సార్లు రైతు బంధు, కిసాన్ సమ్మాన్ యోజన, 40 మంది రైతులు చనిపోతే రైతు బీమా రాలేదన్నారు. ఈ భూమికి 1955 చట్టం ప్రకారం అటవీశాఖ క్లియరెన్స్ ఇచ్చిందన్నారు. 2020 నుంచి ఇది వాళ్ల నుంచి దూరం పోయిందన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎందుకు పెట్టలేదన్నారు. కలెక్టర్ ఈ భూమికి పట్టాలు ఇవ్వాలని రాసినప్పటికీ సిఎస్ ఈ భూమికి క్లియరెన్స్ ఇవ్వడం లేదన్నారు. సిఎస్, మహబూబాబాద్ ఎమ్మెల్యే, ఎంపిల ఇళ్ల ముందు దీక్షలకు కూర్చుంటామన్నారు. వారికి పట్టాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యవతిరాథోడ్ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వారి భూమి వారికి ఇచ్చేయాలన్నారు. లేకపోతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఈ విషయాన్ని బుధవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకునివెళ్లినట్లు తెలిపారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

> ఈ భూమికి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ సిఎస్‌కు రాసారు
> సిఎస్ ఆ భూమికి క్లియరెన్స్ ఇవ్వలేదు
> మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

## సచివాలయానికి అంబేద్కర్ పేరు.. సిఎల్పీ నేత భట్టి హర్షం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో కొత్తగా నిర్మిస్తున్న సచివాలయ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడంపై సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. దేశ రాజధాని నగరంలో కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలంటూ తాను చేసినప్రతిపాదనను పరిగణలోకి తీసుకుని సిఎం కెసిఆర్ తీర్మానం చేయించారన్నారు. అదేవిధంగా కొత్త సచివాలయానికి పేరు పెట్టడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు అంబేడ్కర్ ఆశించిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నం చేయాలని ఆశీస్తున్నట్లు తెలిపారు.

## అటవీ శాఖలో పదోన్నతులు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** అటవీ శాఖలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫా రెస్టు(ఏసిఎఫ్)గా పనిచేస్తున్న ఆరుగురు అధికారులకు డిప్యూటీ కన్జర్వేటర్ ఫారెస్టు(డిసిఎఫ్)గా పదోన్నతులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన తరువాత ప్రస్తుతం పనిచేస్తున్న స్థానంలోనే వారు కొనసాగనున్నారు. డి.సుధాకర్‌రెడ్డి విజిలెన్స్ డిఎఫ్ఓ, కె.రామకృష్ణ ఎఫ్‌డిఓ, మాధవ రావు, ఎఫ్‌డిఓ జిన్నారం, వి. ఆంజనేయులు డిప్యూటీ డైరక్టర్ దూలపల్లి ఫారెస్టు అకాడమీ, పి.కృష్ణమాచారి ఎఫ్‌డిఓ మహబుబాబాద్, డివి రెడ్డి విఎఫ్ఓ వికారాబాద్‌లకు పదోన్నతి లభించింది.

# ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలి

## ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల ఫీజు దోపిడీని అరికట్టాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజులపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతుల కల్పనపై లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు డొనేషన్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. టీఏఎఫ్ఆర్‌సీ ఫీజులను పెంచలేదని కోర్టుకెళ్లి ఫీజులు పెంచేలా తీర్పు తెచ్చుకొని విద్యార్థుల నుంచి లక్షల రూపాయలను విద్యా ర్థుల నుంచి దోచుకుంటున్నాయని మండిపడ్డారు. వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించాలని.. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఒకే రకమైన ఫీజుని నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ వారు గురువారం టీఏఎఫ్ఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ స్వరూప్‌రెడ్డికి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఇష్టానుసారంగా లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నాయని మండిపడ్డారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్లను మెరిట్ ప్రకారం భర్తీ చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని మణికంఠ రెడ్డి, లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తోంది

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటాన్ని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) వక్రీకరిస్తోందని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. సాయుధ పోరాటంపై బీజేపీ చేస్తున్న మోసపూరిత ప్రకటనలు, చెత్తవాగుడును తీవ్రంగా ఖండించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధపోరాటానికి కమ్యూనిస్టులు నాయకత్వం వహించారని తమ్మినేని గుర్తు చేశారు. బాంచన్ దొర అనే వారితో బందూకులు పట్టించి మూడువేల గ్రామాలను వెట్టిచాకిరి నుంచి విముక్తి చేయించారని.. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు స్వాధీనం చేశారని స్పష్టం చేశారు. జాగీర్దారు, జమీందారు నైజాం దుశ్చర్యలను, రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి పోరాడి 4,000 మంది బలిదానాలు పొం దిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూ నిస్టుల పాత్ర తెలుసుకోకుండా ఆ పోరాటాన్నే వక్రీకరించి బీజేపీ మాట్లాడుత ోందని తమ్మినేని మండిపడ్డారు. తప్పుడు ప్రకటనలు, చెత్తవాగుడు మాను కోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఒక టీవీ ఛానల్‌లో బీజేపీ నేత ప్రకా ష్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టులు-రజాకార్లు కలిసి సభ జరిపారని.. దానికి రాజబహదూర్‌గౌర్ హాజరయ్యారని.. నైజాం రాష్ట్రం ప్రత్యే కంగా ఉండాలని అతను డిమాండ్ చేసినట్టు తప్పుడు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.



# టెన్నిస్‌కు ఫెదరర్ వీడ్కోలు

**న్యూయార్క్:** టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ ఆటకు వీడ్కోలు చెప్పాడు. 41 ఏళ్ల ఈ స్విస్ ఆటగాడు తన కెరీర్‌లో 20 గ్రాండ్‌స్లామ్‌లను నెగ్గి చరిత్ర సృష్టించాడు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు. లండన్ వేదికగా సెప్టెంబరు 23నుంచి 25వరకూ జరిగే లావెర్‌కప్ ఎటిపిసినే తనకు చివరి టోర్నీ అని రోజర్ ఫెదరర్ వెల్లడించాడు. ప్రొఫెషనల్ టెన్నిస్‌కు వీడ్కోలు చెపుతున్నానని తెలిపాడు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ టెన్నిస్ ఆడతానని, అయితే ఎటిపి, గ్రాండ్‌స్లామ్‌పోటీల్లో ఆడనని తన ట్విట్టర్‌ఖాతాలోపేర్కొన్నాడు. గురువారం తన ట్వీట్‌తోపాటు ఒక విడియోకూడా విడుదలచేసాడు. టెన్నిస్‌లో ఒక శకం ముగిసిందంటూ అభిమానులు పోస్టులు వెల్లువెత్తించారు. 24 ఏళ్ల తన కెరీర్ 24 గంటల్లా గడిచిపోయిందని రోజర్ ఫెదరర్ తెలిపాడు. తనకు సహకరించిన తన భార్యకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాడు. పిల్లలు, తల్లితండ్రులకు థాంక్స్ చెప్పాడు. తనకు శిక్షణ ఇచ్చి మెరుగులు దిదిద్దన కోచ్‌లకు తన టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. అభిమానులకు వేలాదిగా ప్రణామాలని పేర్కొన్నాడు. అలుపెరుగని యోధుడుగా టెన్నిస్ ఆడిన ఫెదరర్ గత మూడేళ్లుగా గాయాలు వేధిస్తున్నట్లు తెలిపాడు. గాయాలు, సర్జరీల తర్వాతకూడా తిరిగి కోర్టులోకి అడుగుపెట్టి అభిమానులు ఆశించినట్లుగా ప్రదర్శన చేసానని కానీ తనకు ఇపుడు 41 ఏళ్లువచ్చాయని, శరీరం సహకరించడంలేదని చెప్పాడు. అందువల్ల కాస్త విశ్రాంతి ఇచ్చి కుటుంబసభ్యులకు ఎక్కువ సమయం కేటాయించాలని భావిస్తున్నట్లు తెలిపాడు.

## టి20 సిరీస్‌కు కరాచీ చేరిన ఇంగ్లండ్ టీమ్



**కరాచి:** ఇంగ్లండ్ క్రికెట్‌టీమ్ సుమారు 17 ఏళ్ల తర్వాత మళ్లీ పాకిస్థాన్ గడ్డపై అడుగుపెట్టింది. ఏడు టి20ల సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ జట్టు పాకిస్థాన్ పర్యటనకు వచ్చింది. తర్వాత డిసెంబరులో మూడు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌కూడా పాకిస్థాన్‌లోనే ఇంగ్లండ్ ఆడుతున్నది. ఈనెల 20నుంచి కరాచీ వేదికగా ప్రారంభం అయ్యే టి20 సిరీస్‌కోసం ఇంగ్లండ్ టీమ్ కరాచీకి చేరుకుంది. ఎయిర్‌పోర్టునుంచి హోటల్‌కు ప్రత్యేక బస్సుల్లో హైసెక్యూరిటీమధ్య వచ్చారు. తొలిటి20తోపాటు నాలుగు టి20లు కరాచీ వేదికగానే జరుగుతాయి. చివరి మూడు టి20లు లాహోర్ వేదికగా జరుగుతాయి. సెక్యూరిటీ సమస్యలు తలెత్తకుండా కరాచీ లాహోర్ రెండు వేదికల్లోనే ఏడు టి20లకు ఇంగ్లండ్‌కు పాక్ ఆతిథ్యం ఇస్తోంది. ఇదే విషయమై అంతర్జాతీయ క్రికెట్ పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు డైరెక్టర్ జకీర్‌ఖాన్ ప్రకటన విడుదలచేసాడు. ఇంగ్లండ్‌కు ఆతిథ్యంఇవ్వబోతున్నందుకు మేం చాలా సంతోషిస్తున్నామని పాకిస్థాన్ గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక బిజీ షెడ్యూలుగా ఇపుడు కొనసాగుతుందని జకీర్‌ఖాన్ అన్నాడు. మొదటి నాలుగు టి20 మ్యాచ్‌లు కరాచీలోనే జరుగుతాయి. ఐదో టి20 ఈనెల 28న, ఆరో టి20 30వ తేదీ లాహోర్‌స్టేడియంలలోనే జరుగుతాయి.

# బిసిసిఐ అధ్యక్షుడిగా జైషా

## గంగూలీని ఐసిసికి పంపే యత్నాలు!



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ మండలి అధ్యక్షపదవి ఇపుడు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనయుడు ప్రస్తుత కార్యదర్శిజైషా స్వీకరించనున్నట్లు వార్తలు జోరందుకున్నాయి. బిసిసిఐ రాజ్యాంగ సవరణకు దేశ అత్యున్నతన్యాయ స్థానం సుప్రీం అనుమతి ఇవ్వడంతోజైషా గంగూలీలు తమ పదవుల్లోకొన సాగేందుకు మార్గం సుగమమయింది. రాష్ట్రసంఘం, బిసిసిఐలో ఆరేళ్ల చొప్పున ఒక ఆఫీస్ బేరర్ నిరంతరాయంగా 12 ఏళ్లుపదవిలోకొనసాగవచ్చని ఆ తర్వాతే కూలింగ్ ఆఫ్ పీరియడ్ నిబంధనవర్తిస్తుందని జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లీలతోకూడిన ధర్మాసనం తీర్పుచెప్పింది. 2025 వరకూ పాలకులుగా ఉండేందుకు వారు ఈ తీర్పుతో అర్హత పొందారు. ప్రస్తుత పాలకమండలి పదవీకాలం అక్టోబరుతోముగుస్తోంది. అక్టోబరుతర్వాత బిసిసిఐలో మళ్లీ ఎన్నికలు నిర్వహించి జైషాను అధ్యక్షుడిగా ఎన్నుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్లు కూడా జైషాను అధ్యక్షుడిగాచేసేందుకు సిద్ధం అయినట్లు వార్తలు వస్తున్నాయి. సుమారు 15 రాష్ట్రాల క్రికెట్‌సంఘాలు జైషాకు మద్దతిస్తున్నాయి. ఐపిఎల్ మీడియా హక్కుల వేలంతో బోర్డుకు భారీ ఆదాయం సాధించడంలో జైషా కీలకంగా వ్యవహరించారని బోర్డు వర్గాల్లో చర్చసాగుతోంది. దీనితో గంగూలీని కాకుండా తర్వాత అధ్యక్షుడిగా జైషాను ఎంపికచేస్తే మంచిదనే అభిప్రాయంతోఉన్నారు. జైషాకు మార్గం సుగమమం చేసేందుకు గంగూలీని ఐసిసికి పంపించేయోచనలో ఉన్నట్లు ప్రచారం. ఐసిసి ఛైర్మన్‌గిరీని గంగూలీకి వచ్చేవిధంగాచూసి జైషాను బిసిసిఐ అధ్యక్షునిగా ఎంపికచేయాలన్నదే రాజకీయాలని మీడియా కోడై కూస్తోంది. బిసిసిఐకి దాదా ఛైర్మన్‌గా ఉన్నప్పటికీ చక్రం తిప్పింది మొత్తం జైషానేనని క్రికెట్‌వర్గాల్లో ప్రచారం. కీలక నిర్ణయాలన్నీ జైషాయే తీసుకునేవాడని, గంగూలీ కేవలం సంతకాలకే పరిమితం అయ్యేవాడనే అపవాదుకూడా గంగూలీపై ఉంది. కోహ్లీని కెప్టెన్సీనుంచి తప్పించడంలోనూ జైషాదే ప్రధాన పాత్ర అన్న ఆరోపణలు వచ్చాయి. భారత క్రికెట్‌ను నాశనం చేస్తున్నాడన్న ఆరోపణలు కూడా జైషాపై ఉన్నాయి. ఏ అర్హతలతో జైషాకు అంతపెద్ద పదవి ఇచ్చారని గతంలోప్రశ్నలువేసారు. ఇపుడు అతడే అధ్యక్షుడు అంటే వారి స్పందన ఏమిటన్నదే అంతుబట్టకుండా ఉంది.

# సర్జరీనుంచి కోలుకుంటున్న జడేజా

**ముంబై:** టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా గాయంతో ఆసియాకప్ మధ్యలోనే జట్టుకూ దూరం అయ్యాడు. గతవారమే సర్జరీచేయించుకన్న రవీంద్ర జడేజా టి20 ప్రపంచకప్‌కుసైతం దూరం అయ్యేఛాన్స్‌లేకపోలేదు. ప్రస్తుతం ఇంట్లో జడేజా మెల్లగా కోలుకుంటున్నాడు. రెండుచంకల్లో కర్రలు ఉంచుకుని నిలబడిన ఫోటోను సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. ఒక్కో అడుగు వేస్తున్నట్లు తెలిపాడు. మైదానంలో చిరుతలా కదిలే జడేజా ఇపుడు అడుగులో అడుగేస్తూ నడవాల్సి వస్తోంది. జడేజా త్వరగా కోలుకోవాలని ఆయన ఫాన్స్ పోస్టులు వైరల్‌చేస్తున్నారు. పొట్టి ఫార్మాట్‌లో రవీంద్రజడేజా భారత్‌కు కీలక ఆటగాడు. బంతితోపాటు బ్యాట్‌తోనూ సత్తా చాటగల జడ్డూపై భారత జట్టు ఎన్నో ఆశలతో ఉంది. కానీ దుబాయ్ అడ్వెంచర్‌గేమ్స్ ఆడేక్రమంలో అదుపు తప్పి పడిపోవడంతో జడేజా మోకాలికి గాయం అయింది. తీవ్రం కావడంతో వెంటనే సర్జరీచేయాల్సివచ్చింది. జట్టులో ఉన్న ఏకైక లెఫ్ట్‌హ్యాండర్‌బ్యాట్స్‌మన్ అయిన జడ్డూ గాయం కారణంగా దూరం కావడంతో ఆతడి స్థానంలో రిషబ్‌పంత్‌ను ఆడించాల్సి వచ్చింది. పంత్ ఆకట్టుకోలేకపోయినప్పటికీ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాట్స్‌మెన్ జట్టులో ఉండాలన్న లక్ష్యంతోకార్తీక్‌ను పక్కనపెట్టి ఆతడికి ఛాన్స్ ఇచ్చారు. తీరా సమతూకం దెబ్బతిని వరుసగా రెండుమ్యాచ్‌ల్లో ఓడిన భారత్ ఆసియాకప్ ఫైనల్‌కు కూడా చేరలేకపోయింది ప్రపంచకప్‌ముందు నిర్లక్ష్యంగా వ్యవహరించి గాయపడిన జడేజాపై బిసిసిఐ ఆగ్రహంతో ఉంది. కెప్టెన్ రోహిత్; కోచ్‌రాహుల్‌పైనా బోర్డు మండిపడింది. ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్ కు జడేజా కోలుకోవాలని బిసిసిఐ ఆశిస్తోంది. గాయం కారణంగా బుమ్రా, హర్షల్‌పటేల్ సైతం ఆసియాకప్2022కి దూరం అయ్యాఉ. గాయాలనుంచి కోలుకున్న వీరిద్దరూ టి20 ప్రపంచకప్‌కంటే ముందు ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికాలతో జరగనున్న టి20 సిరీస్‌ల్లో ఆడనున్నారు. ఇపుడు జడేజాకు బదులుగా దీపక్ హుడా, అక్షర్‌పటేల్‌లలో ఒకరినిఆడిచే ఛాన్స్ ఉంది.

# టి20 ప్రపంచకప్‌కు పాక్‌జట్టు రె'డీ'!



**ఇస్లామాబాద్:** పాక్‌లో ఇంగ్లండ్‌తోజరిగే టి20 సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్ 2022కి పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు తమ జట్టును ప్రకటించింది. ఈ రెండు ఈవెంట్లకు వేరువేరు జట్లను పాక్ సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు 18 మందిసభ్యులతోకూడిన జట్టునెంపికచేసారు. అమీర్‌జమీల్, అర్బర్ అహ్మద్; మహ్మద్ హ్యారిస్ వంటి యువ క్రికెటర్లకు తొలిసారి పాక్‌జట్టులో చోటులభించింది. పాక్ టి20 ప్రపంచకప్ జట్టుపరంగాచూస్తే 15 మంది సభ్యులతో ఉన్న ప్రధాన జట్టుతోపాటు స్టాండ్‌బైగా ముగ్గురిని ఎంపికచేసారు. గాయం కారణంగా ఆసియాకప్‌కు దూరం అయిన స్టార్‌పేసర్ షహీన్‌షా అఫ్రిది తిరిగిజట్టులోకి వచ్చాడు. యువ క్రికెటర్ హైదర్ ఆలీ తిరిగిజట్టులోకి వచ్చాడు. సీనియర్ ఆటగాడు షోయబ్‌మాలిక్‌కు సెలెక్టర్లుమరోసారిఝలక్ ఇచ్చారు. పాక్‌స్టార్ బ్యాటర్ ఫకర్‌జమాన్‌కు రిజర్వు జాబితాలోచోటు దక్కింది. టి20 ప్రపంచకప్‌కు కెప్టెన్‌గా బాబర్ ఆజమ్, వైస్‌గా షాదాబ్‌ఖాన్, ఆసిఫ్ ఆలీ, హైదర్ ఆలీ, హ్యారిస్ రవూఫ్, ఇఫ్తికర్ అహ్మద్; ఖుష్దిల్‌షా, వమ్మద్ హోస్నేన్, మహ్మద్‌నవాజ్, మహ్మద్ రిజ్వాన్, మహ్మద్ వసీమ్, నసీమ్‌షా, షాహీన్‌షా అఫ్రిది మసూద్, ఉస్మాన్ ఖాదిర్‌లు ఎంపికయ్యారు.

# దిగ్గజ పాక్ అంపైర్ కన్నుమూత

**కరాచి:** పాకిస్థాన్‌కు చెందిన దిగ్గజ అంపైర్ అసద్ రవూఫ్ గురువారం కన్నుమూసాడు. 66 ఏళ్ల రవూఫ్ కార్డియాక్ అరెస్టు కారణంగా చనిపోయి ఉంటారని భావించారు. లాహోర్‌లోని లాండా బజార్‌లో అసద్‌కు వస్త్రదుకాణం ఉంది. ఆ షాపును మూసేసి ఇంటికి తిరిగొస్తుండగా ఛాతిలో అసౌకర్యంగా ఉన్నట్లు చెప్పాడని ఆయన సోదరుడు తాహిర్ వెల్లడించాడు. వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయిందన్నాడు.

పాకిస్థాన్‌కు చెందిన దిగ్గజ అంపైర్లలో రవూఫ్ ఒకరు. 2006లో ఐసిసి ఎలైట్‌ప్యానెల్ ఆఫ్ అంపైర్స్‌లో ఆయనకు చోటు దక్కింది. 47 టెస్టులు, 98 వన్డేలు, 23 అంతర్జాతీయ టి20ల్లో ఆయన అంపైర్‌గా వ్యవహరించాడు.

1998లో అంపైర్‌గా ప్రస్థానం ప్రారంభించిన రవూఫ్ 2000వ సంవత్సరంలో పాకిస్థాన్, శ్రీలంకమధ్య జరిగిన వన్డే మ్యాచ్‌తో అంతర్జాతీయ స్థాయిలో అంపైర్‌గా అరంగేట్రంచేసారు. 2004లో తొలిసారిగా ఇంటర్నేషనల్ అంపైర్స్ ప్యానెల్‌లో ఆయన చోటు దక్కించుకున్నారు. రవూఫ్ ఐపిఎల్‌లో భాగం అయ్యారు. కానీ 2013లో స్పాట్‌ఫిక్సింగ్ వ్యవహారంలో రవూఫ్ పేరు తెరమీదకు రావడంతో ఆయన ప్రభ మసకబారింది. అదే ఏడాది ఐసిసి ఆయన్ను ఎలైట్‌ప్యానెల్ ఆఫ్ అంపైర్స్ జాబితానుంచి తొలగించింది. పాకిస్థాన్‌లోని లాండా బజార్‌లో ఆయన షూ విక్రయిస్తున్న విడియో ఈఏడాది వైరల్ అయింది. 2012లో ముంబైకి చెందిన మోడల్ ఒకరు అసద్ తనను రేప్‌చేసారని ఆరోపించారు. తామిద్దరం ప్రేమించుకున్నామని, పెళ్లిచేసుకుంటానని నమ్మించి శారీరకసంబంధం కొనసాగించి తర్వాత మాటతప్పాడని ఆరోపించింది.

అయితే రవూఫ్ వీటిని ఖండించాడు. సమర్థుడైన అంపైర్‌గా రవూఫ్ పేరుపొందిపాకిస్థాన్‌లో ఫస్ట్‌క్లాస్‌క్రికెటర్‌గా రాణించాడు. 71 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడినరవూఫ్ 3423 పరుగులుచేసాడు. 40 లిస్ట్ ఎ మ్యాచ్‌ల్లో 611 పరుగులుచేసారు. మూడు సెంచరీలు, 26 అర్థసెంచరీలుచేసారు. లాహోర్, నేషనల్ బ్యాంక్ ఆఫ్‌పాకిస్థాన్, పాకిస్థాన్ రైల్వేస్; పాకిస్థాన్ యూనివర్సిటీలతరపున అసద్ ఆడాడు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో వరుసగా రెండో రోజూ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలకు కాసేపటికే అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. ఈ యేడాది భారత వృద్ధిరేటును ఫిచ్ 7.8శాతం నుంచి 7శాతానికి తగ్గించడం మార్కెట్లపై ప్రభావం చూపింది. మరోవైపు కీలక కంపెనీల్లో లాభాల స్వీకరణ కూడా మార్కెట్లు నీరసించడానికి కారణమైంది. ఉదయం



సెన్సెక్స్ 60,454.37పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 412.96 పాయింట్లు నష్టపోయి 59,934.01 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 126.35 పాయింట్ల నష్టంతో 17,877.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.66 వద్ద స్థిరపడింది. మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, భారతీఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు క్షీణించాయి. రూ.లక్ష కోట్ల మార్కెట్ విలువ కలిగిన కంపెనీల జాబితాలో అంబుజా సిమెంట్స్ ఐషర్ మోటార్స్ చేరాయి. బిఎస్‌ఇలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో రూ.1.05 లక్షల కోట్లతో అంబుజా 100 వ స్థానంలో ఉంది. హర్ష ఇంజినీర్స్ ఐపిఒ రెండో రోజు అన్ని విభాగాల్లో కలిపి మొత్తం 8.23 రెట్ల షేర్లకు సబ్‌స్క్రిప్షన్ లభించింది. ఎంటార్ టెక్నాలజీస్‌కు 540 కోట్ల రూపాయల విలువైన ఆర్డర్ దక్కింది. దీంతో కంపెనీ షేర్లు గురువారం 4.09 శాతం పెరిగి 1,679 రపాయల వద్ద నిలిచింది.

## బెంగళూరులోనే ఉద్యోగాలు ఎక్కువ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబరులో అత్యధిక నియామకాలను చేపట్టే నగరంగా బెంగళూరు అగ్రస్థానంలో నిలిచినట్లు ఓ నివేదిక వెల్లడించింది. ప్రధానంగా ఐటి, ఇ-కామర్స్, ఎఫ్‌ఎంసిజి సహా అనుబంధ రంగాల్లో వృద్ధి కారణంగా నియామకాలు పెరిగాయని గురువారం విడుదలైన టీమ్‌లీజ్ నివేదిక వెల్లడించింది.



బెంగళూరులో సుమారు 95శాతం కంపెనీలు రెండో త్రైమాసికంలో కొత్తవారిని తీసుకుంటామని చెప్పాయి. అంతకు ముందు ఏప్రిల్-జూన్ తొలి త్రైమాసికంలో 91శాతం కంపెనీలు మాత్రమే నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పాయి. దేశవ్యాప్తంగా చూస్తే 61శాతం కంపెనీలు కొత్తవారిని తీసుకుంటామని చెప్పగా, ఇది తొలి త్రైమాసికం కంటే 7శాతం ఎక్కువ. బెంగళూరు నగరంలో తయారీ, సేవల రంగాల్లో కంపెనీలు నియామకాలు ఉంటాయని పేర్కొన్నాయి. అలాగే తయారీ రంగంలో ఎఫ్‌ఎంసిజి 48శాతం, హెల్త్‌కేర్ అండ్ ఫార్మాస్యూటికల్స్ 43శాతం, తయారీ, ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాల పరిశ్రమలో 38శాతం, విద్యుత్, ఇంధన పరిశ్రమలు 34శాతం, వ్యవసాయం, ఆగ్రోకెమికల్స్‌లో 30శాతం కంపెనీలు కొత్త ఉద్యోగులను తీసుకుంటామని స్పష్టం చేశాయి. సేవల రంగానికి సంబంధించి ఇ-కామర్స్ 97శాతం, ఐటి 85శాతం పరిశ్రమలు అత్యధిక నియామకాలు ఉంటాయని తెలిపాయి. వీటి తర్వాత ఎడ్యుకేషన్ సర్వీసెస్ 70, టెలికమ్యూనికేషన్స్ 60, రిటైల్ 64 కంపెనీలు కొత్త ఉద్యోగులను తీసుకోనున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీలో 72శాతం, ముంబైలో 5శాతం, చెన్నైలో 55శాతం కంపెనీలు నియామకాలు ఉంటాయని పేర్కొన్నాయి. సేవల రంగానికి సంబంధించి బెంగళూరులో 97శాతం, ముంబైలో 81శాతం కంపెనీలు కొత్త నియామకాలు ఉంటాయని వెల్లడించాయి.

## ముదురుతున్న మూన్‌లైటింగ్ వివాదం

**ముంబై, సెప్టెంబరు 15:** ఐటి రంగంలో మూన్‌లైటింగ్‌కు వివాదం మరింత ముదురుతోంది. దీనికి వ్యతిరేకంగా గళమెత్తే కంపెనీ సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. విప్రో, ఇన్ఫోసిస్ తర్వాత ఆ జాబితాలో తాజాగా ఐబిఎం ఇండియా కూడా చేరింది. మూన్‌లైటింగ్ అనైతికమని ఐబిఎం ఇండియా, దక్షిణాసియా విభాగం ఎండి సందీప్ పటేల్ వ్యాఖ్యానించారు. ఉద్యోగులు మా దగ్గర చేరేటప్పుడు ఐబిఎం కోసం మాత్రమే పనిచేస్తామన్న ఒప్పందంపై సంతకం చేస్తారు. పని వేళల తర్వాత ఖాళీ సమయాల్లో వారు ఏదైనా చేసుకోవచ్చన్న విషయం పక్కన పెడితే, మూన్‌లైటింగ్ మాత్రం అనైతికమే అని పేర్కొన్నారు. కాగా తొలుత విప్రో ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ మూన్‌లైటింగ్ విధానం మోసపూరితమన్నారు. ఆ తర్వాత ఇన్ఫోసిస్ మూన్‌లైటింగ్ విధానాన్ని తప్పుబట్టింది.



## బిపిసిఎల్ ప్రైవేటీకరణ ఆగినట్లే : పెట్రోలియం మంత్రి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ప్రభుత్వ రంగ చమురు సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలు ప్రస్తుతానికి మరుగున పడ్డట్టేనని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ అన్నారు. ఈ యేడాది మే నెలలో ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడుల ఉపసంహరణ సంబంధిత కార్యకలాపాలను కేంద్రం నిలిపివేసింది. ఆ తర్వాత ఆగస్టులో పరిస్థితులను సమీక్షించి బిపిసిఎల్ వాటా విక్రయ ప్రక్రియను తిరిగి ప్రారంభించనున్నట్లు కేంద్రం తెలిపింది. అయితే ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రణాళికలు ఆగిపోయినట్లు తెలుస్తోంది. కరోనా మహమ్మారి, ఇంధన సంబంధిత సమస్యలు, భౌగోళిక రాజకీయ పరిణామాలు చమురు పరిశ్రమను ప్రభావితం చేశాయని ఆర్థిక సహాయమంత్రి భగవత్ కిషన్‌రావ్ అన్నారు. ప్రస్తుతం బిపిసిఎల్ లో పెట్టుబడుల ప్రక్రియ కోసం ఎక్కువ మంది క్వాలిఫైడ్ ఇంట్రెస్టెడ్ పార్టీలు కొనసాగేందుకు సిద్ధంగా లేమని చెప్పినట్లు భగవత్ పేర్కొన్నారు. ఇది వరకు మేలో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్లో ప్రతికూల పరిస్థితుల వల్ల ప్రస్తుతం ప్రైవేటీ కరణ ప్రక్రియలో పాల్గొనేందుకు చాలా మండి బిడ్డర్లు ఆసక్తి చూపించడం లేదని ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే ఇంధన ధరలపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యల వల్ల ముగ్గురు బిడ్డర్లలో ఇద్దరు వాకౌట్ చేయడంతో ప్రైవేటీకరణ ప్రక్రియ నిలిచిపోయింది.



## భారత్ వృద్ధిరేటు 7శాతమే: ఫిచ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఈ ఆర్థిక సంవత్సరంలో మన దేశ వృద్ధిరేటు అంచనాలను అమెరికా క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ 7.8శాతం నుంచి 7శాతానికి తగ్గించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు నెమ్మదించడం, ద్రవ్యోల్బణం పెరుగుదల, కఠిన పరపతి విధాన నిర్ణయాలే దీనికి కారణమని పేరొకంది. వచ్చే యేడాది జిడిపి అంచనాలనూ 7.4శాతం నుంచి 6.7శాతానికి కుదించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వృద్ధిరేటును 18.5శాతంగా గతంలో అంచనా వేసినప్పటికీ, అది 13.5శాతానికే పరిమితమైనట్లు గుర్తుచేసింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ యేడాది చివరకు కీలక వడ్డీరేట్లను 5.9శాతానికి పెంచుతుందని ఫిచ్ తెలిపింది. ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తేవడంపైనే కేంద్ర బ్యాంకు ప్రధానంగా దృష్టిసారిస్తుందని పేర్కొంది. అయితే ద్రవ్యోల్బణం, ఆర్థిక కార్యకలాపాల్లో క్రమంగా వచ్చే మార్పులకు అనుగుణంగానే ఆర్‌బిఐ తమ విధాన నిర్ణయాలను ఆచితూచి నిర్ణయిస్తుందని తెలిపింది. ఈ క్రమంలో వచ్చే యేడాది మొత్తం కీలక వడ్డీరేటు 6శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది.



## ఎఫ్‌డి వడ్డీరేట్లు పెంచిన పంజాబ్ నేషనల్ బ్యాంకు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్ల నిర్దిష్ట కాల వ్యవధుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై పంజాబ్ నేషనల్ బ్యాంకు వడ్డీరేట్లను 30 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. సీనియర్ సిటిజన్ల ఎఫ్‌డి వడ్డీరేటును 5-10 సంవత్సరాల కాలానికి 6.15శాతం నుంచి 6.45 శాతానికి పెంచింది. ఇదే కాల వ్యవధికి సాధారణ పౌరుల ఎఫ్‌డిలకు వడ్డీరేటు 5.65 శాతంగా ఉంది. సూపర్ సీనియర్ సిటిజన్లు 405 రోజుల ఎఫ్‌డికి 6.90శాతం గరిష్ట వడ్డీరేటును పొందుతారు. ఇదే కాలవ్యవధికి సాధారణ పౌరుల



ఎఫ్‌డిలకు ఈ వడ్డీరేటు 6.10శాతంగా ఉంది. ఈ వడ్డీరేట్లు రూ.2 కోట్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వర్తిస్తాయి.

# వాణిజ్యం

## మరిన్ని టేకోవర్‌ల కోసం అదానీ విల్మర్ !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** వంట సరకుల విక్రయాల్లో అగ్రగామిగా నిలిచేందుకు ప్రయత్నిస్తున్న అదానీ విల్మర్ రానున్న రోజుల్లో మరిన్ని కొనుగోళ్లు చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఫార్చ్యూన్, కోహినూర్ బ్రాండ్లను సొంతం చేసుకున్న ఈ సంస్థ మరికొన్నింటినీ విలీనం చేసుకొనేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్‌కు ఇచ్చిన ముఖాముఖిలో కంపెనీ సిఇఒ, ఎండీ అంగ్షూ మల్లిక్ వెల్లడించారు. మార్చిలోగా కొన్ని కొనుగోలు ఒప్పందాలు ఖరారవుతాయని తెలిపారు. మరోవైపు ఈ యేడాదే ఎఫ్‌ఎంసిజి రంగంలోకి ప్రవేశిస్తామని రిలయన్స్ రిటైల్ ప్రకటించిన విషయం విదితమే. ఈ తరుణంలో అదానీ విల్మర్ కూడా




ఈ రంగంలో విస్తరణకు వేగంగా అడుగులు వేస్తుండడం విశేషం. ఈ యేడాది ఫిబ్రవరిలో అదానీ విల్మర్ పబ్లిక్ ఇష్యూకి వచ్చిన విషయం విదితమే. ఐపిఒలో సమీకరించిన నిధుల్లో దాదాపు రూ.500 కోట్లను కొనుగోళ్ల కోసం పక్కన పెట్టారు. మరిన్ని నిధులు కావాల్సి వస్తే కంపెనీ ఆదాయం నుంచి వాడుకుంటామని మల్లిక్ తెలిపారు. అలాగే వచ్చే యేడాది కోసం కేటాయించిన రూ.3000కోట్ల మూలధన వ్యయం నుంచి కూడా వినియోగించుకుంటామన్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా తమ ఉత్పత్తుల ఇ-కామర్స్ పంపిణీలో 50శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఇష్యూ ధర రూ.230తో పోలిస్తే అదానీ విల్మర్ షేరు విలువ ఇప్పటి వరకు 200 శాతానికిపైగా పెరిగింది. గురువారం రూ.707 వద్ద ట్రేడయింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 135 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 157 |
| విత్ స్కిన్ | (with skin) | 228 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 259 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14